ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

2-10-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 245 పేజీలు: 12 వెల: 6.50


అమెరికా అధ్యక్ష ఎన్నికలకు 'మహా మంగళ'వారం

రూ.2 కోట్లకు సర్పంచ్ కుర్చీ వేలం!

9లో

## అర్హులకు పూర్తి సాయం



వరదసాయం ఇంకా అందని వారికి కూడా జమ చేస్తాం

రైతులకు పంట పరిహారం కింద రూ.301 కోట్లు చెల్లింపులు: సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలకు నష్టపోయిన ప్రజలకు అందిన పరిహారంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎక్స్(ట్వీట్లరు)వేదికగా ఆయన తెలిపిన సమాచారంలో ఇప్పటివరకు అందిన సాయం, లబ్ధిదారుల సమస్యలు ఫిర్యాదులపై అధికారులు తమకు వివరించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. వరద సహాయం అందించాల్సిన రూ.602 కోట్ల పరిహారంపంపిణీకి గాను రూ.588.59 కోట్లు లబ్ధిదారుల అకౌంట్లలో జమ చేసాం. ఇందులో రైతులకు పంట నష్టపరిహారం కింద జరిపే చెల్లింపులు రూ.301 కోట్లు కాగా మిగిలిన మొత్తం ఇళ్లు, షాపులు మునిగి ఆస్తులు నష్టపోయిన వారికి పరిహారంగా అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం బాధితుల అకౌంట్లకు నగదు డీబీటీ పద్ధతిలో అందించగా అందులో 97శాతం మంది లబ్ధిదారుల అకౌంట్లకు పరిహారం జమ అయ్యిందని అధికారులు వివరించారు. అయితే 22,185 మంది లబ్ధిదారులకు సంబంధించి బ్యాంక్ అకౌంట్ల లోపాలు, సాంకేతిక సమస్యల కారణంగా నగదు జమ అవ్వలేదని అధికారులు వివరించారు. బ్యాంక్ అకౌంట్‌తో అధార్ లింక్ అవ్వకపోవడం ఆదార్ అకౌంట్ మ్యాచ్ అవ్వకపోవడం, అకౌంట్ యాక్టివ్ గాలేకపోవడం, అకౌంట్ క్లోజ్ అవ్వడం, అకౌంట్ తప్పుగా నమోదు అవ్వడం ఇతర

>>2

## రేపటి నుంచి 13 దాకా స్కూళ్లకు సెలవులు

### ఉత్తర్వులు జారీ

**విజయవాడ అక్టోబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో పాఠశాలలకు దసరా సెలవులను ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. టీచర్ల అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకొని దసరా సెలవుల తేదీలను ఒక రోజుకు ముందుకు మార్చారు. తొలుత అక్టోబరు 4 నుంచి 13 వరకు సెలవులను ప్రకటించారు. ఉపాధ్యాయ సంఘాల నుంచి అభ్యర్తనలు రాగా ఈ సెలవులను అక్టోబరు 3 నుంచి 13 వరకు మార్చారు. 14న పాఠశాలలు తిరిగి తెరుచుకోనున్నాయి. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ్ రామరాజు ఉత్తర్వులు జారీ చేశారు.



## దసరాకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**విజయవాడ అక్టోబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** దసరాకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. నగరాల నుంచి స్వగ్రామాలకు వచ్చి, వెళ్లే వారి కోసం ఏపీఎస్ ఆర్టీసీ అదనంగా 6100 ప్రత్యేక బస్సులు నడిపేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. హైదరాబాద్ బెంగుళూరు చెన్నై తదితర నగరాల నుంచి మన రాష్ట్రానికి వచ్చేవాళ్లు, రాష్ట్రంలో ఓ జిల్లా నుంచి ఇతర జిల్లాలకు వెళ్లే వారి రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకుంది. పండుగకు వచ్చేవారి

>>2



మంగళవారం మెట్ల మార్గంద్వారా తిరుమలకు బయలుదేరిన డి.సిఎం పవన్

## గట్టి భద్రత నడుమ.. కొండమెట్లెక్కుతూ అలసిన పవన్

'జై శ్రీరామ్'నినాదాలతో కొనసాగించిన నడక

**తిరుమల, అక్టోబరు 1 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి లడ్డూల తయారీలో కల్తీనెయ్యి వాడారనే దుమారంపై ప్రాయశ్చిత్తదీక్ష చేపట్టిన ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దీక్ష విరమణకు తిరుమలకు చేరుకున్నారు. ఆయన పర్యటన ముందుగా ఖరారుకావడంతో అనుకున్న ప్రకారమే మంగళవారం సాయంత్రం తిరుపతి అలిపిరి వద్దకు చేరుకున్నారు. ఇక్కడ పెద్ద సం ఖ్యలో అభిమానులు, జనసేనపార్టీ నేతలు, కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు అభిమానుల నడుమ అలిపిరిపాదాల మండపంవద్ద పూజలు చేసి కొబ్బ

>>2



2లో

## భగ్గుమన్న స్కూలు బస్సు

16 మంది విద్యార్థులు సహా 25 మంది సజీవదహనం, థాయలాండ్‌లో దుర్ఘటన

## 14 రాష్ట్రాలకు వరదసాయం రూ.5858.60 కోట్లు

ఎపికి రూ.1036 కోట్లు

తెలంగాణకు రూ.416.80కోట్లు

2లో

## ఇక కొత్త మద్యం విధానం



### దరఖాస్తుల స్వీకరణ ఆరంభం

గౌడ, శెట్టిబలిజ, ఈడిగ వంటి కులాలకు 336 దుకాణాలు రిజర్వు,

తిరుపతి రైల్వేస్టేషన్ నుంచి అలిపిరి వరకు, బస్టాండు లీలామహల్ సర్కిల్, నంది సర్కిల్, విష్ణు నివాసం, శ్రీనివాసం ప్రాంతాల్లో మద్యం దుకాణాలు నిషిధం

**విజయవాడ అక్టోబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో నూతన మద్యం విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసింది. రెండేళ్ల కాల పరిమితితో ఈ ఏడాది అక్టోబరు 12 నుంచి 2026 వరకు ఈ విధానం అమల్లో ఉంటుంది. మొత్తం 3396 మద్యం దుకాణాలకు లైసెన్సుల జారీకి మంగళవారం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. నేటి ఉదయం నుంచే దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభించింది. ఆన్‌లైన్/ ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చు. ఒకే వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా పెట్టుకోవచ్చు. ఒక్కో దానికి రూ.2 లక్షలు చొప్పున నాన్ రిఫండబుల్ రుసుము చెల్లించాలి. డెబిట్ క్రెడిట్ కార్డుల ద్వారా లేదా బ్యాంకు చలానా ద్వారా దరఖాస్తు రుసుము చెల్లించాలి. డీడీ

>>2




2-10pg2exHMNWJQE.qxd:2-10pg2exHMNWJQE.qxd 01/01/01 10:35 AM Page 1





నేషనల్ డిఫెన్స్‌కాలేజ్ కోర్సు సభ్యులు మంగళవారం రాష్ట్రపతి ముర్మును కలుసుకున్న దృశ్యం

## వాంగ్‌చుక్ నిర్బంధాన్ని ఖండించిన రాహుల్



**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** సోనమ్ వాంగ్‌చుక్, ఆయన మద్దతుదారులను పోలీసులు నిర్బంధించిన విషయంపై కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, శాసనసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మండిపడ్డారు. "సోనమ్ వాంగ్‌చుక్‌తో పాటుగా వందలమంది లడఖ్ ప్రాంతీయులు పర్యావరణ, రాజ్యాంగ హక్కుల కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్నారు. వారిని నిర్బంధించడం అనేది అంగీకరించదగిన విషయం కాదు. ఎంతోమంది వృద్ధపౌరులు లడఖ్ భవిష్యత్తు కోసం పోరాడుతున్నారు. ఢిల్లీ సరిహద్దు ప్రాంతంలో వారిని నిర్బంధించవలసిన అవసరం ఏమిటి? రైతుల విషయంలో మోడీ పెట్టిన చక్రవ్యూహం తరహాలోనే ఇది కూడా పటాపంచలవుతుంది. లడఖ్ మాటలను మీరు వినాలి" అని రాహుల్ తెలిపారు. సోనమ్ వాంగ్‌చుక్‌ను, ఆయన మద్దతుదారులను సోమవారం అర్ధరాత్రి అదుపులోకి తీసుకున్నామని, ఆ ప్రాంతంలో 163 సెక్షన్ విధించామని పోలీసులు వెల్లడించారు. "వెయ్యిమంది పోలీసులు నన్ను, నాతో పాటు వృద్ధులు, ఆర్మీ రిటైర్డ్ వ్యక్తులతో సహా మరో 150 మంది మద్దతుదారులు పాదయాత్ర చేస్తుండగా నిర్బంధించారు. లడఖ్ భవిష్యత్తు ఎలా ఉంటుందో తెలీదు. మహాత్మాగాంధీ సమాధి దగ్గర శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్నాం. మనదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. ప్రజాస్వామ్య మాత... హేరామ్!' అంటూ సోషల్ మీడియా ద్వారా సోనమ్ వాంగ్‌చుక్ తెలిపారు.

## కేజ్రీవాల్ విడుదల వెనుక బిజెపి హస్తం: రాబర్ట్ వాద్రా



**న్యూఢిల్లీ, అక్టోబరు1:** ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ విడుదల వెనుక బిజెపి హస్తం ఉందని కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు సోనియాగాంధీ అల్లుడు, ప్రముఖ వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రా ఘాటైన విమర్శలు చేశారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్‌ను బలహీనపరచడం చేసే లక్ష్యంతోనే బిజెపి పక్కా వ్యవహరిస్తున్నదని ఆయన అన్నారు. డేరా సచ్చా సౌదా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్‌సింగ్ కేసులోనూ అలాగే జరిగిందని, ఇదంతా బిజెపి కుట్ర అని మండిపడ్డారు. గుర్మీత్ సింగ్ ఇద్దరు మహిళలపై అత్యాచారానికి పూనుకున్నాడని ఋజువు కావటంతో ఆయనకు 2017లో సిబిఐ కోర్టు 20 ఏళ్లపాటు జైలుశిక్ష విధించింది. రోహతక్‌లోని సునారియా జైల్లో ప్రస్తుతం ఆయన ఉన్నారు. ఎన్నికలకు ముందు ఆయన 20రోజుల పెరోల్‌కు అభ్యర్థించారు. పెరోల్‌కు ఆమోదం లభించటం అన్నది పెద్ద చర్చనీయాంశంగా మారింది.ఆయన పలుకేసుల్లో నిందితుడు. రాష్ట్రంలో ఆయనకు భారీ సంఖ్యలో అనుచరగణం ఉంది. గుర్మీత్ సింగ్ లాగానే తీహార్ జైల్లో ఉన్న కేజ్రీవాల్‌కు కూడా సరిగ్గా ఎన్నికల ప్రచార సమయంలోనే బెయిల్ లభించటం వెనుక కచ్చితంగా బిజెపి హస్తం ఉన్నట్లుగా అనిపిస్తుందని రాబర్ట్ వాద్రా పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు గట్టి పోటీ ఇచ్చేది వీరిద్దరు మాత్రమే అనే అపోహతో బిజెపి భావిస్తుంది అని ఎద్దేవా చేశారు. "నాకు సంబంధించిన కంపెనీ ద్వారా హర్యానా యువతకు ఉద్యోగావకాశం కల్పించగలను. కాని బిజెపి నా సహచరులను బెదిరించటంతో వారు వెనక్కు వెళ్లారు. అసలు ఇక్కడ పని చేసేందుకే చాలా కష్టంగా ఉంది. నా ఆర్గనైజేషను కోసం బిజెపి ప్రయత్నిస్తోంది. హర్యానాలో కాంగ్రెస్ భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందన్న నమ్మకం నాకు ఉందని" రాబర్ట్ వాద్రా తెలిపారు.విమర్శల వెల్లువల్లో రాజకీయపార్టీలు ఆర్భాటంగా ఎన్నికల ప్రచార ప్రయత్నాలు మొదలుపెట్టిన నేపథ్యంలో ఇండియా కూటమిలో భాగమైన కాంగ్రెస్, ఆప్ విడివిడిగానే ఎన్నికల బరిలో తలపడనున్నాయి.అక్టోబర్ 5న హర్యానా ఎన్నికలు జరుగుతాయి.అక్టోబర్ 8న ఫలితాలు రానున్నాయి.

## 14 రాష్ట్రాలకు వరదసాయం రూ.5858.60 కోట్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** దేశంలోని వరదపీడిత రాష్ట్రాలుగా ఉన్న 14 రాష్ట్రాలకు కేంద్ర హోంమంత్రిత్వశాఖ వరద సాయం నిధులు విడుదలచేసింది. 14 రాష్ట్రాలకు మొత్తం 5858.60 కోట్ల నిధులు విడుదలచేసింది. ప్రకృతి ఉపద్రవాల నివారణ సంస్థ (ఎన్‌డిఆర్‌ఎఫ్), ఎస్డీ ఆర్‌ఎఫ్‌ల ఈ గ్రాంటు విడుదలయింది. ఎన్డీఆర్‌ఎఫ్‌నుంచి ఎస్డీఆర్‌ఎఫ్‌కు కేంద్ర వాటాగా ఈనిధులు విడుదల చేసింది. మహారాష్ట్రకు 1492 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు 1036 కోట్లు, అస్సాంకు 716 కోట్లు, బీహార్‌కు 655.60 కోట్లు, గుజరాత్‌కు 600 కోట్లు, 189.20 కోట్లు హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రానికి విడుదల చేసింది. కేరళకు 145.60 కోట్లు, మణిపూర్‌కు 50 కోట్లు, మిజోరాంకు 21.60 కోట్లు, నాగాలాండ్‌కు 19.20 కోట్లు, సిక్కింకు 23.60 కోట్లు, తెలంగాణకు 416.80 కోట్లు త్రిపురకు 25 కోట్లు, పశ్చిమ బెంగాల్‌కు 468 కోట్లు వరదసాయం అందించినట్లుకేంద్ర హోంశాఖ వెల్లడించింది. వివిధ మంత్రిత్వశాఖల అధికారులతోకూడిన కేంద్ర బృందాలు వరద పీడిత రాష్ట్రాల్లో పర్యటించి నివేదికలు ఇచ్చాయి. వరదలకు గురయిన పశ్చిమబెంగాల్, బీహార్ రాష్ట్రాలకు మరోసారి కేంద్ర బృందాన్ని పంపించాలని కేంద్రం నిర్ణయించింది. ఈసాయానికి తోడు అదనంగా ఎన్డీఆర్‌ఎఫ్‌నుంచి కూడా సాయం అందుతుందని అంచనా. ఈ ఏడాది 21 రాష్ట్రాలకు ఇప్పటివరకూ కేంద్రం నుంచి 14,958 కోట్లు వి డుదల చేసినట్లు హోంశాఖప్రకటించింది. 9044.80 కోట్లు ఎస్డీఆర్‌ఎఫ్‌కు విడుదలచేసింది. ఎన్డీఆర్‌ఎఫ్‌నుంచి 4528.66 కోట్లు 15రాష్ట్రాలకు విడుదలచేయగా ఎస్ఎంఎంఎఫ్‌నుంచి 11 రాష్ట్రాలకు 1385.45 కోట్లు విడుదలచేసినట్లుప్రకటించింది. ఆర్థికసాయంతోపాటు కేంద్రం రవాణా తోడ్పాటు, ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలను వరదపీడిత రాష్ట్రాలకు పంపించింది. అలాగే వైమానికదళాల మద్దతును కూడా అందించింది. ఇదిలా ఉంటే తెలంగాణలో వరదసాయం కింద ఐదువేల కోట్లరూపాయలు సాయం అందించాలని అక్కడి ప్రభుత్వం కేంద్రానికి నివేదికలు ఇచ్చింది. అయితే ప్రస్తుతం విడుదలచేసిన నిధుల్లో తెలంగాణకు కేవలం 416.80 కోట్లు నిధులు విడుదలచేయడంపై అధికార పార్టీ శ్రేణుల్లో తీవ్ర అసం తృప్తి వ్యక్తం అవుతోంది. అభివృద్ధిపనులు మరింత వేగవంతంచేసేందుకు కేంద్రం వరద సాయం నిధులను పెంచాలని మంత్రులు, ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్నారు.

## ఇక కొత్త మద్యం విధానం

>> తీసుకుని నేరుగా ఎక్సైజ్ స్టేషన్లలో అందించాలి. జిల్లా కలెక్టర్ల నేతృత్వంలో లాటరీ తీసి, లైసెన్సులు కేటాయించనున్నారు. ఈ నెల 11వ తేదీన ఈ ప్రక్రియ చేపట్టనున్నారు. ఈ నెల 12 వ తేదీ నుంచి లైసెన్సు దారులు కొత్త దుకాణాలు ప్రారంభించుకోవచ్చు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ నడుపుతున్న ప్రభుత్వ మద్యం దుకాణాల విధానం గడువు సోమవారంతో ముగిసిపోయింది. ఈ నేపథ్యంలో కొత్త విధానం అమల్లోకి వచ్చేంత వరకూ ప్రస్తుతమున్న ప్రభుత్వ దుకాణాల్లో యధాతథంగా కొనసాగనున్నాయి. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా ఐదు వేర్వేరు ఉత్తర్వులు జారీ చేశారు. మద్యం దుకాణాల ఏర్పాటు చేసే ప్రాంత జనాభాను బట్టి మొత్తం నాలుగు శ్లాబుల్లో లైసెన్సు రుసుములు ఖరారు చేశారు. తొలి ఏడాది పది వేల లోపు జనాభా ఉన్న ప్రాంతాల్లో రూ.50 లక్షలు, ఐదు లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న ప్రాంతాల్లో రూ.85 లక్షలుగా లైసెన్సు రుసుము నిర్ణయించారు. రెండో ఏడాది ఈ రుసుముపై పది శాతం చొప్పున పెంచి వసూలు చేస్తారు. ఏటా ఆరు విడతల్లో లైసెన్సు రుసుము చెల్లించాలి. దీన్ని రిటైల్ ఎక్సైజ్ సుంకంగా పేర్కొన్నారు. రిటైల్ వ్యాపారం చేసే లైసెన్సుదారుకు 20 శాతం మేర మార్జిన్ ఉంటుంది. నగరపాలక సంస్థల్లో మినహా మిగతా చోట్ల మద్యం దుకాణాలను మోడల్ స్టోర్స్‌కు అప్‌గ్రేడ్ చేసుకునేందుకు నూతన విధానంలో అవకాశం కల్పించారు. ఇందుకు ఏడాదికి రూ.5లక్షలు చొప్పున అదనంగా లైసెన్సు రుసుము చెల్లించాలి. ప్రస్తుతం నోటిఫై చేసిన 3396 మద్యం దుకాణాలకు అదనంగా 12 ప్రీమియం స్టోర్ల ఏర్పాటు చేయనున్నారు. విజయవాడ, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, కాకినాడ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, కడప, అనంతపురాల్లో వీటిని ఏర్పాటు చేసేందుకు అవకాశం కల్పించారు. ఈ స్టోర్ల ఐదేళ్ల కాలపరిమితి ఉంటుంది. లైసెన్సు రుసుము ఏడాదికి రూ.కోటి. వీటికి సంబంధించిన విధివిధానాలు విడిగా ఖరారు చేస్తారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు గీత కార్మికుల విభాగంలోకి వచ్చే 6 కులాలకు 340 దుకాణాలు కేటాయించనున్నారు. వాటిలో గౌడ, శెట్టిబలిజ వంటి కులాలకు 336 ఉత్తరాంధ్రలో మాత్రమే ఎక్కువగా ఉన్న సొండి కులానికి చెందిన వారికి శ్రీకాకుళం జిల్లాల్లో 2, విశాఖ జిల్లాల్లో ఒకటి, విజయనగరం జిల్లాలో ఒకటి చొప్పున నాలుగు దుకాణాలు రిజర్వు చేశారు. ఈ రిజర్వుడు దుకాణాలకు సంబంధించిన పాలసీ రెండు, మూడు రోజుల్లో రానుంది. తిరుపతి రైల్వేస్టేషన్ నుంచి అలిపిరి వరకూ వయా బస్టాండు లీలామహల్ సర్కిల్ నంది సర్కిల్, విష్ణు నివా సం, శ్రీనివాసం ప్రాంతాల్లో మద్యం దుకాణాల ఏర్పాటుకు వీల్లేదు. లీలామహల్ నందిసర్కిల్, అలిపిరి ఎస్‌వీఆర్‌ఆర్ ఆసుపత్రి స్విమ్స్ వరకూ మద్యందుకాణాల ఏర్పాటుకు అనుమతించలేదు.



మాజీ స్పీకర్ బాలయోగి జయంతి సందర్భంగా పార్లమెంటు భవనంలోని ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న స్పీకర్ ఓంబిర్లా

## అర్హులకు పూర్తి సాయం

>> వివరాలు సరిగా లేకపోవడంతో పరిహారం సొమ్ము లబ్దిదారుల అకౌంట్లలో జమకాలేదని అధికారులు వివరించారు. ఈ నేపథ్యంలో లబ్దిదారులు బ్యాంకు కు వెళ్లి కెవైసీ పూర్తి చేసుకోవాలని కోరామని రెండు మూడు రోజుల్లో ఆ ప్రక్రియ పూర్తి అవుతుందని అధికారులు తెలిపారు. బ్యాంకు అకౌంట్లకు మరో సారి డబ్బులు బదిలీ చేశా మని ఈ రోజు సాంకేతిక సమస్య పరిష్కరించుకున్న వారి అకౌంట్లలో డబ్బులు జమ అయ్యాయని వివరిం చారు. సాంకేతిక సమస్యలు పరిష్కరించి ప్రతి ఒక్కరికీ పరిహారం అందజేయాలని ఏ ఒక్కరూ అసంతృప్తితో ఉండడానికి వీల్లేదని అధికారులకు సీఎం సూచించారు. అర్హులైవరికీ సాయం అందకుండా ఉండేందుకు అవకాశం ఉండకూడదు అని సీఎం స్పష్టం చేశారు. ఇప్పటికీ కొంతమందది పరిహారం కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని వాటిని పరిశీలించి అర్హత ఉంటే ప్రభుత్వ నుండి సాయం అందజేస్తున్నామని అధికారులు తెలిపారు. అర్హులుగా ఎంపికై ఎవరికైతే డబ్బులు వారి అకౌంట్లలో పడలేదో వారుసచివాలయ సిబ్బంది ద్వారా సమస్య పరిష్కరించుకోవాలని ప్రజలను కోరుతున్నా మని అధికారులు తెలిపారు. వచ్చే శుక్రవారం నాటికి అన్ని సాంకేతిక సమస్యలు పరిష్కరించి పూర్తి స్థాయిలో పరిహారం పంపిణీ పూర్తిచెయ్యాలని సీఎం అధికారులను ఆదేశం చారు.

వాహనాలకు బీమా చెల్లింపు రుణాల రీషెడ్యూల్ అర్బన్ కంపెనీ ద్వారా ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ వంటి అంశాలపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

## భగ్గుమన్న స్కూలు బస్సు

**బ్యాంకాక్, అక్టోబరు 1:** స్కూలు విద్యార్థులు, టీచర్లతో వెళుతున్న ఒక బస్సు అగ్నిప్రమాదానికి లోనుకావడంతో 25 మంది స్పాట్‌లోనే చనిపోయారు. థాయ్‌బస్సులోజరిగిన ఈప్రమాదంతో అధికారులు వెంటనే అప్రమత్తం అయ్యారు. ప్రధాన మంత్రి పోతోంగ్టర్న్ షినవత్రా మాట్లాడుతూ మృతులసంఖ్య పెరిగే అవకాశం ఉందని, బాధితుల కుటుంబాలక తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు. రవాణా మంత్రి సూరియా జంగ్రన్‌గ్రెంగ్‌కిట్ మాట్లాడుతూ ఇప్పటికప్పుడు 25 మంది చనిపోయినట్లు తేలింది. మరికొందరు లోపలే ఉండిపోయి ఉండవచ్చని వారినిసైతం వెలికితీసేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 44 మంది బస్సులో ఉన్నారు. 38 మంది విద్యార్థులు, ఆరుగురు టీచర్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. ముగ్గురుట ఈచర్లు, 16 మంది విద్యార్థులు బయటికి రాగలిగినట్లు రవాణా మంత్రి తెలిపారు. ఇప్పటికీ కొంతమంది ఆచూకీ గల్లంతయిందని వారిపై స్పష్టత రావాల్సి ఉందన్నారు. ఉథాయ్‌థాని ప్రావిన్స్ నుంచి బయలుదేరిన బస్సు టైరు పేలిపోయి హైవేపైనే అగ్నిప్రమాదానికి గురయింది. ఉత్తర బ్యాంకాక్ సబర్బన్‌ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. టైరుపేలడంతోపాటు వాహనం అక్కడే హైవేపై ఉన్న ఒక అడ్డంకిని ఢీకొట్టింది. కంప్రెస్డ్‌గ్యాస్‌తో ఈ బసుప్స నడుస్తోందని, ఈ ప్రమాదంలో ఇంధన ట్యాంక్‌గ్యాస్‌తో నింపి ఉండటంతో వెంటనే మంటలు వ్యాపించాయన్నారు. బస్సును మంటలు చుట్టుముట్టాయని దట్టమైన నల్లనిపొగ ఆప్రాంతం మొత్తం అలుముకుందని తెలిపారు. సహాకక సిబ్బంది ఆప్రాంతానికి చేరుకున్నారు. బస్సును ముందు శీతలీకరించేందుకు దండిగా జలఫిరంగులు ప్రయోగించారు. థాయిలాండ్‌లో రోడ్డుభద్రత అనేది అధ్వాన్నంగా ఉంటుంది. భద్రతలేని వాహనాలు, సుశిక్షితులైన డ్రైవర్లు లేకపోవడం వంటివి సాలీనా మరణాలను పెంచుకుంటూ పోతోంది.

## నిలిచిన కానిస్టేబుళ్ల నియామక పరీక్షలు తిరిగి ప్రారంభం: హోంమంత్రి అనిత

### హర్షం ప్రకటించిన మంత్రి లోకేష్

**విజయవాడ,అక్టోబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఏడాదిన్నర కితం నిలిచిపోయిన కానిస్టేబుళ్ళ నియామక పరీక్షలు ప్రక్రియను తిరిగి ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర హోంమంత్రి అనిత వంగలపూడి తెలిపారు.ఆమె మంగళ వారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో 6,100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి సామర్థ్య పరీక్షలు 5 నెలల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు.ఇందుకు సంబంధించిన వెబ్ సైట్‌లో పూర్తి వివరాలు పొందుపర్చినట్లు తెలిపారు. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా నియామక ప్రక్రియ వాయిదాపడినట్లు తెలిపారు.ఇతర కారణాలతో ఈ ఎన్నికల అనంతరం ఎంపిక ప్రక్రిమలో ఆలస్యం జరిగిందన్నారు.ఈ ప్రకటన పట్ల రాష్ట్ర మావన వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేసారు.వేర్వేరు కారణాల వలన పోలీసు కానిస్టేబుళ్ళ ఎంపిక ప్రక్రియ ఆగిపోయిం దన్నారు. పలువురు కానిస్టేబుళ్ళ నియామక ప్రక్రియను ప్రారంభించాలంటూ వినతి పత్రాలను తనకు అందించారన్నారు. వాటిని హోంమంత్రికి పంపించామన్నారు, దానిపై హోంమంత్రి స్పందించి కానిస్టేబుళ్ళ నియామక పరీక్షలు ప్రక్రియను తిరిగి ప్రారంభిస్తున్నట్లు ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు.త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందన్నారు.ఇక కానిస్టేబుళ్ళ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు హోంమంత్రి ప్రకటన శుభవార్తగా మారింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 01/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 783587
2nd Prize Rs.7000/- 13582
3rd Prize Rs.3500/-
02324 05862 12150 25621 55259
59895 71463 90152 92961 96876
4th Prize Rs.200/-
0631 1000 1137 1528 2832
4527 5968 7160 7881 9715
5th Prize Rs.100/-
0364 1840 2925 5007 6686
7692 8578 8713 9656 9818
6th Prize Rs.50/-
0090 1487 3262 5284 7073 8451
0178 1527 3331 5417 7118 8482
0184 1591 3383 5587 7226 8615
0327 1653 3585 5636 7257 8628
0397 1881 3831 5684 7410 8723
0574 2010 3897 5710 7428 8740
0741 2212 3989 5723 7499 9002
0796 2253 4213 5850 7587 9115
0804 2258 4293 5920 7658 9154
0957 2351 4447 5988 7685 9189
1161 2376 4591 6080 7916 9204
1172 2542 4652 6198 7946 9214
1240 2599 4854 6352 7987 9228
1275 2699 4897 6411 8078 9430
1401 2756 5053 6707 8219 9639
1437 2914 5091 6721 8300
1448 3085 5111 7028 8315

SINGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 501471
2nd Prize Rs.7000/- 40903
3rd Prize Rs.3500/-
23157 33045 35793 51361 66304
77858 80905 86135 90833 96787
4th Prize Rs.200/-
0164 1435 2066 3516 5389
6040 9124 9201 9679 9895
5th Prize Rs.100/-
1068 1653 2091 3655 4361
5876 6078 7592 9214 9685
6th Prize Rs.50/-
0064 1869 2807 4416 6936 8346
0095 1946 2949 4477 7039 8384
0173 2170 3119 4889 7094 8487
0264 2208 3128 4934 7218 8494
0271 2254 3193 4938 7353 8626
0364 2255 3445 5082 7394 8666
0552 2286 3526 5087 7448 8708
0591 2377 3539 5125 7465 8984
0614 2383 3626 5235 7506 9101
0711 2398 3723 5737 7785 9361
0735 2464 3799 6120 7846 9436
0858 2501 3862 6133 7922 9504
1103 2506 3903 6230 8020 9703
1406 2522 4029 6390 8055 9706
1553 2561 4269 6509 8090 9844
1665 2622 4286 6590 8258
1788 2647 4347 6725 8275

KUIL SERIES Dr No:14
1st Prize Rs.100000/- 323673
2nd Prize Rs.7000/- 97370
3rd Prize Rs.3500/-
21264 25228 34041 35644 42980
43835 48268 50868 71833 79428
4th Prize Rs.200/-
2611 3047 3779 4093 5209
6018 6882 8174 8772 9932
5th Prize Rs.100/-
0500 0796 2059 2126 3295
6486 6800 7818 8534 9750
6th Prize Rs.50/-
0051 1853 2856 4122 5507 7981
0323 1878 2860 4142 5513 8119
0328 1893 3023 4206 5793 8339
0345 1904 3169 4274 5922 8365
0438 1912 3233 4303 5982 8390
0667 1913 3240 4375 5989 8401
0671 1929 3260 4525 6283 8444
0953 2012 3269 4643 6919 8677
0987 2022 3299 4748 6986 8802
1114 2052 3321 4782 7064 8853
1123 2088 3372 4917 7313 8943
1362 2099 3398 4937 7373 9266
1478 2240 3489 4954 7417 9325
1507 2424 3653 5096 7445 9533
1579 2498 3725 5211 7675 9770
1616 2509 3733 5319 7851
1760 2727 3997 5371 7921

ROSA SERIES Dr No:14
1st Prize Rs.100000/- 375536
2nd Prize Rs.7000/- 74315
3rd Prize Rs.3500/-
00024 09239 13461 19532 28376
28850 47766 72557 89203 96430
4th Prize Rs.200/-
0065 3368 4670 4964 5816
5996 6956 7348 9687 9745
5th Prize Rs.100/-
0084 1014 1701 3047 3326
5127 5678 6393 8499 9808
6th Prize Rs.50/-
0002 2690 3666 5063 6211 8701
0179 2835 3687 5119 6242 8840
0213 2888 3702 5325 6807 8862
0245 2896 3740 5345 6858 8953
0276 2944 3749 5413 6908 8988
0284 3159 3816 5475 6918 9028
0455 3173 3875 5556 7001 9050
0936 3189 3885 5652 7210 9069
1742 3248 4058 5850 7274 9171
1799 3299 4121 5860 7374 9198
1961 3328 4163 5878 7656 9713
1976 3401 4566 6041 7718 9779
2070 3402 4589 6061 7893 9791
2119 3497 4635 6078 7950 9892
2346 3521 4671 6099 7986 9949
2488 3660 4937 6122 8014
2546 3661 5062 6209 8490

DEAR SERIES Dr No:14
1st Prize Rs.100000/- 561647
2nd Prize Rs.7000/- 65117
3rd Prize Rs.3500/-
04639 08807 12519 29356 31078
41598 42956 45602 80444 81426
4th Prize Rs.200/-
0525 1054 1544 3435 3828
3942 4304 4368 7766 8424
5th Prize Rs.100/-
2385 3234 3247 5307 6171
6255 6745 6841 7490 7991
6th Prize Rs.50/-
0011 2201 3736 4946 6582 8455
0105 2328 3742 4990 6683 8638
0347 2396 3767 5019 6968 8726
0471 2683 3836 5175 7034 8822
0590 2805 4002 5178 7081 8848
0742 2814 4036 5458 7277 8984
0771 2886 4103 5510 7351 9327
0871 2923 4161 5662 7500 9565
1063 2970 4231 5678 7532 9596
1081 3008 4287 5790 7839 9730
1243 3014 4364 6132 7885 9806
1326 3081 4473 6291 8036 9819
1473 3084 4487 6354 8083 9895
1599 3126 4588 6380 8277 9950
1772 3266 4775 6488 8342 9955
2042 3499 4813 6523 8362
2082 3577 4849 6546 8442

THANGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 993915
2nd Prize Rs.7000/- 51907
3rd Prize Rs.3500/-
00930 10904 18976 19192 42994
57529 73746 76030 76447 88911
4th Prize Rs.200/-
1076 2779 2932 4455 4572
4723 5407 6338 7170 9051
5th Prize Rs.100/-
0109 0553 2930 3104 4171
5217 7610 8137 8513 9969
6th Prize Rs.50/-
0167 1249 3364 4767 6314 8211
0184 1418 3372 5120 6520 8263
0189 1515 3699 5161 6556 8499
0196 1741 3753 5168 6574 8511
0312 1813 3888 5332 6661 8660
0349 1842 4001 5409 6792 8903
0361 1988 4020 5513 6829 9124
0381 2045 4086 5519 6836 9169
0680 2065 4227 5604 6977 9238
0817 2383 4340 5631 7001 9262
0853 2403 4371 5750 7092 9321
0908 2672 4431 5808 7220 9380
0914 2733 4486 5842 7260 9480
0981 2996 4488 6051 7518 9516
1013 3206 4669 6089 7705 9628
1117 3309 4741 6172 8032
1156 3316 4748 6197 8139

THE GOVERNMENT OF BODOLAND
Results of 01/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 859728
2nd Prize Rs.7000/- 65458
3rd Prize Rs.3500/-
07817 13198 24019 25144 36783
45407 48474 69691 81576 91542
4th Prize Rs.200/-
0257 1511 2762 3885 4382
5331 5723 6241 7482 8659
5th Prize Rs.100/-
0568 2164 2788 3012 4113
4172 5235 5350 5587 8771
6th Prize Rs.50/-
0059 2078 3902 5563 7311 9370
0091 2149 3944 5650 7453 9376
0093 2265 3969 5743 7603 9393
0155 2521 4119 5810 7609 9424
0178 2761 4151 6213 7659 9432
0272 2975 4152 6332 7675 9454
0575 3087 4163 6334 7686 9554
1004 3182 4275 6462 7923 9561
1049 3348 4420 6854 8343 9592
1188 3443 4435 6898 8581 9646
1286 3501 4440 6932 8741 9729
1328 3523 4445 6943 8819 9799
1595 3548 4930 7111 8827 9848
1620 3565 5199 7134 9014 9895
1902 3699 5421 7253 9193 9954
1922 3709 5437 7275 9293
1929 3847 5484 7300 9343

NALLANERAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 774254
2nd Prize Rs.7000/- 23912
3rd Prize Rs.3500/-
08641 28495 45154 49017 49787
52449 66294 73911 80532 85220
4th Prize Rs.200/-
0940 2210 3358 4469 5298
6968 7476 7952 9463 9839
5th Prize Rs.100/-
0968 1275 2360 3738 3769
5162 5191 7053 7799 9328
6th Prize Rs.50/-
0008 1660 3532 5595 6645 8193
0065 1704 3554 5713 6902 8229
0067 1850 3620 5750 6908 8303
0270 1967 3707 5802 7095 8514
0396 1971 3897 5808 7175 8600
0527 2029 3983 5824 7201 8794
0588 2044 4018 5897 7281 8834
0596 2119 4365 5917 7353 8850
0779 2134 4399 6024 7357 9008
0862 2161 4822 6069 7370 9307
0999 2262 4901 6238 7450 9377
1161 2298 5028 6239 7504 9413
1173 2466 5126 6286 7542 9673
1176 2474 5181 6376 7804 9810
1208 2553 5259 6472 7938 9913
1262 2757 5352 6547 7978
1597 2770 5569 6639 8033

KUMARAN SERIES Dr No:14
1st Prize Rs.100000/- 862761
2nd Prize Rs.7000/- 47995
3rd Prize Rs.3500/-
08275 24364 24927 31170 57353
66379 76081 82311 88733 94739
4th Prize Rs.200/-
0024 0093 0168 1488 1489
3580 5054 5670 6652 8453
5th Prize Rs.100/-
0600 1714 2284 2377 2556
5279 7032 7053 7256 9258
6th Prize Rs.50/-
0033 1862 3926 6007 7116 8823
0055 1870 3940 6029 7228 8862
0435 2062 3963 6092 7397 8966
0471 2090 4599 6211 7621 8984
0563 2160 4743 6388 7628 8987
0673 2236 4761 6521 7774 9291
0917 2587 4858 6571 7777 9394
0956 2607 4860 6618 7892 9411
1007 2732 5005 6705 8029 9560
1008 2873 5014 6732 8171 9580
1087 3014 5252 6789 8278 9646
1145 3185 5311 6804 8446 9743
1304 3195 5366 6837 8625 9757
1401 3430 5407 6976 8674 9842
1476 3829 5478 7012 8704 9854
1821 3881 5731 7018 8760
1854 3924 5858 7021 8804

VISHNU SERIES Dr No:14
1st Prize Rs.100000/- 457349
2nd Prize Rs.7000/- 01093
3rd Prize Rs.3500/-
09241 32848 43439 51997 57137
59654 77503 78313 81731 91934
4th Prize Rs.200/-
3005 5198 5636 6404 6962
6993 8192 8769 9015 9985
5th Prize Rs.100/-
1062 1704 2846 3958 4459
4922 6098 7976 8568 9316
6th Prize Rs.50/-
0007 1555 2576 4789 6685 8710
0178 1643 2620 4809 6823 8766
0232 1662 2647 4865 6858 9137
0262 1696 2686 5042 6876 9240
0368 1711 3093 5253 6960 9391
0630 1788 3178 5258 7084 9416
0733 1809 3191 5262 7173 9440
0873 1889 3278 5280 7421 9441
0904 2087 3540 5290 7431 9514
1040 2227 3608 5782 7781 9610
1060 2275 3634 5803 7893 9663
1155 2389 3637 5895 7940 9787
1218 2394 3843 5905 7981 9828
1257 2397 4243 6041 8207 9895
1383 2406 4300 6093 8355 9981
1417 2469 4333 6491 8363
1501 2488 4694 6545 8402

SWARNALAXMI SERIES Dr No:14
1st Prize Rs.100000/- 863220
2nd Prize Rs.7000/- 74364
3rd Prize Rs.3500/-
17232 28370 39457 41406 41776
63533 63831 74918 85715 96669
4th Prize Rs.200/-
0564 0592 1068 1426 1864
1893 6443 8682 9233 9999
5th Prize Rs.100/-
2599 3912 4626 4699 5391
5407 5851 7138 7947 9864
6th Prize Rs.50/-
0036 1627 3312 5514 7217 8799
0071 1846 3588 5557 7237 8997
0510 1879 3755 5643 7290 9094
0784 2009 3918 5707 7440 9118
0831 2010 3996 5734 7482 9159
0881 2076 4093 5906 7540 9260
0883 2266 4591 6220 7660 9263
0982 2471 4680 6817 7770 9426
1021 2526 4683 6846 7935 9462
1080 2671 4836 6919 8296 9492
1085 2807 4989 6966 8415 9579
1159 2858 5081 6989 8417 9781
1249 2933 5286 7037 8516 9853
1262 3039 5309 7043 8593 9927
1420 3043 5320 7088 8686 9981
1526 3083 5375 7156 8707
1602 3229 5462 7158 8724

LION SERIES Dr No:14
1st Prize Rs.100000/- 449233
2nd Prize Rs.7000/- 73653
3rd Prize Rs.3500/-
16355 27395 27964 38594 49503
51362 51936 62665 84805 95274
4th Prize Rs.200/-
1163 2966 2994 4791 5780
5833 6274 6907 8825 9516
5th Prize Rs.100/-
0932 1683 2899 2914 2996
4040 7397 7842 9326 9688
6th Prize Rs.50/-
0254 1679 3407 5162 7565 8832
0370 1695 3604 5395 7655 8928
0434 1702 3952 5661 7857 8960
0475 1722 4023 5698 7943 9025
0541 1870 4253 5709 7954 9084
0545 1920 4503 6050 8006 9138
0564 2165 4523 6100 8008 9206
0584 2220 4528 6269 8078 9288
0599 2363 4705 6502 8079 9318
0709 2409 4804 6695 8245 9338
0713 2473 4817 6804 8310 9436
0788 2799 4873 6891 8341 9575
0839 2801 4914 6989 8433 9680
0990 2848 5066 7122 8531 9725
1057 2862 5089 7125 8571 9766
1445 2922 5131 7289 8651
1673 3029 5132 7497 8699

## ఐపీఎస్‌ల ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణ రేపటికి వాయిదా

**విజయవాడ,అక్టోబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ముంబాయి నటి కాదంబరీ జత్వాని కేసులో ఐపీఎస్‌లు,ఏసీపీ,సీఐ ముందస్తు బెయిల్ పిటిషన్‌లపై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ల తరపు వాదనలు ముగి సాయి.తదుపరి విచారణను ఉన్నత న్యాయ స్థానం ఈ నెల3కు వాయిదా వేసింది.అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ ఎల్లుండి రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో వాదనలు విన్పిస్తారు.ఇక ఇదే కేసులో తన రిమాండ్‌ను రద్దు చేయాలని కోరుతూ వైకాంగ్రెస్ పార్టీ నేత కుక్కల విద్యాసాగర్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ హైకోర్టు నేడు నిర్వహించింది.తదుపరి విచారణను ఈ నెల 16కు వాయిదా వేసింది.

## కొండమెట్లెక్కుతూ అలసిన పవన్

>> రికాయ కొట్టారు. అక్కడ నుండి కాలినడకన తిరుమలకు పయనమయ్యారు. భక్తుల రద్దీ, అభిమానుల సందడి దృష్ట్యా డిసిఎం పవన్ నడకమార్గంలో కొండకు వద్దని పోలీసు అధికారులు సూచించినా ఆయన తన విశ్వాసం, మొక్కుబడి అంటూ కాలినడకన మెట్లెక్కారు. పవన్‌కల్యాణ్ వెంట ఆయన స్నేహితుడు, ఆర్ట్‌డైరెక్టర్ ఆనంద్‌సాయి. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి డాక్టర్ పసుపులేటిహరిప్రసాద్, తిరుపత ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్, రాజారెడ్డి,కూటమి నేతలు ఉన్నారు. నుదుటిన సింధూర తిలకం ధరించిన పవన్ ఆద్యంతం భక్తినామస్మరణ చేసుకుంటూ అలిపిరి నడకమార్గంలో మెట్లెక్కారు. మార్గంలో పూర్తిగా పోలీసు భద్రత కల్పించారు. అడపాదడపా భక్తులు పవన్‌ను కలిసేందుకు ప్రయత్నించినా ఆయన తదేకంగా దైవనామస్మరణతోనే రాకసాగించారు. మెట్లెక్కి వచ్చిన ఆయన అలసి మధ్యలో మోకాళ్ళపర్వతం వద్ద సేదదీరారు. అక్కడ మెట్లపై కూర్చుని గోవిందా...జై శ్రీరామ్ నినాదలు చేశారు. అక్కడే ఓ భక్తుడు డిసిఎం చేతికి ఆంజనేయస్వామి జెండా అందించారు. జెండా చేతబట్టుకుని మళ్ళీ నడకను ప్రారంభించారు. రాత్రి 8గంటలకు తిరుమలలోని పద్మావతి అతిధిగృహం సమీపంలోని గాయత్రినిలయంలో ఆయన బసచేశారు. ఇక్కడ టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, వసతికల్పన విభాగం డిప్యూటీ ఇఒ భాస్కర్, తిరుమల డిఎస్పీ విజయశేఖర్ పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. రాత్రికి విశ్రాంతి గృహంలోనే బసచేసి, నేడు ఉదయం ఆయన వెంకన్నను దర్శించకుని దీక్ష విరమిస్తారు. అనంతరం తిరుమలలోనే ఉండి అన్నదానం భవనం తనిఖీ చేస్తారు. నెయ్యినిల్వ ట్యాంకర్లు, లడ్డూపోటు, లడ్డూవితరణ శాలను కూడా పరిశీలించనున్నారు. మూడురోజులు తిరుమలలోనే ఉంటున్న డిసిఎం పవన్ గురువారం సాయంత్రం తిరుపతికి దిగి వారాహిసభలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా తిరుమలలో గెస్ట్ హౌస్‌వద్ద, పరి సరాల్లో, ఆలయం వద్ద కూడా పోలీసు భద్రత పటిష్టంగా ఏర్పాటుచేశారు. అభిమానులు కూడా పరి మితంగానే అనుమతించనున్నారు.

## దసరాకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

>> కోసం ఈ నెల 4 నుంచి 11 వరకు 3040 బస్సులు, తిరుగు ప్రయాణమయ్యే వారికి ఈ నెల 12 నుంచి 20 వరకు 3060 బస్సులు నడపనున్నారు. హైదరాబాద్ నుంచి 990 బెంగళూరు నుంచి 6బస్సులు రాష్ట్రానికి రాకపోకలు సాగించనున్నాయి. విజయవాడ నుంచి 400 ,విశాక నుంచి 320 రాజమహేంద్రవరం నుంచి 260 ఇతర జిల్లాల నుంచి 730 ప్రత్యేక బస్సులను రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు నడిపేలా ఏర్పాట్లు చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 02-10-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
అమావాస్య రా.12.19
ఉత్తర, మ.12.22,
వర్జ్యం రా.9.52-11.41
దు.ఉ.11.42-12.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** మీ మాటకు పలుకుబడి పెరుగుతుంది. కోర్టుకేసులు పరిష్కారమవుతాయి.

**వృషభం :** కొత్త కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా పూర్తి చేస్తారు. సంఘంలో ప్రత్యేక గుర్తింపు పొందుతారు.

**మిథునం:** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడుతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**కర్కాటకం :** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**సింహం :** పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. అనుకోని సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**కన్య :** కొత్త కార్యక్రమాలు చేపట్టినా సంతృప్తికరంగా సాగవు. మిత్రులతో ఏర్పడినమాట పట్టింపులు తీరుతాయి.

**తుల:** పెట్టుబడులలో తొందరపాటు వద్దు. నమ్మిన వ్యక్తులే సమస్యలు సృష్టించవచ్చు.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఒడిదుడుకులు కొంతవరకు తీరుతాయి. ఆకస్మిక బదిలీలు ఉంటాయి.

**ధనుస్సు:** నూతన వ్యవహారాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**మకరం:** ఆస్తి విషయాలలో నూతన ఒప్పందాలు కుదురుతాయి. ఉద్యోగులలో ఇంక్రిమెంట్లు, పదోన్నతులు పొందుతారు.

**కుంభం :** ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**మీనం:** ఆరోగ్య, కుటుంబ సమస్యల నుండి కొంతవరకు బయటపడతారు. పెట్టుబడుల విషయంలో తొందరపాటు వద్దు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

02-10Pg3exHMNWJQE.qxd:02-10Pg3exHMNWJQE.qxd 01/01/01 9:51 AM Page 1





విద్యార్థుల ప్రదర్శనతో బాపూ చిత్రం

# అబ్బుర పరిచిన బాపూ ముఖచిత్రం

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), అక్టోబరు 1 ప్రభాతవార్త** విద్యార్థులంతా కూర్చోని ప్రదర్శించిన బాపూ ముఖచిత్రం అబ్బుర పరిచింది. బుధ వారం గాంధీ జయంతి సందర్భంగా శ్రీకాకుళం జిల్లాలో రణస్థలం మండలంలోని కొండ ములగాం ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ప్రిన్సి పాల్ పి శ్రీధర్ ఆద్వర్యంలో 600 మంది విద్యా ర్థులు 200అడుగులు పొడవు, 120అడుగుల వెడల్పుతో బాపూ చిత్ర ం వచ్చేలా కూర్చోని ప్రదర్శన చేశారు. విద్యార్థుల ప్రదర్శించిన బాపూ చిత్రం అబ్బురపరిచి ఆకట్టు కుంది. విద్యార్థులకు మహానీయుల ప్రాము ఖ్యతను వివరించేలా ఇటువంటి ప్రదర్శనలు చేయించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఉపా ధ్యాయు లను అభినందిస్తున్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఘనస్వాగతం

**పత్తికొండ,అక్టోబరు 1,ప్రభాతవార్త** ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడకు తెదేపా నాయకులు, కార్య కర్తలు ఘనస్వాగతం పలికారు. మంగళవారం మధ్యాహ్నం 12.35గంటలకు ఓర్వకల్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సిఎం చంద్రబాబుకు తెదేపా జిల్లా నాయకులు,కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఓర్వకల్ ఎయిర్‌పోర్టు నుండి హెలికాప్టర్ ద్వారా పత్తికొండ మండలం పుచ్చకాయలమాడ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు మద్యాహ్నం 1.15గంటలకు చేరుకున్నారు. సిఎం చంద్రబాబుకు తెదేపా జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి,పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబుతో పాటు పలువురు తెదేపా సీనియర్ నాయకులు,కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. పుచ్చకాయల మాడ గ్రామంలో తలారి గంగమ్మ ఇంట్లో కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడుతూ వారి కుటుంబ స్థితి గతులను తెలుసుకున్నారు. అలాగే చింతగింజల వెంకటేష్ ఇంట్లో వారికి వృద్దాప్య పెన్షన్‌ను అందించి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో రూ.2.83కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సంబంధించి పైలాన్‌ను సిఎం చంద్రబాబు ఆవిష్కరించారు. తదనంతరం గ్రామంలో కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజావేదికలో గ్రామస్తులతో ముఖాముఖీ కార్యక్రమం సిఎం చంద్రబాబు పాల్గొన్నారు.

# నామని సుజనాదేవికి ఎక్స్‌రే ప్రధాన అవార్డు

**విజయవాడ అక్టోబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** కరీంనగర్‌కు చెందిన నామని సుజనాదేవి కవిత ఆమెకు ఎక్స్‌రరే ప్రధాన అవార్డు లబించినది. విజేతకు పది వేల నగదు, జ్ఞాపిక అందించి సత్కరించడం జరుగుతుంది. 43 సంవత్సరాలుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ జాతీయ కవితల పోటీల్లో మరో పది ఉత్తమ కవితలుగా ఎంపిక అయినాయి. ఉత్తమ కవితా పురస్కారాలు అందుకుంటున్నవారు.. కె అప్పల రాజు వాడూ నేనూ కవితకు చొక్కర తాతారావు భూగోళమంత దు:ఖాన్ని మోస్తూ ఎన్ లహరి అంతులేని వేదన, డాక్టర్ రాధశ్రీ నాకు దేవుడు కనిపించాడు. రేపాక రఘునందన్ మా ఊరి గొడుగై వెంకు సనాతని అందాక సెలవు, పొత్తూరి సీతారామరాజు నాన్నకు , నాకూ మధ్య ఓ స్పర్శ, కమలేష్ నాగలి సామి నెల్లుట్ల రమాదేవి అశ్రువర్ణం, జగన్నాదం రామమోహన్ మా లెక్కక్కడ కవితకు. ఈ అవార్డు ఎంపికకు న్యాయనిర్ణేతగా ప్రముఖ కవి, రచయిత, విశ్రాంత న్యాయమూర్తి డాక్టర్ మంగారి రాజేందర్ వ్యవహరించారు. త్వరలో విజయవాడ లో జరిగే ప్రేత్యేకసభ లో వీరికి బహుమతి ప్రదానం జరుగుతుంది.



నామని సుజనాదేవి

# రాష్ట్ర వ్యాప్తంగా 33 సిసిఐ కేంద్రాల్లో పత్తి కొనుగోళ్లు ప్రారంభం

**విజయవాడ,అక్టోబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రాష్ట్ర వ్యాప్తంగా 13జిల్లాల్లో 33 సీసీఐ కేంద్రాల్లో పత్తి కొనుగోళ్ళు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి.ఈ కేంద్రాల్లో క్వింటాకు గరిష్టంగా రూ.7,521 మద్దతు ధరను చెల్లిస్తున్నారు.ఎంపిక చేసిన జిన్నింగ్ మిల్లులను కొనుగోలు కేంద్రాలుగా ఏర్పాటు చేసారు. జిన్నింగ్ మిల్లులులేని చోట మార్కెట్ యార్డ్‌ల్లో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది.వీటిల్లో రైతులకు సదుపాయాలు ఇతర ఏర్పాట్లుతో సీసీఐతో పాటు మార్కెటింగ్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు ఒక కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేసారు. మండలాల వారిగా వ్యవసాయశాఖ ఇచ్చిన సగటు దిగుబడల అంచనాల ఆధారంగా సీసీఐ కొనుగోళ్ళను చేస్తోంది.కొనుగోలుచేసిన ఏడు రోజుల్లో రైతుల ఖాతాల్లో సొమ్ము జమవుతుంది.రాష్ట్రంలో ఈ ఏడాది పత్తి సాగు విస్తీర్ణం 3.89లక్షలు హెకార్టులుగా ఉంది. క్వింటాకు మద్దతు ధర రూ.7,521గా ఉంది.గత సీజన్‌లో పత్తికి మద్దతు ధర రూ.7,020గా ఉంది.

మద్దతు ధరకు అమ్ము కోవాలంటే పత్తిరైతు తప్పని సరిగా రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి.

ఈ- పంట ఆధారంగా సాగు,విస్తీర్ణ, దిగుబడి అంశాలు ఆన్‌లైన్‌లో ఉండాయి.సేవా కేంద్రం ఇచ్చిన నమోదు పత్రం ఆధారంగా రైతు కోరుకున్న కొనుగోలు కేంద్రానికి వెళ్ళి తన సరుకు అమ్ముకోవచ్చు.

# బ్రహ్మోత్సవాల్లో ప్రతి భక్తుడికి భద్రత !

- 5,145మంది పోలీసులతో తిరుమల, తిరుపతిలో పటిష్టనిఘా
- 2,700సిసికెమెరాలతో నిరంతరం పర్యవేక్షణ
- తిరుమలలో డిజిపి ద్వారకాతిరుమలరావు

**తిరుమల,అక్టోబర్ 01ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో మరో మూడురోజుల్లో మొదలుకానున్న ఏడు కొండల వేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో ప్రతి భక్తుడికి పటిష్టమైన భద్రత కల్పిస్తామని, 5,145మంది పోలీసుఅధికారులు, పోలీసులతో తిరు మల, తిరుపతిలో పూర్తిస్థాయిలో నిఘా ఉంచామని రాష్ట్ర పోలీసుబాస్ డిజిపి సిహెచ్.ద్వారకతిరుమలరావు వెల్లడిం చారు. బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిది రోజులు సామాన్యభక్తులకు ఇబ్బంది కలగకుండా భద్రత ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. ఈ దఫా తిరుమలలో 2,700 అధునాతన సిసికెమెరాలతో నిరంతరం అనుమానిత వ్యక్తుల కదలిలపై నిఘా ఉంచుతామన్నారు. తిరుమల కొండపై జిఎన్‌సి టోల్‌గేట్ చేరుకున్నప్పటినుండి ఎక్కడకు వెళ్ళినా...ఉన్నా ప్రతి ఒక్కరిపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. ఈనెల 4వతేదీనుండి 12వతేదీ వరకు జరగనున్న శ్రీవారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల భద్రతపై, భక్తులకు కల్పించే సౌకర్యాలు, పోలీసుశాఖ పరంగా తీసుకున్న భద్రత ఏర్పాట్లపై మంగళవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు రాష్ట్ర డిజిపి ద్వారకతిరుమలరావు, అనంతపురం రేంజి డిఐజి షిమోషిభాజ్‌పేయి. తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ ఎస్.శ్రీధర్, తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ కె.విజయశేఖర్‌తో కలసి తిరుమల ఆలయ మాఢవీధులు, ఆలయం,గ్యాలరీలు తనిఖీ చేశారు. అనంతరం భక్తులకు భద్రతపరంగా తీసుకుంటున్న చర్యలు, బ్రహ్మోత్సవాలు మొదటిరోజు 04వతేదీ శుక్రవారం తిరుమలకు వస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు, ఇతర ప్రముఖులకు భద్రత అంశాలపై గోకులం విశ్రాంతి భవనంలో మీడియాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ తిరుమలలో ఈ ఏడాది బ్రహ్మోత్సవాల సమయంలో తొమ్మిది రోజులు 3,881మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. వీరేగాక అదనంగా 8వతేదీ మంగళవారం గరుడసేవరోజు అదనంగా 1,300మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గరుడసేవ రోజు తిరుమలకు ద్విచక్రవా హనాలు అనుమతించడం లేదన్నారు. తిరుమలలో 24 పార్కింగ్ స్థలాలను గుర్తించామని, 8వేల వాహనాలను పార్కింగ్ చేయడానికి వీలుగా పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటుచేయడం జరిగిం దన్నారు. బ్రహ్మోత్సవాల్లో నేరాల నియంత్రణకు అనుభవజ్ఞులైన క్రైమ్ పార్టీ పోలీసులు, అధికారులను నియమిం చామన్నారు. క్రైమ్ పోలీసులతో సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక నిఘా ఉంచి, అసత్యప్రచారాలు, తప్పుడు వదంతులు ప్రసారం కాకుండా చర్యలు తీసు కుంటున్నట్లు డిజిపి తెలిపారు. తిరు మలలో భక్తుల సౌకర్యార్థం సబ్‌కంట్రోల్ రూమ్‌లు మరిన్ని అందుబాటులో ఉంటాయన్నారు. నాలుగు మాఢవీధుల్లో భక్తులు గ్యాలరీల్లోకి చేరుకోవడం, వెలుపలకు రావడం సమయాల్లో తొక్కిసలాట జరగకుండా రోప్ పార్టీలతో పోలీసులతో పటిష్ట చర్యలు ప్రణాళికా బద్దంగా ఉంటాయన్నారు. ఇన్నర్‌రింగురోడ్డునుండి గ్యాలరీల్లోకి భక్తులను క్షుణ్ణంగా తనిఖీచేసిన తరువాత అనుమ తించడం జరుగుతుందన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, మతిస్థిమితంలేని వాళ్ళుకు తప్పని సరగా జియో ట్యాగింగ్ వేస్తామన్నారు. భక్తుల భద్రత ధ్యేయంగా ఈ సారి పోలీసులు ప్రత్యేకంగా పటిష్టంగా విదులు నిర్వహిస్తారని ద్వారకతిరుమలరావు తెలిపారు.



# నేడు బందరులో సిఎం చంద్రబాబు పర్యటన

**విజయవాడ అక్టోబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** మచిలీపట్టణం(బందరు)కుఈ నెల 2వ తేదీన సీఎం చంద్రబాబు వస్తున్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మచిలీపట్నం నగరానికి విచ్చేయుచున్న నేపథ్యంలో రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఆబ్కారి శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా పోలీస్ అధికారి ఆర్ గంగాధర్ రావులతో కలిసిమంగళవారం వేకువ జామున నుండి నగరంలో పలు ప్రాంతాలను పరిశీలించారు. తొలుత మంత్రివర్యులు జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీలతో కలిసి నేషనల్ డిగ్రీ కళాశాలలో హెలిపాడ్ ఏర్పాట్లు కళాశాల బయట రహదారి వెంబడి చెత్తాచెదారాలను తదుపరి డంపింగ్ యార్డ్‌ను మూడు స్తంభాల సెంటర్ , కోనేరు సెంటర్ మీదుగా లేడీస్ క్లబ్ టిటిడి కళ్యాణ మండపం, రైతు బజారు సుందరయ్య నగర్ ముస్తా ఖాన్ పేట తదితర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రాకపోవల గురించి మంత్రివర్యులు జిల్లా కలెక్టర్ ఎస్పీతో చర్చించారు. కళాశాలలో గడ్డి మొక్కలను తొలగించాలని హెలిప్యాడ్ కళాశాల ఆవరణ అంతా ఎత్తు పల్లాలులేకుండా చదును చేయాలని కళాశాల బయట రహదారి మార్గంలో గుంతలు లేకుండా సరిచేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత మునిసిపల్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో మంత్రి కలెక్టర్ ఎస్పీ సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ చంద్రశేఖరరావు అదనపు ఎస్పీ బివిడి ప్రసాద్ డిఎస్పీ సుభాని మచిలీపట్నం పెడన ఉయ్యూరు మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు గోపాల్ రావు వెంకటేశ్వరరావు, కళాశాల కరస్పాండెంట్ పి కుంటుంబరావు, ఘన వ్యర్థాల నిపుణులు ఉదయ్ సింగ్ జిల్లాగ్రంథాలయ సంస్థ మాజీచైర్మన్, గొర్రెపాటి గోపీచంద్ మున్సిపల్ మాజీ చైర్మన్ బాబా ప్రసాద్ తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# హోం, రక్షణ శాఖల పార్లమెంటరీ కమిటీల్లో సభ్యునిగా విజయవాడ ఎంపి



కేశినేని శివనాథ్

**విజయవాడ అక్టో బరు 1 ప్రభాత వార్త ప్రతినిధి:** పార్ల మెంటరీ స్థాయూ సంఘా లను పునర్ వ్యవస్థీకరిస్తూ 24 కొత్త కమిటీలను ఏర్పాటు చేసినట్లు లోక్ సభ సెక్రటరీ జనరల్ తెలిపారు. ఈ వివరాలను లోక్ సభ సెక్రటరీ జనరల్ ఇటీవల పి.సి. మోడీ విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

వివిధ కమిటీల్లో తెలుగు రాష్ట్రాల నుంచి స్థానం దక్కించుకున్నారు. అందులో ముఖ్యంగా విజయవాడ లోక్ సభ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ హోం శాఖ రక్షణ శాఖ కమిటీల్లో సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని గెజిట్ ద్వారా తెలియచేశారు.

# దసరా సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపులు

**విజయవాడ క్రైం,అక్టోబరు 1,ప్రభాతవార్త:** ఈ నెల 2వ తేదీ నుండి దసరా శరన్నవరాత్రులు జరుగనున్న సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్‌ను మళ్ళించనున్నట్లు విజయవాడ పోలీస్ కమీషనర్ రాజశేఖరబాబు పేర్కొ న్నారు. హైదరాబాద్ నుండి చెన్నై వెళ్ళే భారీ వాహనాలు హైదరాబాద్, నార్కెట్ పల్లి,నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగు రాళ్ళ, అద్దంకి,మేదరమెట్ల మీదుగా చెన్నైకు చేరుకోవాలని తెలిపారు. తేలిక వాహనాలు హైదరాబాద్,ఇబ్రహీంపట్నం రింగ్,గొల్లపూడి వై జంక్షన్,స్వాతి జంక్షన్, కనకదుర్గ ఫ్లై ఓవర్,పిఎన్‌బిఎస్ ఇన్‌గేట్, కృష్ణలంక హైవే,వారధి జంక్షన్,కనకదుర్గమ్మ వారధి,తాడేపల్లి మీదుగా చెన్నైకు వెళ్ళాలని తెలిపారు. చెన్నై నుండి హైదరాబాద్‌కు వెళ్ళే భారీ వాహనలు మేదరమెట్ల,అద్దంకి, పిడుగురాళ్ళ,మిర్యాలగూడ,నల్గొండ,నార్కట్‌ప ల్లి,హైదరాబాద్‌కు చేరుకోవాలన్నారు. తేలిక పాటి వాహనాలు చెన్నై,గుంటూరు, తాడేపల్లి, కనకదుర్గ వారధి,కృష్ణలంక హైవే,కనకదుర్గ ఫ్లై ఓవర్,స్వాతి జంక్షన్,గొల్లపూడి వై జంక్షన్,ఇబ్రహీంపట్నం రింగ్ మీదుగా హైదరాబాద్ చేరుకోవాలని పేర్కొన్నారు. హైదరాబాదు నుండి విశాఖకు వెళ్ళే భారీ వాహనాలు హైదరాబాద్,ఇబ్రహీంపట్నం రింగ్,జి.కొండూరు,మైలవరం,నూజివీడు,హన ుమాన్ జంక్షన్,ఏలూరు,విశాఖపట్నం చేరుకోవాలన్నారు. హైదరాబాద్ నుండి విశాఖకు వెళ్ళే తేలికపాటి వాహనాలు హైదరాబాద్,ఇబ్రహీంపట్నం రిగ్,గొల్లపూడి వై జంక్షన్,అట్‌కిన్‌సన్ హైస్కూలు రోడ్, ఊర్మిళానగర్, కబేళా సెంటర్,సివిఆర్ ఫ్లై ఓవర్,వైవి రావ్ ఎస్టేట్ సర్కిల్,పైపుల రోడ్,కండ్రిక జంక్షన్,ఓఆర్ఆర్ బొడ్డపాడు ఆర్‌యుబి,ఔటర్ రింగ్ రోడ్,ముస్తాబాద,బీబీ గూడెం,చిన్న అవుటపల్లి,16వ నెంబరు జాతీయ రహదారి మీదుగా విశాఖకు చేరుకోవాలని తెలిపారు. విశాఖపట్నం నుండి హైదరాబాద్‌కు వెళ్ళే భారీ వాహనాలు వాహనాలు ఏలూరు,హనుమాన్‌జంక్షన్, నూజివీడు,మైలవరం,జి.కొండూరు,ఇబ్రహీంప ట్నం రింగ్ మీదుగా హైదరాబాద్‌కు వెళ్ళాలని తెలిపారు. విశాఖ నుండి హైదరాబాద్‌కు వెళ్ళే తేలికపాటి వాహనాలు విశాఖపట్నం,ఏలూరు, హను మాన్‌జంక్షన్,గన్నవరం,చైతన్య టెక్నోస్కూలు కటింగ్,కోనయ్య చెరువు,బీబీ గూడెం, ముస్తాబాద,నున్న ఆర్‌యుబి సర్వీస్ రోడ్,కండ్రిక జంక్షన్,పైపుల రోడ్,వైవిరావ్ ఎస్టేట్,పాముల కాలువ ఓఆర్ఆర్ ఆర్‌యుబి సర్వీస్ రోడ్,షబాద్ ఆర్‌యుబి సర్వీస్ రోడ్,గొల్లపూడి వై జంక్షన్,ఇబ్రహీంపట్నం రింగ్ మీదుగా హైదరాబాద్‌కు చేరుకోవాలని తెలిపారు. విశాఖ నుండి చెన్నై వెళ్ళే భారీ వాహనాలు విశాఖపట్నం,హనుమాన్‌జంక్షన్ బైపాస్,గుడివా,పామర్రు,అవనిగడ్డ,పెనుమూ డి వంతెన ,రేపల్లె,బాపట్ల,చీరాల, త్రోవగుంట,ఒంగోలు మీదుగా చెన్నైకు వెళ్ళాల న్నారు. తేలికపాటి వాహనాలు విశాఖపట్నం, గన్నవరం నిడమానూరు,రామవరప్పాడు రింగ్,మహానాడు జంక్షన్,బెంజి సర్కిల్ పాత ఫ్లై ఓవర్,స్క్రూ బ్రిడ్జి,వారధి జంక్షన్,కనకదుర్గ వారధి జంక్షన్,తాడేపల్లి మీదుగా చెన్నై వెళ్ళాలని తెలిపారు. ఒకవేళ రామవరప్పాడు రింగ్ వద్ద భారీ ట్రాఫిక్ ఉంటే అక్కడి నుండి ఎనికేపాడు పావని కటింగ్,తాడిగడప 100 అడుగుల రోడ్,తాడిగడప సెంటర్,ఎంజి రోడ్,బెంజి సర్కిల్,స్క్రూ బ్రిడ్జి,వారధి జంక్షన్,కనకదుర్గ వారధి జంక్షన్,తాడేపల్లి మీదుగా చెన్నై వైపుకు మళ్లించబడతాయని ఆయన స్పష్టం చేశారు. చెన్నై నుండి విశాఖ వెళ్ళాల్సిన భారీ వాహనాలు చెన్నై,ఒంగోలు ,త్రోవగుంట,చీరాల,బాపట్ల,రేపల్లె,పెనుమూడి వంతెన,అవనిగడ్డ, పామర్రు, గుడివాడ, హనుమాన్‌జంక్షన్ బైపాస్,ఏలూరు మీదుగా విశాఖపట్నంకు చేరుకోవాలని తెలిపారు. తేలికపాటి వాహనాలు చెన్నై, విశాఖపట్నం, గుంటూరు,కనకదుర్గ వారధి, వారధి జంక్షన్,స్క్రూబ్రిడ్జి,బెంజి సర్కిల్ న్యూ ఫ్లై ఓవర్,మహానాడు జంక్షన్, రామవరప్పాడు రింగ్,నిడమానూరు,గన్నవరం మీదుగా విశాఖకు చేరుకోవాలని పేర్కొన్నారు. గుంటూరు నుండి విశాఖకు వెళ్ళే భారీ వాహనాలు గుంటూరు,బుడంపాడు, తెనాలి, వేమూరు,కొల్లూరు,వెల్లటూరు జంక్షన్, పెనుమూడి వారధి,అవనిగడ్డ, పామర్రు, గుడివాడ, హనుమాన్ జంక్షన్ బైపాస్, ఏలూరు మీదుగా విశాఖకు వెళ్ళాలని సూచించారు. గుంటూరు నుండి విశాఖకు వెళ్ళాల్సిన తేలికపాటి వాహనాలుగుంటూరు, కనకదుర్గ వారధి,వారధి జంక్షన్,స్క్రూబ్రిడ్జి, బెంజి సర్కిల్ కొత్త ఫ్లై ఓవర్,మహానాడు జంక్షన్,రామవరప్పాడు రింగ్,నిడమానూరు, గన్నవరం మీదుగా విశాఖకు వెళ్ళాలని తెలిపారు. విశాఖపట్నం నుండి గుంటూరుకు విశాఖపట్నం, ఏలూరు,హనుమాన్ జంక్షన్ బైపాస్, గుడివాడ, పామర్రు, గుడివాడ,పెను మూడి వారధి,వెల్లటూరు, కొల్లూరు, వేమూరు, తెనాలి,బుడంపాడు మీదుగా గుంటూరుకు చేరు కోవాలని తెలిపారు. విశాఖ నుండి గుంటూ రుకు వెళ్ళాల్సిన తేలికపాటి వాహ నాలు విశాఖపట్నం, గన్నవరం, ఎనికేపాడు, రామవరప్పాడు రింగ్,మహానాడు జంక్షన్, బెంజి సర్కిల్ కొత్త ఫ్లై ఓవర్,స్క్రూ బ్రిడ్జి, వారధి జంక్షన్,కనకదుర్గ వారధి, మంగళగిరి విశాఖకు వెళ్ళాలని సూచించారు. హైదరాబాదుచెన్నై వెళ్ళే భారీ వాహనాలు హైదరాబాద్, నార్కట్‌పల్లి, నల్గొండ,మిర్యాల గూడ,నడికుడి,పిడుగురాళ్ళ,అద్దంకి,మేదరమె ట్ల చెన్నైకు చేరుకోవాలని తెలిపారు.

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్‌జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/ bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

SCAN ME

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(11-10-24) అనంత్‌పూర్ - సుభాష్ రోడ్; P567SGL8091069, 8676853. భీమవరం - ప్రకాష్ చౌక్; PEG7SGL8687816, 8810228. నెల్లూర్ - నవాబ్‌పేట్; PXB4SGL7192148, 7390338, 8568993, 8618908, 8713348, 8767072, 8766065, 8794681, 8813934, 8835607. శృంగవరపు - కోట; PBW6SGL8435762, 8643852, 8755711, 8823005. తణుకు - వెలుపురు రోడ్; P6I4SGL8825681. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL8678371, 8678529, 8766040, 8778159. విజయవాడ - అజీత్ సింహ్ నగర్; PLB9SGL7757945, 8409605, 8584993, 8643536, 8643305, 8656209, 8676567, 8676807, 8693596, 8805550, 8808864. వైజాగ్ - మధురవాడ; PI93SGL8701150, 8752931. వైజాగ్ - మద్రిపాలెం; PI94SGL8657524, 8674089, 8754322, 8766703, 8809840, 8838835, 8838641, 8838979, 8834919, 8839665. (14-10-24) అమలాపురం - మైన్ రోడ్; PGC2SGL8627765, 8675177. అనకపల్లి - భార్గవి ప్లాజా; PBV8SGL8514025, 8532586, 8551528, 8572076, 8579655, 8658277, 8671369, 8808183. నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; PEO1SGL8544391, 8550441, 8619103, 8682888, 8699067, 8707769, 8775759, 8790752, 8807278. రాజమండ్రి - దేవీ చౌక్; PBW3SGL8184632, 8566730, 8644511, 8665889, 8694732, 8806215. రాయచోటి - బంగ్లో రోడ్; PBW4SGL8217376, 8217207, 8571133, 8567892, 8601079, 8606330, 8624773, 8628293, 8629805, 8625047, 8658436, 8658168, 8660576, 8672500, 8688981, 8722381, 8741627, 8749958, 8749478, 8749677, 8768241, 8780464, 8791292, 8813633, 8825706, 8826053, 8836996, 8835880, 8840383, 8840156, 8835968, 8834886. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PX96SGL8527581, 8593423, 8619438, 8674813, 8695131, 8712872, 8763908, 8808915, 8808319. వైజాగ్-పాత గాజువాక; PB47SGL8577679, 8671528, 8723920, 8766592, 8767027, 8812990, 8805372, 8826549, 8834292, 8834508, 8835509, 8837255, వైజాగ్ - పెద్దవాల్టేర్; PI56SGL8555792, 8608241, 8617131, 8624291, 8629060, 8643631, 8656381, 8729542, 8729905, 8729777, 8729685, 8736658, 8765222, 8809835. (15-10-24) కడప - భాగ్యనగర్ కాలనీ; P583SGL8527531, 8814125, 8834548. గుడివాడ; P563SGL6282590, 8606708, 8602416, 8615138, 8615512, 8615763, 8626569, 8642941, 8662338, 8707442, 8764225, 8826416. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PGC5SGL8712863, 8773510. సుళ్ళూర్‌పేట-పాండు రంగ స్ట్రీట్; PBW7SGL8528398, 8565821, 8570590, 8616563, 8623980, 8714023, 8737061, 8765997, 8796725, 8808339, 8806199, 8822480. తిరుపతి - తిలక్ రోడ్; PMB9SGL8565857, 8571955, 8581240, 8665096, 8686232, 8688655, 8728042. విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL8544281, 8550728, 8644994, 8678526, 8740590, 8754336, 8756485, 8806585, 8827626, 8827371, 8828047. విజయవాడ-మొఘల్‌రాజ్‌పురం; PGA8SGL8606261, 8709291, 8768063, 8768362, 8807145. వైజాగ్ - బీజీఎల్; P408SGL8525874, 8532826, 8529020, 8543377, 8540063, 8545496, 8541648, 8540605, 8545350, 8550809, 8552883, 8580110, 8603789, 8613758, 8617494, 8616454, 8652234, 8652584, 8688012, 8688289, 8707143, 8723441, 8735924, 8751186, 8762107, 8793594, 8811892, 8826729, 8827783, 8827787, 8838586, 8842160, 8841757, 8839004, 8838709. వైజాగ్-డాబాగార్డెన్స్; PI55SGL8549627, 8583525, 8589912, 8666171, 8666456, 8780310. వైజాగ్-పెందుర్తి; PI92SGL8424505, 8543309, 8539729, 8571543, 8582512, 8614303, 8641667, 8654281, 8668481, 8661469, 8677436, 8683954, 8685777, 8683303, 8689863, 8694489, 8713183, 8715869, 8736991, 8737473, 8751959, 8757022, 8748018, 8749931, 8767483, 8766934, 8761789, 8805075, 8818933, 8838772, 8838639, 8834748, 8837349. విఖియనగరం - ఎంజీ రోడ్; PCZ4SGL8566110, 8811843. (16-10-24) చీరాల-సంత బజార్; P6R9SGL8531896, 8570665, 8662335, 8662483, 8677094, 8676695, 8677209, 8676883, 8780222, 8787989. హిందూపూర్ - ధన లక్ష్మి రోడ్; PEG4SGL8551170, 8706475, 8808032. కాశీబుగ్గ - కేటీ రోడ్; P6X9SGL8279550, 8585433, 8619258, 8695597, 8809121, 8810691. మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కల్; P6Q8SGL8534005, 8615241, 8615026, 8628185, 8717142, 8715154, 8753742, 8769631, 8769495, 8765731, 8781246, 8827376, 8841442. మార్కాపూర్; PW03SGL7268576, 7966954, 8225849, 8225183. నెల్లూరు - వేదయపాలెం; PXB5SGL8554283, 8725425, 8808226, 8808440, 8836965. ఒంగోలె అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; P564SGL7791828, 8672343, 8672577, 8775349. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; P525SGL8069632, 8604142, 8750915, 8789997, 8838298. జయంవాడ-భవానీపురం; PMB1SGL8539497, 8571622, 8780380. విజయవాడ-గురునానక్ కాలోనీ; PGH4SGL8543427, 8551106, 8639051, 8735257, 8837308. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL8617357, 8645893, 8663306, 8701758, 8778968. వైజాగ్ - హెచ్‌బీ కాలనీ; PI58SGL8552240, 8555684, 8694979, 8712181, 8713849, 8725850, 8812125. (17-10-24) జంగారెడ్డిగూడెం-ఏలూరు మైన్ రోడ్; PU29SGL8540561, 8571854, 8641064, 8644548, 8665382, 8711194, 8723891, 8726832, 8749941, 8795284, 8795131, 8794899, 8807785, 8838880, 8835322, 8835502. కర్నూల్ - గాంధీ నగర్; P482SGL8628324, 8628217, 8628062, 8661719, 8766389, 8810454. నెల్లూరు; P468SGL8320471, 8551164. పీలేరు - కడప రోడ్; PEG3SGL8584141, 8583771, 8584259, 8612465, 8644923, 8658935, 8671842, 8775721, 8776197, 8792107, 8835673, 8834726, 8835537. తిరుపతి - ఆర్‌సీ రోడ్; PNB2SGL8149793, 8542413, 8569935, 8565952, 8592814, 8619253, 8638820, 8699998, 8714181, 8742379, 8755709, 8826277, 8839626. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL8690485, 8684926, 8688306, 8755391. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL8227042, 8526158, 8603191, 8684493. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL8187871, 8189864, 8191930, 8212183, 8607439, 8724957, 8735594, 8736717, 8750090, 8766023, 8764182, 8774274. వైజాగ్-కూర్మన్నపాలెం; PI57SGL8552057, 8605752, 8672120, 8688163, 8725736, 8738048, 8735591, 8748125, 8794690, 8805850, 8823695. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL8616483, 8642082, 8645001, 8748151. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL8528528, 8531754, 8601574, 8618583, 8696160, 8700973, 8790333, 8792697. ఝియనగరం - పోర్ట్ ఏ జీ రోడ్; PBX1SGL8574233, 8574572, 8605544, 8599992, 8619147, 8628652, 8695519, 8742837, 8792616, 8810903. (18-10-24): గుంటూర్ - అరుండేల్‌పేట్; PEK1SGL8822247. కాకినాడ - జగన్నాయిక్‌పూర్; PBW1SGL8664143, 8666332, 8663896, 8823839, 8838227, 8839238. నెల్లూరు - కనకమహల్ సెంటర్; P19ISGL7470243, 8539551, 8565218, 8591314. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; PBW8SGL8533828, 8537572, 8551789, 8591684, 8591080, 8601382, 8668260, 8673078, 8673716, 8677682, 8683913, 8684584, 8684720, 8683554, 8697939, 8698143, 8694586, 8836941, 8837703, 8839173. తుణి - సినిమా రోడ్; PBW9SGL8590772, 8592550, 8667496, 8667936, 8708551, 8740894, 8814647. విజయవాడ - ఇబ్రాహింపట్నం; PMB6SGL8651986, 8790298. (21-10-24) నరసారావుపేట్-అరుండేల్‌పేట్; P6W7SGL8614217, 8612255, 8614757, 8614870, 8614423, 8645855, 8642744, 8672055, 8675877, 8677215, 8688893, 8697720, 8697226, 8714879, 8736518, 8752607, 8752058. తిరుపతి - కొర్లగుంట; PNB1SGL8687406, 8722970. విజయవాడ - గవర్నర్‌పేట్; PMB7SGL8297692, 8618168, 8734610. (22-10-24): GUDUR; గూడూర్; P5N7SGL8708895. గుంతకల్ - వెజిటేబుల్ మార్కెట్; PBV9SGL8738556, 8752402. గుంటూర్ - కొత్తపేట; P73FSGL8812630. తెనాలి - గాంధి చౌక్; P5L0SGL8738693. తిరుపతి; P442SGL8223622, 8538995, 8538740, 8542480, 8542321, 8542029, 8538870, 8557111, 8707061, 8707649, 8778854. విజయవాడ - ఎలూరు రోడ్; PMB2SGL8600408, 8825785.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త


దూరదృష్టి లేని వ్యక్తి ఉన్నతాశయాలు
సాధించలేడు.
గొప్పపనులు చేపట్టలేడు.

-ఉడ్రోవిల్సన్

# గాంధీయిజం టు బ్రాందీయిజం!

కరంచంద్ నేడుండీనా ఈ నిషా బంద్ కాకుండేనా అన్నాడు ఆనాడు ఒక కవి. నిజానికి మద్యనిషేధం అన్నది మహాత్ముడు భారత ప్రజలకు అందించిన అమృత సందేశం. ఆనాడు కాంగ్రెస్ పార్టీకి సంబంధించి కూడా మద్యపానాన్ని దేశం నుంచి పారద్రోలాలనేదే సిద్ధాంతం, నినాదం. అఖిల భారత కాంగ్రెస్ సమావేశాల్లో ఎన్నోసార్లు ఈ మేరకు తీర్మానాలు కూడా చేశారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మద్యపాన నిషేధం దేశంలోనే మొట్ట మొదటిసారిగా అమలు చేసింది అప్పటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రం. ఆనాడు తాగుబోతులంటేనే ఏమాత్రం గౌరవ భావాలు ఉండకపోయేవి. ఒకరకంగా చెప్పాలంటే వారిని సమాజం బహిష్కరిస్తున్నట్లుగా వ్యవహరించేది. ఎక్కడో చాటుమాటుగా తాగేవారు. పూర్తి మైకంలో పదిమంది లోకి రావడానికి ఏమనుకుంటారోననే సిగ్గు, బిడియం ఉండేది. తాగుబోతుల విషయంలో ఆనాటి ప్రభుత్వాలు, నేతలు ఎంతో కఠినంగా వ్యవహరించేవారు. దొంగసారా, మద్యం అమ్మకందార్లపై పాలకులు ఎంతో దృఢవైఖరి అవలంబించేవారు. కానీ రానురాను పరిస్థితులు మారిపోయాయి. ఆదాయం కోసం ప్రభుత్వాలే దుకాణాలు పెట్టించి మద్యం సేవించండి,ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చండంటూ బతిమాలి, భంగపడి తాగించే దురదృష్టపు రోజులు దాపురించాయి. గాంధీవారసులమని చెప్పుకునే పెద్దలే ఇందుకు పాల్పడడం దురదృష్టకరం. ఏమి చేసి అయినా మద్యం ద్వారా ఆదాయాన్ని ఎంత వీలైతే అంత పెంచుకోవాలనే ధ్యేయంగా విధానాలు, అమలులో కూడా వెసులుబాటు కల్పించగలుగుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో మంచినీరు దొరకని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. గుక్కెడు మంచినీళ్ల కోసం మైళ్లకొద్దీ నడిచివెళ్లే పరిస్థితుల నుండి బయటపడని పల్లెలు కోకొల్లలు. కానీ మద్యం దొరకని గ్రామం రాష్ట్రంలో దుర్భిని పెట్టి వెతికినా కన్పించకపోవచ్చు. బెల్టుషాపుల విధానాన్ని ప్రవేశపెట్టిన తర్వాత వాడవాడకు కుగ్రామాల్లో సైతం మద్యం అమ్మకాలు ఊపందుకున్నాయి. రికార్డులపరంగా సారాను నిషేధించారు. కానీ అమలు చేసే త్రికరణశుద్ధి పాలకులకు లేకపోవడంతో సారా, గుడంబా విస్తరించిపోతున్నది. పొరుగునున్న రాష్ట్రాల నుంచి దొంగసారా పెద్దఎత్తున తరలివస్తున్నది. నాటుసారా, గుడంబా తయారీ ఒక కుటీర పరిశ్రమగా మారిపోయింది. అప్పుడప్పుడు రికార్డుల కోసం నాటుసారా బట్టీలను పగులకొట్టి కేసులు పెడుతున్నారు. కేసులన్నా, దాడులన్నా అసలు ఎక్సైజ్ అధికారులంటే భయభక్తులు లేకుండాపోయాయి. ఒకనాడు సారా వ్యాపారులపై ఉక్కుపాదం మోపి గడగడలాడించిన ఎక్సైజ్ అధికారులు వానపాముల్లా కాలం గడుపుతున్నారు. అందుకే ఈ అక్రమ సారా వ్యాపారాన్ని ఎలాగో ఆపలేమని కొందరు మద్యం వ్యాపారులు మద్యం పేరుతో చీప్ లిక్కర్‌ను తయారు చేసి నాటు సారా తాగే వారిని తమవైపు తిప్పుకుంటున్నారు. ఒకరకంగా చెప్పాలంటే రంగు కలిపిన నాటుసారా రెక్టిపై స్పిరిట్‌లో నీళ్ల కలిపి రంగుపొడి చల్లి సీసాల్లో నింపితే చీప్ లిక్కర్ అవుతుంది. తగిన పరిమాణంలో నీళ్ల కలవకపోయినా, వాడే రంగులు కాలం చెల్లినా, ఖాళీ సీసాలు శుభ్రంగా కడగకపోయినా, కలుషిత నీరు కలిపినా చీప్ లిక్కర్ కాస్త విషతుల్యం అవుతుంది. దీనికితోడు కిక్ బాగా ఉండాలని కొందరు వ్యాపారులు రసాయనికాలు చివరకు పెస్టిసైడ్స్ కలుపుతున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో అమ్ముతున్న మద్యంలో చీప్ లిక్కర్‌దే అగ్రస్థానంలో ఉంది. చిప్ లిక్కర్ తాగి లక్షలాది మంది నిరుపేదలు ఆస్పత్రుల పాలవుతున్నారు. మరికొందరు కృంగికృశించి మంచానికే పరిమితమై లేవలేని స్థితిలో ప్రాణాలు కోల్పోతున్నారు. మరికొందరికి ఊపిరితిత్తుల వ్యాధులు, కేన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులు కూడా సోకుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా మద్యం తాగి మరణించేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. ఎన్నో వేలాది కుటుంబాలను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా చిదిమేస్తున్నది. 2012-22 వరకు దేశవ్యాప్తంగా మద్యం, సారా కల్తీ మూలంగా పన్నెండువేల మందికిపైగా మరణించినట్లు అధికార లెక్కలే వెల్లడిస్తున్నాయి. మొన్న తమిళనాడులో కళ్లకుర్చిజిల్లా కర్ణాపురానికి చెందిన దంపతులు ఇరువురు కల్తీ సారా తాగి చనిపోయారు. ఈ దుర్ఘటన జరిగినా అక్కడి ప్రభుత్వం ఏ మాత్రం అప్రమత్తం కాలేదు. పైగా ఆ భార్యభర్తలు చనిపోయింది కల్తీసారా వల్లకాదని సాక్షాత్తు ఆ జిల్లా కలెక్టరే ప్రకటించారు. దాంతో మృతుల అంత్యక్రియలో పాల్గొన్న కర్ణాపురం గ్రామస్తులు అదే సారాను తాగారు. ఆరోగ్యం విషమించి యాభై మందికిపైగా మృతి చెందారు. ఆ తర్వాత ప్రభుత్వం అప్రమత్తమై కలెక్టర్‌ను బదలీ చేయడం లాంటి చర్యలేవో తీసుకుంది. గత యేడాది ఉత్తర తమిళనాడులో కల్తీసారా భూతం ఇరవైరెండు మందిని బలిగొన్నది. ఇక మద్యంమత్తులో జరుగుతున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. దేశంలో జరుగుతున్న వేలాది రోడ్ల ప్రమాదాల్లో అధికశాతం వాహన చోదకులు మద్యంమత్తులోనే ఉన్నారనే విషయం అధికారుల దర్యాప్తులోనే బయటపడుతున్నది. ఇక మహిళలపై జరుగుతున్న నేరాల్లో కూడా నిందితులు మద్యంమత్తులో ఉన్నవారేననే విషయం అందరికి తెలిసిందే. ఇప్పటికైనా ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యాన్ని మట్టుబెట్టేందుకు పాలకులు నడుం కట్టాలి. అప్పుడే మహాత్ముడిని మరిచిపోలేదంటూ యేటా తామెంతో ఘనంగా నిర్వహిస్తున్న గాంధీ జయంతి, వర్ధంతులకు ఒక అర్థం ఉంటుంది.

> నిన్నటి తప్పుల గురించి కాని, రేపు రాబోయే కష్టం గురించి కాని దిగులుపడడమే అతి గొప్ప కాలహరణం.
>
> మహాత్మాగాంధీ



> నీలో ఉన్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్యం చేరగలవు. కనుక ముందు నీ గురించి నీవే పరిశోధించుకో.
>
> రామకృష్ణ పరమహంస



# ప్రజావాక్కు



### బతుకమ్మను గౌరవించాలి

**తెలంగాణాలో** బతుకమ్మ పండుగ ఎంతో పవిత్రమైనది శ్రేష్టమైనది. ఇది ఎన్నో తరాలుగా మహిళలు అత్యంత పవిత్రంగా చేసుకునే పండుగ. నాడు ఈ పండుగ ఎంతో గొప్ప సాంప్రదాయకంగా ఉండేది. కానీ ఈ పండుగను కలుషితం చేస్తున్నారు. దాండియా, గర్బా డిజెలంటూ మన తెలంగాణా ఆచారాలను మంట గొలుపుతున్నారు. ముఖ్యంగా నేటితరం యువతులు డిజెలుపెట్టుకుని కుప్పిగంతులు వేస్తూదాన్ని బతుకమ్మలకు అనువయిస్తున్నారు. ఇది విషసంస్కృతి, అసలు పండుగ అంటే ఆనాటి సంప్రదాయ దుస్తులు ధరించి నాటి తరానికి చెందిన పాటలను పాడుతూ దానికి అనుకూలంగా నృత్యం చేస్తారు. అదే అసలైన బతుకమ్మ పండుగ. మన తెలంగాణా ఆచారాలను పాటించడం ద్వారా తరువాత తరానికి దీనిని అందించే అవకాశం ఉంటుంది.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### పేదల ఆకలి పట్టని రేషన్ డిపోలు

**ఆంధ్రప్రదేశ్** ప్రజాపంపిణీవ్యవస్థ ద్వారా అర్హులైన పేదలకు ఉచిత బియ్యంతోపాటురాయితీపై కందిపప్పు, పంచదారను కూడా సరఫరాచేయాల్సి ఉండగా గత నాలుగైదు నెలలుగా కార్డుదారులకు కేవలం ఒక్క బియ్యం మాత్రమే సరఫరా చేస్తూ కొన్ని ప్రాంతాల్లో అరకొరగా పంచదార ఇస్తున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో రేషన్ డిపోలు, గోదాముల్లో తనిఖీలు చేపట్టినప్పుడు పేదలకు ఇచ్చేపంచదార,అంగన్వాడీలకు ఇచ్చేకందిపప్పు, నూనె ప్యాకెట్లు బరువు తక్కువగాఉన్నట్లు గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా కందిపప్పు, పంచదార,నూనె ఇతర ప్యాకెట్ల పంపిణీ నిలిపివేయాలని మంత్రి అధికారుల్ని ఆదేశించారు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### ఆన్‌లైన్ గేమ్స్‌పై నిషేధం విధించాలి

**రాష్ట్రంలో** ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్,బెట్టింగ్‌లపై నిషేధం ఉన్నప్పటికీ చాలా మంది విరివిగా ఆడుతున్నారు. విపిఎన్ సాయంతో లొకేషన్ మారుస్తూ వినియోగిస్తున్నారు. ఈ ఆన్‌లైన్ గేమ్స్ వల్ల యువత డబ్బును కోల్పోవడమే కాకుండా తమ విలువైన ప్రాణాలపైకి తెచ్చుకుంటున్నారు. దీనిపై ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించాలి.

-ఎం.ముత్యం రెడ్డి, అందెగ్రామం, సిద్ధిపేటజిల్లా

### మానవత్వం చూపాలి

**ప్రతీ** సంవత్సరం ఆనవాయితీగా అక్టోబరు రెండవతేదీన మహాత్మాగాంధీ ఫొటోలకు విగ్రహాలకు పూల దండలతో అలంకరించి ఎవరికీ తోచింది వారు కాసేపు మాట్లాడి మమ అనిపిస్తున్నారే కాని ఆ మహానుభావుడి ఉన్నత ఆశయాలైన సత్యం, అహింసలకు ఏనాడో తిలోదకాలు ఇచ్చేశాము. ఆడది అర్థరాత్రి ఏ అవరోధం లేకుండా బయట తిరగగలిగినప్పుడే మనకు సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చినట్టని మన జాతిపిత అన్న మాటలు వాస్తవ రూపం దాల్చాయా అని మనంప్రశ్నించుకుంటే ఏ సమాధానం దొరుకుతుందో తెలియంది కాదు. గాంధీని మహాత్ముడని రవీంద్రనాథ్ ఠాగూర్ చేత కీర్తింపబడినా, ఫాదర్ ఆఫ్‌ది నేషన్ అని నేతాజి చేత పొగడబడినా వాటి విలువలను మనం ఎంత వరకు కాపాడుకుంటున్నామో ప్రశ్నించుకోవాలి. మానవత్వం ప్రదర్శించని వారు మహాత్ముని వారసులనిపించుకోరు.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

### వీరు నాయకులేంటి?

**ఏకొద్ది** మందో తప్ప లోక్‌సభకు ఎన్నికయిన సభ్యులు, మంత్రులు విద్యావంతులే అయినా వింత పశువుల్లా ప్రవర్తిస్తున్నారు. రెచ్చిపోతున్నారు. రంకెలు వేస్తున్నారు. సంస్కారం లేకుండా, ఎవరేం అనుకుంటారో అనే ఆలోచన చేయకుండా ప్రత్యర్థులపై విరుచుకుపడుతున్నారు. నాలుకకోయండి డబ్బులిస్తాం చంపేయండి సంతోషిస్తాం అంటూ వారిని తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు. ఈ విమర్శలు వినడానికి కర్ణకఠోరంగా ఉంటున్నాయి. మహిళలపై అత్యాచారాలు చేసిన వారిని, లైంగికంగా వేధించిన వారిని హంతకులను కాపాడుకున్న వారి నోటి నుంచి ఇలాంటి మాటలు కాక మంచి మాటలు ఎలా వస్తాయి?

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### ఆన్‌లైన్ పోర్టల్‌ను ఏర్పాటు చేయాలి

**సమాచార** హక్కు చట్టం కింద దరఖాస్తులను దాఖలు చేయడానికి ఆన్‌లైన్ పోర్టల్‌ను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురావాలి. ఇదే విషయంపై జాతీయ సర్వోన్నత న్యాయస్థానం గత యేడాది మార్చిలో స్పందించి ఆర్టీఐ వెబ్‌సైట్లను మూడు నెలల్లో అందుబాటులోకి తీసుకురావాలని కోరినా మన రాష్ట్రంతోపాటు మరొక పది రాష్ట్రాల నుండి ఎటువంటి స్పందన రాలేదు. వెంటనే సుప్రీంకోర్టు తీర్పును ఆయా రాష్ట్రాలు ఆచరించాలి.

-పద్మనాభుని మణిదీప్, ఊటుకూరు

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# కురుక్షేత్రంలో కమలానికి ఎదురుగాలి!

**ప్రజలు మార్పును కోరుతూ తీర్పు ఇవ్వనున్నారని సర్వేక్షకుల అంచనా. పదేళ్ల పాలనకు చరమగీతంపాడి కొత్త శకాన్ని ప్రారంభిస్తారని ఆశిస్తున్నారు. కాంగ్రెస్, బిజెపి, లోక్‌దళ్, జననాయక్, జనతాపార్టీ, ఆమ్ ఆద్మీపార్టీతోపాటు బలమైననేతలు, టిక్కెట్లు రానివారు స్వతంత్రులుగా బరిలోకి దిగడంతో బహుముఖ పోటీలలో ఓట్లు చీలి మెజారిటీకి చేటు చేస్తాయేమోనని ప్రధాన పార్టీలు భీతిల్లుతున్నాయి. అయితే కమలం పార్టీపై పెరుగుతున్న వ్యతిరేకత వల్ల ప్రత్యామ్నాయంగా హస్తం పార్టీకి పట్టం కడతారని సర్వేలు ఘోషిస్తున్నాయి. అక్టోబరు 8న ఫలితాల ప్రకటన వరకు వేచి చూద్దాం.**



పతకమూరు దామోదర్ ప్రసాద్

హర్యానా శాసనసభ 90 స్థానాలకు అక్టోబర్ ఐదున ఎన్నికలు జరుగనున్న తరుణంలో వివిధ రాజకీయపార్టీలు తమ సత్తా చాటి ఎక్కువ సీట్లు సాధించడానికి రాజకీయ పార్టీలు తమ శక్తియుక్తులన్నీ కేంద్రీకరించాయి. పలు పార్టీలు ఎన్నికల బరిలో నిలిచినా పోటీ ప్రధానంగా అధికార బిజెపి, ప్రతిపక్ష కాంగ్రెస్‌ల మధ్య నువ్వానేనా అనే రీతిలో కేంద్రీకృతమైంది. ప్రధాని నరేంద్రమోడీ హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి నాయిబ్ సింగ్ సైనీ పలువురు కేంద్ర మంత్రులు, కమలనేతలు, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, హర్యానా మాజీముఖ్యమంత్రి, కాంగ్రెస్ దిగ్గజం భూపేంద్ర హుడా , కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ప్రభృతులు వివిధ నియోజకవర్గాలలో బహిరంగ సభలు, ఎన్నికల ర్యాలీలలో ప్రసంగిస్తూ ఎదుటిపార్టీలపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. కేంద్రంలో, హర్యానాలో గత పదేళ్లుగా అధికారం చలాయిస్తున్న బిజెపి మూడో దఫా కూడా కమలం పార్టీని గెలిపిస్తే అభివృద్ధిని, సంక్షేమాన్ని మరింత వేగవంతం చేస్తామని ప్రధాని మోడీ సహా కమలనాథులు హామీలు గుప్పిస్తున్నారు. ఇటీవల జరిగినలోక్‌సభ ఎన్నికలలో హర్యానాలోని 10 స్థానాలకుగాను, బిజెపి, కాంగ్రెస్ చేరి ఐదు స్థానాలు గెలిచి సమ ఉజ్జీలుగా నిలిచాయి. రాజ్యాంగాన్ని పరిరక్షించి దళితుల హక్కులు కాపాడుతామని కాంగ్రెస్ ఇచ్చిన హామీని విశ్వసించి రెండు రిజర్వుడు లోక్‌సభ స్థానాలలో ఆపార్టీనే గెలిపించారు. దళితులు 2014, 2019 ఎన్నికలలో మొత్తం 10ఎంపి స్థానాలు గెలిచిన బిజెపి బలాన్ని సగానికి తగ్గించడంలోరాహుల్, మాజీ సిఎం భూపేంద్ర హుడా, ఎఐసిసి కార్యదర్శి కుమారి శైలజ కృతకృత్యులయ్యారు. ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్‌ల మధ్య ఎన్నికల పొత్తు కోసం జరిగిన ప్రయత్నాలు సీట్ల పేచీ కారణంగా సఫలం కానందున ఎవరికివారు పోటీ చేస్తున్నారు. 27 శాతంగా ఉన్న రైతు వర్గం జాట్‌లు,20 శాతం ఉన్న దళితులు, ఏడు శాతంగా ఉన్న ముస్లింలు, ఇతర బడుగు వర్గాలు ఈసారి కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతూ ఉండటం హస్తం పార్టీకికలిసివచ్చే అంశమే.గత పదేళ్లుగా కేంద్రంలో హర్యానాలో అధికారం నెరపిననరేంద్రమోడీ, మనోహర్ లాల్ ప్రభుత్వాల రైతు వ్యతిరేక, ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజాగ్రహం పెల్లుబుకుతోంది. ప్రజలు ఈసారి మార్పు కోరుతున్నారని హస్తం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ నేతలు ధీమాతో ఉన్నారు. మాజీ ఉప ప్రధాని శ్రీదేవీలాల్ మనవళ్లు, మునిమనవళ్ల నేతృత్వంలోని భారత జాతీయ లోక్‌దళ్ మాయావతి బహుజన సమాజ్ పార్టీతో, దుష్యంత్ చౌతాలా నాయకత్వంలోని జననాయక జనతా పార్టీ దళితనేత ఆజాద్ సమతా పార్టీతో పొత్తు పెట్టుకోవడం వల్ల ఆ మేరకు కాంగ్రెస్‌కు వచ్చే దళిత, జాట్ ఓట్లు చీలి తమకు లబ్ధి చూకూరగలదని కమలనాథులు ఆశిస్తున్నారు. అందుకే కమలం పార్టీ ఈసారి పంజాబీ హిందువులు, దళితులు, పట్టణ అగ్రవర్గాలపై, ఇతర పార్టీలలోని అసంతృప్తి వాదులను దువ్వి వారి మద్దతు పొందడానికి ఎన్నో ప్రలోభాలు చూపిస్తోందనే విమర్శలున్నాయి. హర్యానా దేశ రాజధాని ఢిల్లీని మూడువైపులా ఆవరించి ఉండటం వల్ల గురుగ్రాం, ఫరీదాబాద్ వంటి ఎన్నో ప్రాంతాలు రాజధాని ప్రాంతంలో చేరి పారిశ్రామికంగా అభివృద్ధి చెందినా, స్థిరాస్థి వ్యాపారం పెరిగినా నిరుద్యోగ సమస్య తీవ్రంగానే ఉంది. హరితవిప్లవంలో ప్రధాన రాష్ట్రంగా హర్యానా సేద్యపు రంగంలో, ఆహార ధాన్యాల ఉత్పత్తిలో గణనీయ పురోగతి సాధించినా ఇటీవలి సంవత్సరాలలో ఎరువులు, పురుగుమందులు, ఇతర సాగు ఖర్చులు పెరగడం, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు అటుంచి కనీస మద్దతు ధరలు రాకపోవడంతో అన్నదాతలు తీవ్ర ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటూ దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళనలకు దిగడం తెలిసిందే. రైతాంగ ఉధృత ఆందోళనలకు జడిసి కేంద్రప్రభుత్వం మూడు వ్యతిరేకచట్టాలను ఉపసంహరించుకోక తప్పలేదు. దేశజనాభాలో రెండు శాతం ఉన్న హర్యానా ఇప్పటికీ వ్యవసాయ ప్రధాన రాష్ట్రంగానే ఉంది. పంజాబ్, హర్యానా యువకులు ఎక్కువగా భారత సైన్యంలో చేరి దేశంకోసం యుద్ధాలు జరిగినప్పుడు తమ ప్రాణాలర్పించడం తెలిసిందే. అయితే మోడీ ప్రభుత్వం అగ్నివీర్ పేరుతో తాత్కాలిక నియామకాలు చేసి, ఐదేళ్ల దాటాక వారిని తీసేసి తాత్కాలిక ఉద్యోగాలు ఇచ్చే పద్ధతి ప్రవేశపెట్టడంతో సైన్యంలో పూర్తికాలం పనిచేసే అవకాశం, పింఛన్లు ఇతర సౌకర్యాలు లేకుండా వారి కుటుంబ జీవితాలకు భద్రత లేకుండా చేయడంపై యువతలో తీవ్ర ఆగ్రహం పెల్లుబుకుతోంది.నిరుద్యోగ తీవ్రతవల్ల ఇజ్రాయిల్, రష్యా తదితర దేశాలలో ప్రాణాలొడ్డి కిరాయి సైనికులుగా చేరుతూ ఉండటం ఆందోళనకరమని, ఆస్తులు అమ్మి లక్షలు ఖర్చుచేసి ఉద్యోగాల ఆశతో అమెరికా వెళ్లిన యువతఅక్కడ దుర్భర జీవితం గడపాల్సివస్తోందని అనేకబహిరంగ సభలలో కేంద్రప్రభుత్వంపై రాహుల్‌గాంధీ చేస్తున్న నిశిత విమర్శలు ప్రజలను ముఖ్యంగా యువతను ఆకట్టుకుంటున్నాయి. కాంగ్రెస్ టికెట్ల కేటాయింపులో తన వర్గానికి ప్రాధాన్యత ఇవ్వలేదని గుర్రుగావున ఎఐసిసి ప్రధాన కార్యదర్శి, కేంద్రమాజీ మంత్రిని బిజెపిలో చేర్చుకోవాలని దళిత ఓట్ల కోసం కమలనాథులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.



కాంగ్రెస్ దళిత బిడ్డకు అన్యాయం చేసిందని, గతంలో మధ్యప్రదేశ్‌లో జ్యోతిరాదిత్య సింధియాకు కేంద్రమంత్రి పదవిఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చిన కమలం పార్టీ ఈసారి కుమారి శైలజకు మంత్రి పదవి ఇవ్వజూపినా ఆమె తాను తుదివరకు కాంగ్రెస్‌లోనే ఉంటానని ప్రకటించి రాహుల్, భూపేంద్ర హుడాతోబాటు మళ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం కాంగ్రెస్‌కు కలిసివచ్చే అంశం. బిజెపి ఈసారి 22మంది బిసిలు, 17మంది ఎస్సీలు, 16మంది జాట్‌లకు టిక్కెట్లు ఇవ్వగా,కాంగ్రెస్ 20మంది బిసిలకు, అత్యధికంగా 28మంది జాట్‌లకు, 17మంది ఎస్సీలకు టిక్కెట్లుఇచ్చింది. దళితులలో 10శాతం ఉన్న జాతవ్‌లకు బిజెపి 8 స్థానాలు, వాల్మీకులకు నాలుగు, ధనక్‌లకు మూడు, బావారియా బాజీగర్ ఉపకులాలకు చేరో స్థానం కేటాయించి జాగ్రత్తగా వ్యవహరించింది. దళితులు అధికంగా ఉన్న 36 స్థానాల్లో కాంగ్రెస్, బిజెపిలు ఒకే కులం వారికి టిక్కెట్లు ఇచ్చాయి. పంటలకు కనీస మద్దతు ధరకు చట్టపరమైన హామీ కల్పిస్తామని రాహుల్ ప్రకటించగా, కనీస మద్దతు ధర అంటే తెలుసా అని కేంద్రహోంమంత్రి అమిత్ షా నిగ్గదీశారు. వృద్ధులకు, వికలాంగులకు నెలకు రూ.ఆరువేలు పింఛన్ ఇస్తామని,మహిళలకు నెలకు రెండువేల రూపాయలు సాయంగా ఇస్తామని కాంగ్రెస్ హామీఇవ్వగా బిజెపి రూ.2100 ఇస్తామని పోటీ హామీఇచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామనే కాంగ్రెస్ హామీ యువతను విశేషంగా ఆకర్షిస్తోంది.రూ.500కే వంట గ్యాస్ సిలిండర్ ఇస్తామని రెండు ప్రధానపార్టీలు హామీఇచ్చాయి. గ్రామీణ పేదలకు ఐదు లక్షల ఇళ్లు నిర్మిస్తామని, ప్రతి కుటుంబానికి రూ.10లక్షల ఆరోగ్యబీమా, 70యేళ్లు నిండిన వారికి మరో ఐదులక్షల అదనపు ఆరోగ్యబీమా కల్పిస్తామని, పల్లెల్లో కాలేజీలకువెళ్లే యువతకు స్కూటర్లు, మోపెడ్లుఇస్తామని, కాంగ్రెస్ అధికారంలో ఉన్నరాష్ట్రాల్లో ముఠా తగాదాలు, అసమ్మతి వల్ల పరిపాలన సజావుగా జరగక అభివృద్ధి అడుగంటిదని, అలాంటి కాంగ్రెస్‌ను గెలిపిస్తే పెట్టుబడులు, పరిశ్రమలు రావని హర్యానా వృద్ధిచెందదని మోడీ హెచ్చరించారు. భారత్‌లో పెట్టుబడి పెట్టడానికి ఎన్నోవిదేశీ కంపెనీలు ముందుకొస్తున్నాయని, పారిశ్రామికీకరణ వల్ల పేదలు, రైతులు, యువతకు మేలు జరుగుతుందని అభివృద్ధి భారత్ అనే దార్శనిక దృక్పథంతో ఎన్డీయే ప్రభుత్వం విధానాలు రూపొందిస్తున్నామని ప్రధాని వివరించారు. ప్రజలు మార్పును కోరుతూ తీర్పు ఇవ్వనున్నారని సర్వేక్షకుల అంచనా. పదేళ్ల పాలనకు చరమగీతంపాడి కొత్త శకాన్ని ప్రారంభిస్తారని ఆశిస్తున్నారు. కాంగ్రెస్, బిజెపి, లోక్‌దళ్, జననాయక్, జనతాపార్టీ, ఆమ్ ఆద్మీపార్టీతోపాటు బలమైననేతలు, టిక్కెట్లు రానివారు స్వతంత్రులుగా బరిలోకి దిగడంతో బహుముఖపోటీలలో ఓట్లు చీలి మెజారిటీకి చేటు చేస్తాయేమోనని ప్రధాన పార్టీలు భీతిల్లుతున్నాయి. అయితే కమలంపార్టీపై పెరుగుతున్న వ్యతిరేకత వల్ల ప్రత్యామ్నాయంగా హస్తం పార్టీకి పట్టం కడతారని సర్వేలు ఘోషిస్తున్నాయి. అక్టోబరు 8న ఫలితాల ప్రకటన వరకు వేచి చూద్దాం. ●

# పేదలున్న ధనిక రాష్ట్రం తెలంగాణ!



డాక్టర్ తిరుణహరి శేషు

ఆరు దశాబ్దాల సుదీర్ఘ పోరాట ఫలితంగా భారతదేశంలో 29వ రాష్ట్రంగా 2014 జూన్ 2న ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయింది. ఎన్నో సందేహాలు అపనమ్మకాల నడుమ ఏర్పాటైనరాష్ట్రం దశాబ్దకాలంగా తన ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్లను అధిగమిస్తూ తన ప్రత్యేకతను నిలబెట్టుకుంటుంది. ముఖ్యంగా జిఎస్‌డిపి,తలసరి ఆదాయం పెరుగుదలలో, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో, పేదరిక నిర్మూలనలో రాష్ట్రం పురోగమిస్తున్న తీరు విమర్శకులను సైతం ఆశ్చర్యపరుస్తుంది. ఇటీవల ప్రధాన మంత్రి ఆర్థికసలహా మండలి దేశంలోని ధనిక పేద రాష్ట్రాల జాబితాను ప్రకటిస్తే ధనికరాష్ట్రాలలో ఢిల్లీతరువాత తెలంగాణ రెండవ ధనిక రాష్ట్రంగా నిలిచింది. మొదటిఐదు ధనిక రాష్ట్రాలలో దక్షిణాది నుండి తెలంగాణతోపాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలుకూడా చోటు దక్కించుకున్నాయి. ఆర్థిక సలహా మండలి ప్రకారంగా రాష్ట్రం ఏర్పడేనాటికి దేశ జిడిపిలో తెలంగాణ రాష్ట్రం 3.8శాతం వాటాను కలిగిఉంటే 2023-24నాటికి తెలంగాణ రాష్ట్రం వాటా 4.9శాతానికి పెరగటంతో దేశ అభివృద్ధికి కీలక భాగస్వామ్యంఅందిస్తున్న రాష్ట్రాల జాబితాలో తెలంగాణ కూడా చేరిపోయింది.రాష్ట్రం ఏర్పాటైన ఈ దశాబ్దకాలంలో రాష్ట్ర ఆదాయం (జిఎస్‌డిపి) ఐదు లక్షల కోట్ల రూపాయల నుండి 14.64 లక్షల కోట్ల రూపాయలకు పెరిగింది. అలాగే తలసరి ఆదాయం కూడా 1,24,104 నుండి 3,47,299 రూపాయలకు పెరిగిందని తెలంగాణ సోషల్ అవుట్‌లుక్- 24 తన నివేదికలో స్పష్టం చేసింది. తలసరి ఆదాయంలో తెలంగాణ రాష్ట్రం దక్షిణాది రాష్ట్రాలలో మొదటిస్థానంలో దేశంలో మూడోస్థానంలో ఉండటం గమనార్హం. అలాగే తెలంగాణలో పేదరికం 13.18 శాతం నుండి 3.76 శాతాని కి తగ్గిపోయిందని 2023లో నీతి ఆయోగ్ తన రిపోర్టులో వెల్లడిచేసింది. దేశంలో గోవా, కేరళ, తమిళనాడు, సిక్కిం రాష్ట్రాల తర్వాత అతి తక్కువ పేదరికం ఉన్నఐదవ రాష్ట్రంగా తెలంగాణ నిలబడింది. అలాగే సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో కూడా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు సంయుక్తంగా ఆరవ స్థానంలో నిలిచాయి. హురూన్ ఇండియా రిచ్‌లిస్ట్-2024 ప్రకారంగా దేశంలో అత్యధిక బిలియనీర్లు ఉన్న ఐదవ రాష్ట్రంగా తెలంగాణ నిలబడింది. జిఎస్‌డిపి, తలసరి ఆదాయం, ఎస్‌డిజి పేదరికం లాంటి ఎకనామిక్ పారామీటర్స్‌లో తెలంగాణ రాష్ట్రం ఈ దశాబ్దకాలంలో గణనీయమైన ప్రగతి సాధించినా ప్రజల జీవితాలలో మాత్రం గుణాత్మకమైన మార్పులు కనిపించకపోవడం ఒక వైపరీత్యంగానే భావించాలి. తెలంగాణ రాష్ట్రంలో సంపద పెరిగినా ఆ పెరిగిన సంపద కిందివర్గాలకు చేరకపోవడం సంపద పంపిణీలో అసమానతలు పెద్ద సమస్యగా మారిందనే చెప్పాలి. రాష్ట్ర ఆదాయంలో 51శాతం వాటా రంగారెడ్డిపై హైదరాబాద్ సంగారెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలదే అంటే మిగతా 29జిల్లాలు రాష్ట్ర ఆదాయంలో కేవలం 1,80,241 రూపాయలు మాత్రమే. తలసరి ఆదాయం విషయంలో కూడా జిల్లాల మధ్య పెద్దఎత్తున వ్యత్యాసాలు ఉన్నాయి.పేదరికం విషయంలో కూడా జిల్లాల మధ్య పెద్దఎత్తున అంతరాలు కొనసాగుతున్నాయి.కామారెడ్డి వికారాబాద్ ఆదిలాబాద్ గద్వాల ఆసిఫాబాద్ లాంటి జిల్లాల్లో పేదరికం 10శాతం కంటే ఎక్కువగానే ఉన్నది. తెలంగాణ రాష్ట్రంలో పేదరికం గ్రామీణప్రాంతాలలో (7.5)ఎక్కువ నిరుద్యోగం పట్టణప్రాంతాలలో (8శాతం)ఎక్కువగాఉండటం, గ్రామీణ పట్టణ తలసరి ఆదాయాలలో కూడా అంతరాలు ఉండటం వలన రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి కిందివర్గాల దరికిచేరటం లేదు. రాష్ట్రఆదాయంలో సేవల రంగంవాటా 65.7శాతంగా ఉన్నా ఎక్కువ శాతం ప్రజలు 45.8 శాతం వ్యవసాయరంగంపై ఆధారపడి ఉండటం వలన రాష్ట్రప్రగతి సంపద కింది వర్గాలకు చేరకపోవడం ఆదాయం పంపిణీలో తీవ్ర వ్యత్యాసాలు, సంపద కేంద్రీకరణ వలన తెలంగాణ పేదలు ఉన్న సంపన్న రాష్ట్రంగా కనపడుతుంది. ప్రతినెల 18వేల కోట్ల రూపాయల రాష్ట్ర ఆదాయంలో రాష్ట్రంలోని పేదలపై చేసే ఖర్చుకూడా చాలా తక్కువ అనేవిషయాన్ని గమనించాలి. ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకున్న ప్రకారంగా రాష్ట్ర ఆర్థికవ్యవస్థ ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా ఎదిగినా 2028 నాటికి ఏడు లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ప్రవేశ పెట్టినా రాష్ట్రంలో పెరిగిన సంపద ఆదాయం కింది వర్గాల కు పేద వర్గాలకు చేరనంతకాలం తెలంగాణ పేదలున్న సంపన్న రాష్ట్రంగానే మిగిలిపోతుంది. తెలంగాణ సంక్షేమ రాష్ట్రంగా ఎదగాలా సంపన్న రాష్ట్రంగా మారాలా అనేది పాలకుల చేతుల్లోనే ఉన్నది. ●

# ప్రభుత్వాల నిర్లక్ష్యాలకు కుదేలవుతున్న ఆర్థికరంగాలు

జోస్యుల వేణుగోపాల్

మానవ తప్పిదమో లేక దైవ సంకల్పమో తెలియదు కానీ నేడు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లోను, భూకంపాలు,సునామీలు, టోర్నడోలు, వాయుగుండాలు,వేడిగాలులు, అగ్నిపర్వతాల్లో మంటలు. మంచు తుఫానులు లాంటి తీవ్రమైన ప్రాణ, ఆర్థిక,నష్టం కలిగించే ప్రకృతి ప్రమాదాలతో పాటు, మానవ సహసమైన నిర్లక్ష్యంతో ఫ్యాక్టరీల్లో అగ్ని ప్రమాదాలు, రహదారి ప్రమాదాలు, ముందు జాగ్రత్త లేని వరద ప్రమాదాలు, కొండ చరియలు విరిగిపడడం లాంటివి జన జీవనాన్ని అతలాకుతలం చేస్తూ, ప్రజల ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితులను దిగజారుస్తున్నాయి. పొరుగుదేశమైన పాకిస్థాన్‌లో ఇటీవల ముంచెత్తిన వరదల్లో రెండువేల మంది దాకా మరణిస్తే డెబ్బై లక్షల మంది నిరాశ్రయులయ్యారు. ఇలాగే ప్రపంచవ్యాప్తంగా జరిగే నష్టాలు మన ఊహకే అందని పరిస్థితి. మనదేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ప్రాణ నష్టం, ఆస్థి నష్టం గురించి కనీసం అధ్యయనం కూడా చేయడం లేదు. సంవత్సరాలుగా అనేక శ్రమలకోర్చి ప్రజలు సంపాదించుకున్నవీ, ఎంతో ఖర్చుపెట్టి ప్రభుత్వాలు అభివృద్ధి చేసినవి ప్రమాదాల్లో హరించుకుపోతున్నాయి. ఇటీవల తెలుగురాష్ట్రాల్లో జరిగిన వరద నష్టం మరీ దారుణం. ఎంతగా టెక్నాలజీ పెరిగినా ప్రమాద తీవ్రతను ముందుగా అంచనా వేసి ప్రజలను అప్రమత్తం చేసే యంత్రాంగాల నిర్లక్ష్యం ఎందరి బతుకుల్లోనో విషాదాన్ని నింపింది. లక్షల హెక్టార్ల పంట నీటిపాలైంది. సంవత్సరాలుగా కష్టపడిడబ్బు పొదుపు చేసుకుని, చిన్న ఇల్లు ఏర్పాటు చేసుకుని పిల్లలను కొద్దిగా చదివించుకుంటూ పర్వాలేదులే అనుకున్న భరోసా వరదల్లో కొట్టుకుపోయి నేడు జీవితం సున్నా నుంచి మొదలు పెట్టాల్సి రావడం దురదృష్టం. గోదావరి, కృష్ణానదీ పరివాహక ప్రాంతాల్లో నివాసముంటున్న తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎప్పుడూ ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని బతకాల్సిందే. కారణం ప్రభుత్వాలవైపు నుండి ముందస్తు కార్యాచరణశూన్యం. అన్నిట్లోను రాజకీయ కోణాలేతప్ప ప్రజల ప్రాణాలు లెక్కలేదు. వరదల్లో జరిగిన పంట నష్టం రైతుకే కాకుండా రాష్ట్రానికి, దేశానికి కూడా ఆర్థిక నష్టమే. ప్రమాదాలు జరిగిన తర్వాత బాధితుల కోసం శిబిరాలు,



ప్రభుత్వ భోజన ఏర్పాట్లు వారికి నష్టపరిహారం ఇవ్వాల్సి రావడం ప్రభుత్వ ఖజానాకు పెనుభారమవుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాదాపు వందలకోట్ల రూపాయలు పరిహారం కోసం విరాళాలుగా సేకరించింది. లేకుంటే అంత మొత్తం ప్రభుత్వమే భరించాలంటే అభివృద్ధి కుంటుబడుతుంది కదా! రహదారులు పాడైపోయి రవాణా సౌకర్యం లేక రైల్వేలు, ఆర్.టి.సి సంస్థలే కాకుండా అనేకమంది వ్యాపారస్తులు కోట్లాది రూపాయల నష్టాన్ని మూటగట్టుకున్నారు. ఇక ఈ విపత్తుల వల్ల జరుగుతున్న పర్యావరణ, ప్రాణహాని అంతా ఇంతా కాదు.ఎంతో ఖర్చుపెట్టి ఏర్పాటు చేసుకున్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, సబ్ స్టేషన్లు, విద్యుత్ పోల్స్ అన్ని నేల కొరిగి పునరుద్ధరణకు చాలా ఖర్చుఅవుతోంది. ఈ ప్రమాదాల వల్ల ప్రపంచ ఆర్థికవ్యవస్థ మొత్తం అత్యంత దిగువ స్థాయికి చేరుకుంటోంది. దేశంలో ఇంత పెద్ద నష్టం జరిగినప్పుడు కేంద్రప్రభుత్వం మాటలకు పరిమితం కాకుండా వెంటనే రాష్ట్రాలకు ఆర్థికసహాయం అందించాల్సిన అవసరం ఉంది. విపత్తు నష్టాన్ని అంచనావేసేందుకే రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని రోజులు, కేంద్రం ఇంకొన్ని రోజులు సమయం తీసుకొని నష్ట పరిహారాన్ని నీరుగార్చి ప్రజలను పరేషాన్ చేస్తున్నారు. ప్రధానమంత్రి నేతృత్వంలో జాతీయ విపత్తుల నిర్వహణ కమిటీ ఉన్నా వాటికి నిధులున్నా త్వరితగతిన స్పందన కరవు. వరదల్లో కూడా రాజకీయ బురదలంటుకున్న ప్రజలు ఆర్థిక స్వావలంబన కోసం ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా హంగు, ఆర్భాటాలకు ఎక్కువ ఖర్చుపెట్టకుండా, కేంద్రప్రభుత్వం మీద ఆధారపడకుండా విపత్తుల నిధులను ఏర్పాటుచేసుకోవాలి.కేవలం దాతలను ఆశ్రయించడం సరైన విధానంకాదు.అనేక ప్రైవేట్ స్వచ్ఛంద సంస్థల సేవల ఆర్థిక వెన్నుదన్ను ఈ సమయంలో ప్రశంసించదగ్గది.ప్రజలకిచ్చే నష్టపరిహారం కూడా ఎన్నో అవరోధాలు దాటుకుని వారికివచ్చేది జరిగిన నష్టంలో పదోవంతు మాత్రమే.నిష్క్రియాపర్వంతో ముందుచూపు కొరవడి రెవెన్యూలోటుతో ప్రతినెలా అప్పులకువెళ్తున్న కేంద్రరాష్ట్రాల ప్రభుత్వాలు చేసే ఆర్థికసహాయం కోసం ప్రజలు ఆశపడడం కూడా దండగే. రాష్ట్రాల్లో ముఖ్యమంత్రిస్థాయి నుండి గ్రామస్థాయి చిన్న అధికారి వరకు పాలనపైనే దృష్టి పెట్టి ప్రజల సౌకర్యమే పరమావధిగా అవగాహనతో,సమన్వయంతో పని చేస్తే కొంత ఆర్థిక నష్టాలను నివారించవచ్చు.అలాగే ప్రజలు ప్రభుత్వాలపైన భారంవేసి ప్రమాదకరమైన ప్రాంతాల్లో నివసిస్తూ కూడాఅప్రమత్తంగా ఉండకుండా గడుపుతుంటే ఆర్థిక నష్టాలతోపాటు ప్రాణాలకు కూడా ముప్పుఏర్పడుతుంది. ●

## తారకరామానగర్‌లో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి 'గద్దె' హామీ : పుట్ల రమణ

**విజయవాడ,అక్టోబరు 1,ప్రభాతవార్త:** 17వ డివిజన్,రాణీగారితోట,తారకరామానగర్ డ్రైనేజి సమస్య పరిష్కారానికి శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ హామీనిచ్చారని ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి పుట్ట రమణ పేర్కొన్నారు. మంగళవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీలో భాగంగా తారకరామా నగర్‌ను ఆయన పర్యటించారు. ఈ సందర్భంలో ప్రజలు గుమిగూడి డ్రైనేజి సమస్యలపై నిలదీశారు. దాంతో ఆయన మాట్లాడుతూ గత వరదలకు ముందు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ డ్రైనేజి సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యలకు వరదలు ఆటంకం కల్గించాయని వారితో పేర్కొన్నారు. తారకరామనగర్ డ్రైనేజీ సమస్యల శాశ్వత పరిష్కారానికి గద్దె నిర్దిష్టమైన ప్రణాళికతో అభివృద్ధి చేయడానికి



కృత నిశ్చయంతో ఉన్నారని,సుమారు రూ.45 లక్షల నిధులతో రిటైనింగ్ వాల్‌కు ఆనుకుని ఉన్న రోడ్డుకు అవుట్‌పాల్ డ్రైన్ ఏర్పాటు చేసి రామలింగేశ్వరనగర్‌లో ఉన్న సీవేజ్ ప్లాంట్‌కు తరలించే ప్రణాలికతో అభివృద్ధి చేయనున్నారని వారితో పేర్కొన్నారు. మురుగునీటి ప్రవాహాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో 81వ సచివాలయం అడ్మిన్ బాలకృష్ణ,డివిజన్ నాయకులు ముని పోలిపల్లి కృష్ణ,కొమ్ము వెంకటేశ్వరరావు,గోపాల్ దాస్ రమణయ్య,మూల కొండ,తదితర తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## వరదబాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**నందిగామ అక్టోబరు 1 ప్రభాతవార్త:** విద్యార్థులు చిన్నతనం నుండే ఎదుటివారికి సహాయపడే మనస్తత్వం కలిగి ఉండాలని దూలాస్ ఫ్యామిలీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పగిడిపల్లి మణిఆనంద్ మరియు ప్రెసిడెంట్ డాక్టర్ పగిడిపల్లి దేవ సహాయం అన్నారు. మంగళవారం నాడు వరద బాధితుల సహాయార్థం గోల్డెన్ బర్డ్స్ దూలాస్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థుల చేత వరదబాధితులకు దాదాపు 200 మంది కుటుంబాలకు నిత్యవసర సరుకులు మరియు కూరగాయలు చిన్నారుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పగిడిపల్లి మాట్లాడుతూ ఇటీవల తుఫాను బీభత్సం వలన పేద ప్రజలు ఎంతోమంది అధిక వరదల వల్ల కుటుంబ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని ఈ నేపథ్యంలో ఆపదలో ఉన్న వారికి సహాయం చేయాలనే తలంపుతో తమ



ట్రస్టు ద్వారా మరియు చర్చ్ ఆఫ్ క్రీస్తు నందిగామ సంయుక్త ఆధ్వర్యంలో వరద బాధితులకు సహాయంచేయడం జరిగిందని విద్యార్థుల చేత సహాయం చేయించడం వల్ల భవిష్యత్తులో వారు కూడా దానగుణం అలవర్చుకొని ఎదుటివారికి సాయపడే విధంగా వారి యొక్క ఆలోచన విధానాన్ని అవలంభించుకుంటారని కనుకనే నేడు చిన్నారుల చేత పంపిణీ చేయించడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఇప్పటికే రాష్ట్రంలోని అనేక జిల్లాలలో వరద బాధితులకు ట్రస్టు ద్వారా సహాయం చేయడం జరిగిందని రానున్న రోజుల్లో భవిష్యత్తు కార్యాచరణలో భాగంగా మరి కొంతమందికి వరద బాధితులకు సహాయంచేయటానికి రూపకల్పనలు చేస్తున్నట్టు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పగిడిపల్లి నాని రత్న వినోద్ జ్ఞాన వర కుమార్ పోపూరి మృత్యుంజ రావు దామ శిలామణి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ఆర్యవైశ్య సోదరి సోదరులను ఆదుకుందాం: పారేపల్లి సాయిబాబా

**నందిగామ అక్టోబరు 1 ప్రభాతవార్త:** నిరుపేద మనవరాల్లా సహాయ సహకారాలతో ఒక్కొక్క ఆర్యవైశ్యలను ఆదుకోవటమే ప్రధాన లక్ష్యమని కుటుంబానికి 500 రూపాయల చొప్పున నందిగామ శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘ నాయకులు నిరుపదేఆర్యవైశ్య 10 కుటుంబాల వారికి పెన్షన్ పంపిణీ చేపట్టారు ఈ సందర్భంగా శ్రీ వాసవీ ఆర్యవైశ్య సంఘం నాయకులు పారేపల్లె సాయిబాబా మాట్లాడుతూ ఈ యొక్క పెన్షన్లను 46 నెలల నుంచి నందిగామ ఆర్యవైశ్య నిరుపేద సోదరులకు పంపిణీ చేపడుతున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ ఉచిత పెన్షన్ విధానానికి పలువురు ఆర్యవైశ్య సంఘ నాయకులు చేయూతనివ్వటం నిజంగా




పారేపల్లి సాయిబాబా పేర్కొన్నారు. చల్లా వరలక్ష్మి స్మరణతోవారి భర్త అయినా చల్లా శ్రీ వెంకట నాగ గాంధీ వీరు కుమార్తె కుమారులైన చల్లా సాయిరాం జనార్తన్ రావు ఆనంద్ పద్మప్రియ వీరి మనుములు అభినందనీ యమైనది అనిపారేపల్లి సాయిబాబా అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా గాంధీకార్యక్రమంలో రాం చల్లా ఆనంద్ చల్లా తానూజ పులిపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఉచితంగా విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు, నోట్ బుక్స్ పంపిణీ

**నందిగామ అక్టోబరు 1 ప్రభాతవార్త:** నందిగామ సిపిఎం నాయకులు,వ్యవసాయం కార్మిక సంఘం జిల్లా నాయకులు సయ్యద్ ఖాసిం మనమరాలు అయినా మోహనాజ్ పుట్టినరోజును పురస్కరించుకొని స్థానిక వివేకానంద పాఠశాల నందుగల విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం ఉచితంగా పెన్నులు నోట్ బుక్స్ చాక్లెట్లు పంపిణీ చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా నందిగామ సిపిఎం నాయకులు సయ్యద్ ఖాసి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరిగే నా మనవరాలు మోహనాజ్ పుట్టినరోజు నాడు పేదలకు



ఉచిత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుంచం లక్ష్మీ నారాయణ, సిపిఎం నాయకులు సయ్యద్ ఖాసిం, మహిళా సంఘం నాయకులు సయ్యద్ బాజిద్ధ్బీ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తొలగించిన మధ్యాహ్న భోజన వర్కర్స్‌ను విధులకు వెంటనే తీసుకోండి : సుప్రజా డిమాండ్

నందిగామ అక్టోబరు 1 ప్రభాతవార్త: తొలగించిన మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఏపీ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సి హెచ్ సుప్రజ పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనం తొలగించిన వర్కర్స్ ను వెంటనే వీదుల లోకి తీసుకోవాలని సిఐటియు దగ్గర్నుంచిక మధ్యాహ్న భోజన పథకం కార్మికులనే తీసివేయటానికి వాళ్ళు తీర్మానాలు చేయడానికి కమిటీలు కమిటీల ద్వారామన మెనూ ఏ విధంగా అమలు చేద్దాం అనే ఆలోచనలన్నీ ప్రభుత్వం పక్కదారిన పట్టేట్లు చేసింది. అసలు అలాంటి ఆలోచన లేకుండా కేవలం ఈ ఏజెన్సీ ఏ పార్టీ టీడీపీ పార్టీనా? వైసిపి పార్టీని అని మాత్రమే



నాయకులు ఆర్డీవో కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండో రోజు చేరినాయి. ఏఈప మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కర్యాదర్శి ఎం సిహెచ్ సుప్రజ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా కమిటీలని ఎందుకు పెట్టిందని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగినది, నేడు విద్యా కమిటీలను స్కూలు డెవలప్మెంట్ కోసమే పెట్టిందన్నారు. కానీ ఈరోజు ఆ విద్యా కమిటీలు కానీ యండి ఎస్ఎంఎస్ కమిటీలు కానీయండి స్కూల్ డెవలప్మెంట్ కోసం కాకుండా వాళ్ళు వచ్చిన చేస్తున్నారని సుప్రజ ఆరోపించారు. ఆ విధంగా మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నాం, కాబట్టి తొలగించిన కార్మికుల వెంటనే విధుల్లో కార్మికులు అందర్నీ కూడా పనిలో పెట్టుకోవాలి డిమాండ్ చేశారు. కార్మికుల విధుల్లోకి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కర్యాక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్ వేల్పుల ఏసోబు కళావతి సత్యవతి,జాన్ బి,ప్రసాద్ కార్మికులు పాల్గొన్నారు.

# విజయవాడ వార్త

## ఎండోమెంట్ కమీషనర్‌కు ఇంద్రకీలాద్రి దేవి శరన్నవరాత్రుల ఆహ్వానం

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 1, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానం దసరా మహోత్సవాల సందర్భంగా నిర్వహించే దేవీ శరన్నవరాత్రుల సందర్భముగా ఆలయము తరపున ఆలయ ఈవో కెఎస్ రామారావు ఎండోమెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కమ్ కమీషనర్ అయిన ఎస్ సత్యనారాయణను కలసి ఆలయ దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ఆహ్వాన పత్రికను అందించి మహోత్సవాలకు ఆహ్వానించారు.



ఎండోమెంట్ కమీషనర్ వారికి దేవస్థానం తరపున ఆహ్వాన పత్రిక అందిస్తున్న ఆలయ ఈవో కెఎస్ రామారావు, స్థానాచార్య, ప్రధాన ఆర్చకులు శ్రీనివాస శాస్త్రి

**రమ్యంగా విద్యుద్దీపాల కాంతులతో ఇంద్రకీలాద్రి :** దసరా మహోత్సవాల సందర్భంగా ఇంద్రకీలాద్రి మిరుమిట్లు కొలిపే విద్యుద్దీప కాంతులతో శోభిల్లుచున్నది. అలాగే శ్రీ స్వామి అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తులకు, విఐపిలు, వివిఐపిలకు ఏర్పాటు చేయబడిన క్యూలైన్లు పూర్తిచేయడం జరిగినది. అలాగే ఆలయానికి విచ్చేసిన ప్రముఖులు ప్రసంగించుటకు వేదికలు ఏర్పాటు చేయడం జరిగినది. వర్షాభావం వలన దెబ్బతిన్న ఘాట్‌రోడ్డు కూడా దసరా ఉత్సవాలకు సిద్ధమైన దని ఆలయ అధికారులు తెలిపారు.



## రికార్డు సృష్టించిన అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్

**విజయవాడ, అక్టోబర్ 1, ప్రభాత'వార్త' :** మొదటి 48 గంటల్లో రికార్డుస్థాయిలో 11 కోట్ల కస్టమర్ల సందర్శనలతో 80శాతం టైర్2 మరియు చిన్న పట్టణాలనుండి నమోదయ్యారని అమేజాన్ సంస్థ ప్రతినిథులు ప్రకటించారు. సగటు రోజువారీ కొనుగోలు కంటే 24 గంటల ప్రైం ఎర్లీ యాక్సెస్‌లో 8 ఎక్స్ ఎక్కువగా కొనుగోళ్లు చేశారన్నారు. 3లక్షలపైగా విలక్షణమైన వస్తువులను మరియు ఎన్నో ఉత్పత్తులను అదేరోజు లేదా మరుసటిరోజు డెలివరి చేశామన్నారు. మొదటి 48 గంటల్లో 1500 పైగా యూనిట్లను ప్రతినిముషం విక్రయించామని, 8వేలమంది విక్రేతలు రు.1లక్ష సేల్స్ ను అధిగమించారన్నారు.

## క్యూలైన్లో ఉన్న భక్తుల వద్దకే త్రాగునీటిని పంపిణీ చేయండి : కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 1,ప్రభాతవార్త:** త్రాగునీటి కోసం 25 ప్రాంతాలలో పాయింట్లు ఏర్పాటు చేసినప్పటికీ క్యూలైన్లో ఉన్న భక్తుల వద్దకే త్రాగునీటిని పంపిణీ చేయాలని అందుకవసరమైన చర్యలు తీసుకోవాలని, సిబ్బందిని పెంచి రెండు పాయింట్ల మధ్యలో ఉన్న భక్తులకు త్రాగునీటి లోపం లేకుండా వారి వద్దకే పంపిణీ చేయాలని,అమ్మవారం భక్తులకవసరమయ్యే మౌలిక సదుపాయాల్లో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. మంగళవారం ఉదయం కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూంలో జరిగిన శాఖాధిపతుల సమావేశంలో అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రులలో వచ్చే అమ్మవారి భక్తులకవసరమ్యే త్రాగునీటి సౌకర్యాలు తాత్కాలిక మరుగుదొడ్లు,క్లాక్ రూమ్స్ ఏర్పాట్లలో ఎటువంటి లోపం లేకుండా



చూసుకోవాలని, త్రాగునీటి కోసం 25 ప్రాంతాలలో ఏర్పాటు చేసినప్పటికి,త్రాగునీటి సౌకర్యాలను కేవలం ఆ పాయింట్లలోనే కాకుండా క్యూలైన్‌లో ఉన్న భక్తుల వద్దకు వెళ్ళి త్రాగునీటిని అందించే విధంగా, క్యూలైన్‌లో ఉన్న భక్తులకు ఎటువంటి అసౌక్యాలు కల్గకుండా చూసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. తాత్కాలిక మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రపరుస్తూ,మరుగుదొడ్ల నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణలో ఏర్పాటు చేసిన 31 ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్మికులతో అధికారులు పర్యవేక్షిస్తూ ఎక్కడ పారిశుద్ధ్య నిర్వహణలో లోపం లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అమ్మవారి భక్తుల కోసం నగరపాలక సంస్థ ఆరు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్లాక్ రూంలు,చెప్పుల స్టాండ్‌ను రథం సెంటర్,విఎంసి ప్రధాన కార్యాలయం ఎదురుగా సీతమ్మ వారి పాదాలు,కుమ్మరిపాలెం సెంటర్,పున్నమిఘాట్,పద్మావతి ఘాట్ వద్ద ఏర్పాట్లలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని కమీషనర్ పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ


**నందిగామ అక్టోబరు 1 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు అన్ని విధాల చేయూతనివ్వడమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్ లక్ష్యం అని నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో



భాగంగా నందిగామ మున్సిపాలిటీ పరిధిలోని 15,16 వార్డుల నందు పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే మంగళవారం చేపట్టారు. ఈ సందర్భ:గా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఒక్క పెన్షన్ దారుడికి వెయ్యి రూపాయల చొప్పున పెంచుతానని హామీ ఇచ్చి వాటిని అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కె దక్కిందన్నారు. ఈనాడు వృద్ధులకు వితంతువులకు అంగవైకల్యం వితంతువులు ఒంటరి మహిళలు గలవారికి ప్రతినెల 1 తారీకు నే పెన్షన్లను పంపిణీ చేసి వారి ముఖాల్లో చిరునవ్వును చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం జగ్గయ్యపేటలో రేపు ప్రజా దర్బార్ : ఎమ్మెల్యే రాజగోపాల్

జగ్గయ్యపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు జగ్గయ్యపేట నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈనెల 3వ



తేదీ ఉదయం గం.10లకు మండల కేంద్రమైన చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ తెలిపారు. మండల పరిధిలోని పౌరులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు. కాగా ఇటీవల జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ వెల్‌కైండ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తాళ్ళూరి గోపాలకృష్ణను మంగళవారం ఎంఎల్ఏ రాజగోపాల్‌తోపాటు ఆయన సోదరులు సాయిప్రసాద్, ధనుంజయ పరామర్శించారు. అందిస్తున్న వైద్యం గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. జగ్గయ్యపేట యానాదుల కాలనీలో, అనుమంచిపల్లిలో ఎన్‌టిఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమాలను రాజగోపాల్ ప్రారంభించారు. కౌన్సిలర్ సామినేని మనోహర్, అనుమంచిపల్లి గ్రామ టిడిపి నాయకులు యానాల గోపీచంద్, గద్దె రాజ్యలక్ష్మి ృ, గురుప్రసాదు సచివాలయాల సిబ్బంది ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆధునిక వస్త్రశ్రేణితో హైలైఫ్ ఎగ్జిబిషన్

**విజయవాడ, అక్టోబర్ 1, ప్రభాత'వార్త' :** ఆధునిక వస్త్రశ్రేణితో కూడిన పలు రకాల వెడ్డింగ్, జ్యువెలరి, బ్రైడల్ ఫ్యాషన్లతో కూడిన హైలైఫ్ ఎగ్జిబిషన్‌ను ప్రసిద్ధ మోడల్స్ విజయవాడ నోవాటెల్‌లో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హైలైఫ్ ఎగ్జిబిషన్స్



హైలైఫ్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న ప్రసిద్ధ యువ మోడల్స్

ఎండి అండ్ సిఇఒ పి డొమినిక్ మాట్లాడుతూ దేశంలోని అతిపెద్ద ఎగ్జిబిషన్‌ల సంస్థ హైలైఫ్ ఎగ్జిబిషన్ అక్టోబర్ 1, 2 తేదీల్లో నిర్వహిస్తున్నామని, ఫ్యాషన్ షాపింగ్, ఎక్స్‌క్లూజివ్ వెడ్డింగ్ షాపింగ్, బ్రైడల్ ఫ్యాషన్లు, జ్యువెలరి, ఫ్యాషన్, లైఫ్‌స్టైల్ ఉత్పత్తులందిస్తున్నామన్నారు.

## సెప్టెంబర్ 26 నుండి శాంసంగ్ ఫెస్టివ్‌సేల్‌గ్రాబ్‌ఫెస్ట్

**విజయవాడ, అక్టోబర్ 1, ప్రభాత'వార్త' :** సెప్టెంబర్ 26నుండి అతిపెద్ద ఫెస్టివ్‌సేల్ ఫ్యాబ్‌గ్రాబ్‌ను ప్రారంభించినట్లు శాంసంగ్ ఇండియా ప్రతినిథులు ప్రకటించారు. గెలాక్సీ స్మార్ట్‌ఫోన్లు, టాబ్లెట్స్, ల్యాప్‌టాప్‌లు, ఉపకరణాలు, స్మార్ట్‌టివిలు, డిజిటల్ ఉపకరణాలు, స్మార్ట్‌మానిటర్లు వంటి వాటిపై అధ్బుత డీల్స్, క్యాష్‌బ్యాక్ లను పొందడానికి శాంసంగ్‌డాట్‌కామ్, సామ్‌సంగ్ షాప్‌యాప్, శాంసంగ్ ఎక్స్‌క్యూజివ్‌స్టోర్ల ద్వారా అందిస్తున్నామని, ఎక్కువ కొనండి, ఎక్కువ ఆదాచేయండి నినాదంతో ఈఫెస్టివ్ ఆఫర్ వుంటుందన్నారు.

## జిల్లా సెలక్షన్ ఆటల పోటీలకు అర్హత సాధించిన మొగులూరు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు

**నందిగామ అక్టోబరు 1 ప్రభాతవార్త:** నందిగామ నియోజకవర్గంలో స్థాయిలో 68వ ఎస్ జి ఎఫ్ జరిగిన ఆటల పోటీలు స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నందు మంగళవారం నిర్వహించారు. ఆటల పోటీల నందు కంచికచర్ల మండల పరిదిలోని మొగులూరు జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాల సీనియర్ విభాగం విద్యార్థి కే ప్రేమ కుమార్ 1500 పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించడం జరిగినది. అదేవిధంగా సీనియర్ బాలికల విభాగ నీకి చెందిన కోకో ఆటలు నందు అయోష హర్చియానాజ్ అలాగే షటిల్ ఆటలు నందు జూనియర్ బాలుర విభాగంలో ఎండి రే



మాన్ ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి సెలక్షన్ ఆటల పోటీలకు అర్హత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తంగిరాల రాంబాబు పి ఈ టి మెహబాబూ లు మీడియాకు ఒక ప్రకటన ద్వారా మంగళవారం తెలియజేశారు. జిల్లా సెలక్షన్ ఆటల పోటీలకు సెలక్షన్ అయినా పలువురు విద్యార్థినీ విద్యార్థులను తల్లిదండ్రులతోపాటు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించడం జరిగినది.

## విద్యార్థులకు భోజనం ప్లేటులు పంపిణీ

**కంచికచర్ల అక్టోబరు 1 ప్రభాతవార్త:** కంచికచర్ల గ్రామ మాజీ సర్పంచ్ దేవిరెడ్డి శివరాధా కుమారి మనవడు జనసేన నాయకులు దేవిరెడ్డి శ్రీనివాసరావు శివకుమారి దంపతులు కుమారుడు దేవిరెడ్డి దత్త మనోజ్ పుట్టిన రోజు సందర్భ:గా కంచికచర్ల ప్రణితా కాలనీలోని మండల ప్రజా పరిషత్ పాఠశాల విద్యార్థులకు 100 భోజనం ప్లేటులు దేవిరెడ్డి శ్రీనివాసరావు శివకుమారి దంపతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు దత్తశ్రీ మనోకు పుట్టినరోజు శుభాకాంక్షలు అదేవిధంగా దాతలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు నాయిని సతీష్, జనసేన నాయకులు బండరుపల్లి సత్యనారాయణ తోట ఓంకార్, కంభంపాటి తిరుమలరావు, శానం శెట్టి బాలాజీ , కుసునూరి నరసింహారావు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.బబితా, జోహషభా, లక్ష్మి కుమారి, ప్రభు కిషోర్, ఒంటిపులి ప్రసాద్, బచ్చు వెంకటేశ్వరరావు, గద్దల మహేష్ కావాటి ఆదినారాయణ శాంత కుమారి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బయోఫ్యూయల్ సర్కిల్ బయో ఎనర్జీ సరఫరాకు రెట్టింపు పెట్టుబడులు

**విజయవాడ, అక్టోబర్ 1, ప్రభాత'వార్త' :** బయో ఎనర్జీ సరఫరా కోసం ప్రస్తుతమున్న 15 గిడ్డంగులను రెట్టింపు చేయడానికి రు.75కోట్లను పెట్టుబడి పెడుతున్న బయోఫ్యూయల్ సర్కిల్ సంస్థ ప్రతినిథులు ప్రకటించారు. గ్రామీణ బయోమాస్ వ్యాపారాలను ప్రోత్సహించడానికి కంపెనీ మొబైల్‌ప్లాట్‌పారం , జిపిఎస్, టెలిమాటిక్స్ ఆధారిత యాప్లను తీసుకొస్తున్నామన్నారు.

## అద్భుత ఆఫర్లతో అమేజాన్‌నుండి నవరాత్రి స్టోర్

**విజయవాడ, అక్టోబర్ 1, ప్రభాత'వార్త' :** దుస్తులు, ఎలక్ట్రానిక్స్, గాడ్జెట్‌లు, బహుమతుల సెలక్షన్ లపై ఉత్కంఠభరిత షాపింగ్ అనుభవాన్ని అమేజాన్ వారి నవరాత్రి స్టోర్ తో అందుకోవాలని సంస్థ ప్రతినిథులు ప్రకటించారు. సాంప్రదాయ దుస్తులు, అప్లయెన్సులు, గృహాలంకరణ, సౌందర్య ఉత్పత్తులు, ఇంకా మరెన్నో నిత్యావసర విస్తృత సెలక్షన్ల నుండి అక్టోబర్ 12 వరకు ఎంచుకునే సౌలభ్యం వుంటుందని, కాషియో, బాడీషాప్, రియల్‌మి, బోట్, సామ్‌సంగ్, అమేజాన్ ఈకోడాట్, లేజి, టాటా, కాడ్బర్, టైటన్, ఇంకా మరెన్నో బ్రాండ్లపై పండుగ షాపింగ్‌కోసం సరళతరంగా స్టోర్‌ను అమర్చామన్నారు.

## సఫోలా హానీకి పంకజ్ త్రిపాఠి తో టివిసి


**విజయవాడ, అక్టోబర్ 1, ప్రభాత'వార్త' :** నటుడు పంకజ్ త్రిపాఠితో రూపొందించిన తాజా టివిసిని ఆవిష్కరించినట్లు మారికో లిమిటెడ్ ఇండియా అండ్‌ఫుడ్స్ బిజినెస్ ఛీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ వైభవ్ భంచావత్ తెలిపారు. సుందర్‌బన్ ఫారెస్ట్‌హనీతో తయారైన సఫోలా హానీ సమీప దుకాణాల్లో కస్టమర్లకు సులభంగా లభిస్తుందన్నారు. ఒక మహిళా కస్టమర్ షాప్‌కు వచ్చి హానీ ని అడగగా ఆషాప్ మొత్తం అడవిలాగా తీగలతో మారిపోయి అసలైన తేనెనందించే యాడ్‌లో పంకజ్‌త్రిపాఠి వుంటారన్నారు.

## వినియోగంలో తడిచెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు

**ఎ కొండూరు, అక్టోబరు 1, ప్రభాతవార్త :** రాష్ట్ర పంచాయతీ రాజ్ కమీషనర్ ఆదేశాల మేరకు చెత్త నుండి సంపద కేంద్రంలో రాష్ట్ర డిసిఎం పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు వర్మి కంపోస్టు తయారు చేసే నిమిత్తం వానపాములను మంగళవారం ఎస్.డబ్ల్యు పిసి షెడ్‌లో ఎ కొండూరు మండలం చీమలపాడులో సర్పంచ్ మోర్ల లక్ష్మి సాంబశివరావు, సెక్రటరీ బి.గోపికృష్ణ జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం ఫీల్డ్ టెక్నికల్ కో ఆర్డినేటర్ రమేష్ పాల్గొని విడుదల చేశారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి నాటికి చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలని రాష్ట్ర డిసిఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మరలా వినియోగంలోకి తీసుకొచ్చినట్లు జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం ఫీల్ టెక్నికల్ కో ఆర్డినేటర్ రమేష్ తెలిపారు.



# పేదల అభ్యున్నతికి నిరంతరం పనిచేస్తున్న వ్యక్తి చంద్రబాబు : ఎమ్మెల్యే జీవీ



**బొల్లాపల్లి, అక్టోబర్1,ప్రభాతవార్త:** సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే సామాజిక పింఛన్లు రూ. 4వేలకు పెంచి ఇవ్వడం దేశంలో ఒక చారిత్రక ఘట్టం అని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని రేమిడిచర్ల గ్రామంలో జరిగిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జీ.వీ, మాజీ ఎమ్మెల్యే మక్కెనలు స్వయంగా పాల్గొన్నారు. లబ్ధిదారులకు నేరుగా ఇంటికి వెళ్లి పెంచిన పింఛన్లు అందజేశారు. వారితో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలు బాగోగులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల అభ్యున్నతికి నిరంతరం పని చేస్తుందన్నారు. వైకాపా పాలనలో సామాజిక పింఛనుదారులు, ప్రజలు దారుణంగా మోసపోయారన్నారు. జగన్ అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు తమ ప్రభుత్వం పింఛన్లు పెంచి పేదల జీవితాల్లో చంద్రన్న వెలుగులు నింపారన్నారు. పేదలకు అండగా ఉండే ప్రభుత్వం తమదన్నారు. సంక్షేమం-అభివృద్ధి రెండు కళ్ళుగా సీఎం చంద్రబాబు పాలన చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన, తెదేపా నాయకులు,జనసేన,బీజేపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం గర్వించదగిన తత్వవేత్త సచ్చిదానందమూర్తి

**-విశ్వహిందూ పరిషత్ నేషనల్ ప్రెసిడెంట్ వై.లక్ష్మీప్రసాద్ -అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**

**పొన్నూరు, నవంబరు 1,ప్రభాతవార్త:** ప్రపంచం గర్వించదగిన తత్వవేత్తగా ఆచార్య కొత్త సచ్చిదానందమూర్తి ఎనలేని ఖ్యాతి గడించారని మాజీ రాజ్యసభ సభ్యులు, విశ్వ హిందూ పరిషత్ నేషనల్ ప్రెసిడెంట్ వై.లక్ష్మీప్రసాద్ అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో వారం రోజులపాటు నిర్వహించిన ఆచార్య కొత్త సచ్చిదానందమూర్తి శత జయంతి ఉత్సవాలను మంగళవారం ఘనంగా ముగించారు. సచ్చిదానంద మూర్తి కుటుంబ సభ్యుల



ఆధ్వర్యంలో ఆయనపై ప్రత్యేకంగా రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ముఖ్య అతిథి వై.లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ తత్వశాస్త్రం, వేదాంత శాస్త్రం వేరువేరని చెప్పినది మూర్తిగారేనన్నారు. తన 14 ఏళ్ల రచనలు రచించిన మేధావిని కొనియాడారు. విద్యార్థులందరూ తెలుగు భాషను అమ్మ భాషగా నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా ప్రతి ఒక్క విద్యార్థి ఆధ్యాత్మికత, ధార్మికతను పెంపొందించుకోవాలన్నారు.

**చదువులో ఉన్న మర్మాన్ని గ్రహించిన ఘనత సచ్చిదానందే: అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**

చదువులో ఉన్న మర్మాన్ని గ్రహించారు కాబట్టే కొత్త సచ్చిదానందమూర్తి గొప్ప తత్వవేత్తగా ఎదిగారని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. సామాన్య వ్యవసాయ కుటుంబంలో జన్మించి స్వయం కృషితో ఉన్నత స్థానాలకు అధిరోహించారన్నారు.ప్రతి విద్యార్థి సచ్చిదానందమూర్తి ఆలోచనలు, ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మొదటగా సంస్కృతంలో విద్యను నేర్చుకోవడం ప్రారంభించి నప్పటికీ ఆ తర్వాత అనేక భాషల్లో ప్రావీణ్యం పొందడమనేది ఆయనకు మాత్రమే చెల్లిందన్నారు. ఆధునిక కాలంలో సర్వేపల్లి రాధాకృష్ణ, జిడ్డు కృష్ణమూర్తి గారితో సమానంగా పేరు ప్రఖ్యాతులు సాధించారన్నారు. తిరుపతి వెంకటేశ్వరయూని వర్సిటీ ప్రొఫెసర్ బి.సాంబశివ ప్రసాద్ మాట్లాడు తూ సచ్చిదానందమూర్తి తన జీవితమంతా చదవడం, వ్రాయడం,చెప్పడం, అధ్యయనం చేయడంలోనే ఉన్నారని తెలిపారు. ఆయన జీవిత కాలంలో 35కు పైగా పుస్తకాలను రచించారని తెలిపారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ మూర్తిగారి విస్తృత సేవల వల్లనే చాలా మంది పేద విద్యార్థులకు విద్య అందుబాటులోకి వచ్చిందని గుర్తు చేశారు. అంతేకాకుండా తనకంటూ ప్రత్యేక శైలిని అలవర్చుకోవడం వల్లనే ఆయనను తత్వశాస్త్రంలో ప్రత్యేకస్థానం లభించిందన్నారు. కార్యక్రమంలో వర్సిటీ వీసీ, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ సామాన్యులకు తత్వశాస్త్రాన్ని విపులంగా అర్థమయ్యేటట్లు వివరించడంలో ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. అనంతరం ముఖ్య అతిథులను, కొత్త సచ్చిదానందమూర్తి కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్త రమేష్, రావెల సాంబశివరావు, డాక్టర్ సి.వెంకటాచలం, డాక్టర్ పి.సుబ్బారావు, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో రైతన్నకు మంచిరోజులొచ్చాయి : ఎమ్మెల్యే జీవీ

**బొల్లాపల్లి, అక్టోబర్1,ప్రభాతవార్త:** వ్యవసాయ అభివృద్ధి,రైతుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబునాయుడు పని చేస్తున్నారని,రాష్ట్రంలోని రైతులకు కూటమి ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పేరూరుపాడు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జీ.వీ, మాజీ ఎమ్మెల్యే మక్కెనలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టె రైతు బాగుంటేనే దేశ సుభిక్షంగా ఉంటుందని, వ్యవసాయ రంగం అభివృద్ధి చేసి రైతుల ఆదాయం రెట్టింపు చేసేందుకు లాభసాటి విధానాలను ప్రభుత్వం రూపొందిస్తుందన్నారు. డ్రోన్ ద్వారా మిరప పంటకు మందు పిచికారి చేశారు. మక్కె న మాట్లాడుతూ వ్యవసాయాన్ని నమ్ముకొని బ్రతికే రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే రాష్ట్రంలో రైతులకు మ ంచి రోజులు వచ్చాయని చెప్పారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఎన్. శ్రీనివాసరావు, తెదేపా నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, తిప్పిశెట్టి వెంకటేశ్వర్లు, దాసరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# నూరుశాతం పింఛన్ల పంపిణీ లక్ష్యం

**-పంపిణీలో జిల్లాలో ప్రథమస్థానం పొన్నూరుదే - మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు**

**పొన్నూరు, నవంబరు 1,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న వివిధ రకాల సామాజిక పెన్షన్ల పంపిణీలో జిల్లాలోనే పొన్నూరు పట్టణం ప్రథమస్థానంలో నిలిచిందని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు చెప్పారు. వేకువ జామునుంచే పెన్షన్లను పంపిణీ చేసినట్లు చెప్పారు. సచివాలయ, ఇతర సిబ్బంది చాలా ఉత్సాహంగా పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారని, అందుకే 99శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేయడం జరిగిందన్నారు. పట్టణంలో 5864పెన్షన్ల పంపిణీ చేయాల్సి ఉండగా వివిధ కారణాల చేత 97పించన్లు మిగిలినట్లు చెప్పారు. మిగిలిన వాటిని పంపిణీ చేసేందుకు



రెండు, మూడు రోజులు గడువు ఉన్నందున వాటిని కూడా పంపిణీ చేసి నూరుశాతం పంపిణీ పూర్తిచేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. పెన్షన్లు తీసుకోవాల్సిన లబ్ధిదారులు ఇంటి వద్దే అందుబాటులో ఉన్నట్లయితే పెన్షన్లను పంపిణీ చేయడం సులభమవుతుందన్నారు. పెన్షన్ల పంపిణీలో చురుగ్గా పాల్గొన్న సిబ్బందికి కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు.

# కంభంపాడు, పమిడిపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది



**నూజెండ్ల,అక్టోబర్1,ప్రభాతవార్త:** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని కంభంపాడు, పమిడిపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. వ్యవసాయాధికారిణి సుగుణాబేగం ఆయా గ్రామాల్లో పంట పొలాలు పరిశీలించి రైతులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే కోస అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కోటయ్య, హిమబిందు, యార్డు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ సర్వేయర్‌గా శ్రీనివాసరాజు



**పొన్నూరు, నవంబరు 1,ప్రభాతవార్త:** పొన్నూరు పట్టణ సర్వేయర్‌గా చెన్నంరాజు శ్రీనివాసరాజు మంగళవారం ఉద్యోగ బాధ్యలు చేపట్టారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా పల్నాడు జిల్లా రాజుపాలెం సర్వేయర్‌గా చేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. గతంలో సుదీర్ఘకాలం గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ సర్వేయర్‌గా విధులు నిర్వహించారు. కార్పోరేషన్‌లో విధులు నిర్వహించిన సమయంలో ప్రజల నుంచి మన్ననలు అందుకున్నారు. అంకితభావంతో పనిచేసే అధికారిగా పేరు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ పట్టణంలోని భూములు, ఇళ్ళ స్థలాలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మునిసిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రజా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. సమస్యల పరిష్కారానికి నేరుగా సంప్రదించవచ్చని సూచించారు

# చెకుముకి పోటీలలో పల్లె విద్యార్థులు ప్రథమం

**దుర్గి, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** చెకుముకి మండలస్థాయి పోటీలలో ఓబులేశునిపల్లెకు చెందిన కోటాసైదయ్య జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. మండలస్థాయిలో జరిగిన పోటీలలో పాఠశాలకు చెందిన డి.భవ్యశ్రీ, సిహెచ్. నవ్య, జి.భూపతి నాగమల్లీశ్వరిలు ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రథమ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.శ్రీనివాసరావు,



ఉపాధ్యాయులు వెంకటప్పారావు, టి.కనకరాజు, జి.వెంకటాచారి, విద్యార్థుల తల్లిదండ్రులు గుమ్మతి శ్రీనివాసరెడ్డి, కొండలరావు, సిహెచ్.శ్రీనివాసరావులు అభినందించారు.


# సాఫ్ట్‌బాల్ గేమ్‌కు సెయింట్ థామస్ విద్యార్థి ఎంపిక



**పొన్నూరు, నవంబరు 1,ప్రభాతవార్త:** పట్టణంలోని సెయింట్ థామస్ కేరళ ఇంగ్లీషు మీడియం పాఠశాలకు చెందిన లాం వివేక్‌రాజ్ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ సాఫ్ట్‌బాల్ గేమ్‌కు ఎంపికయినట్లు ప్రిన్సిపాల్ రోజ్ థామస్ తెలిపారు. ఈ నెల 25వ తేదీన పిట్టలవానిపాలెం డాక్టర్ డిఎస్ రాజు జూనియర్ కళాశాలలో జరిగిన అండర్-19స్కూల్ గేమ్స్ బాలబాలికల విభాగంలో జరిగిన సాఫ్ట్‌బాల్ గేమ్‌లో జిల్లాస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభను కనపరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ చెప్పారు. విద్యార్థిని, విద్యార్థికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు అర్జున్‌రావును సత్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పిడి థామస్,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.

# స్టీల్‌ప్లాంట్ ఉద్యోగుల తొలగింపుపై కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలి

**-కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా**



**పొన్నూరు, నవంబరు 1,ప్రభాతవార్త:** విశాఖపట్టణం స్టీల్ ప్లాంట్‌లో ఒక్కసారిగా నాలుగువేల మంది ఉద్యోగులను తొలగించడం దుర్మార్గమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కారవీంద్రనాథ్ అన్నారు. ఈ విషయంపై కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిన్న ఒక్కరోజే వైజాగ్ స్టీల్ ప్లాంట్లో కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వపు ద్వంద్వ వైఖరిని ఖండించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కంటూ పోరాడి సాధించుకున్న వైజాగ్ స్టీల్ ప్లాంట్‌తో రాష్ట్ర ప్రజలకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. తెలుగు వారి ఆత్మ గౌరవానికి ప్రతీకైన స్టీల్ ప్లాంట్ ఆంధ్రుల ఉక్కు సంకల్పానికి ప్రతిబింబం అన్నారు. చారిత్రక నేపథ్యం ఉన్న స్టీల్‌ప్లాంట్ కేంద్ర ప్రభుత్వపు దుర్మార్గానికి బలైపోతుంద న్నారు. వనరులు సమ కూర్చకుండా నష్టాలు చూపి స్టీల్ ప్లాంట్‌ను అదానీకి కారుచౌకగా కట్టబెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. ఇది ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు గొడ్డలి పెట్టన్నారు. ఎన్నికలకు ముందు ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకమంటూ బీరాలు పలికిన కూటమి నాయకులు నాలుగువేల మంది ఉద్యోగులను విధుల నుంచి తొలగించినా స్పందించకపోవడం సిగ్గుమాలిననతమన్నారు. ఇప్పటికే విభజన హామీల అమలు, ఉమ్మడి ఆస్తుల పంపకం, లోటు బడ్జెట్ భర్తీలపై నరేంద్రమోడి చేసిన ఉత్తుత్తి హామీలను నమ్మి ఘోరంగా మోసపోయామని, ఇప్పుడు వేలాదిమంది ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్న స్టీల్ ప్లాంట్ ప్రైవేటికరణ వేగవంతం చేసినా బిజెపిని నిలదీయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం అదే మౌన రాగాన్ని ఆలపించడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ ఉద్యోగుల తొలగింపుపై తమ వైఖరిని వెల్లడించాలని జక్కా డిమాండ్ చేశారు.

# వార్త ప్రభావం

**పొన్నూరు, నవంబరు 1,ప్రభాతవార్త:** పట్టణంలోని ఇటికంపాడు రోడ్డు, తుకారాం రైస్ మిల్లు, ఉర్దూ స్కూల్ సమీపంలో సిమ్మెంట్ రోడ్డుపై రంధ్రం పడి ప్రమాద భరితంగా మారింది.



దీంతో ఈ రోడ్డుపై నడిచేవారు, ద్విచక్రవాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని ప్రభాతవార్త గత నెల 23వ తేదీన రంధ్రాన్ని పూడ్చండి సారూ....!!అనే శీర్షికన కథనాన్ని ప్రచురించింది. దీంతో మునిసిపల్ అధికారులు స్పందించి రంధ్రం పడిన కల్వర్టు స్థానంలో ప్రత్యేకంగా స్లాబ్ వేసి యధావిధిగా వినియోగంలోకి తెచ్చారు. దీంతో ఆ ప్రాంత ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన వార్త యాజమాన్యానికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# దుర్గిలో కూటమి నాయకుల దీక్ష



**దుర్గి, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** దుర్గిలో కూటమి పార్టీ ఆధ్వర్యంలో తిరుపతి లడ్డు నాణ్యతపై జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ తలపెట్టిన ప్రాయశ్చిత దీక్షకు మద్ధతుగా మంగళవారం స్థానిక వేణుగోపాలసా ్వమి దేవాలయంలో దీపారాధన నిర్వహించారు. తిరుపతి లడ్డులో జరిగిన కల్తీకి సనాతన ధర్మాన్ని కాపాడేందుకు 11 రోజులు పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత దీక్షకు మద్ధతుగా కూటమి నాయకులు దేవాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు రుద్రాల రవి, వెలిదండి శ్రీనివాసరావు, కటకం భవన్నారాయణ, కటకం రామారావు, సూరె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీని పర్యవేక్షించిన స్పెషల్ ఆఫీసర్



**దుర్గి, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** దుర్గి మండలంలో మంగళవారం చేపట్టిన సామాజిక పింఛన్ల పంపిణీని మండల స్పెషల్ ఆఫీసర్ వి.సిహెచ్. రామాంజ నేయులు పరిశీలించారు. ఎంపిడిఒ గుప్తా, ఎంపిపి, ఏచూరి సునీతాసాయిశంకర్‌లతో కలసి దుర్గి, అడిగొప్పల, ధర్మవరం, ముటుకూరు గ్రామాలను సందర్శించి పింఛన్ల పంపిణీని పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి హాఫీజుద్దీన్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పత్తిలో పచ్చదోమ, తామర పురుగు గుర్తింపు

**యడ్లపాడు, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** ప్రస్తుతం ప్రత్తి పొలాలలో పచ్చదోమ, తామర పురుగులను గమనించటం జరిగిందని ఎడిఎ మస్తానమ్మ తెలిపారు. మండల పరిధిలోని లింగారావుపాలెం, సొలస గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా అయా గ్రామాలలో ప్రత్తిపొలాలను పరిశీలించి స్ధానిక రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె



మాట్లాడుతూ పురుగుల నివారణకు వేపకషాయం, లేద వేప నూనే 5ఎమ్ఎల్ లీటర్ నీటికి దీనితోపాటుగా ఫ్లోనికామైడ్ 0.3గ్రాములు లీటరు నీటికి ప్రిప్రోనిల్ 2ఎమ్ఎల్ లీటరు నీటికి సల్ఫోక్సాఫ్లోర్ 1గ్రాము లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. పూత కాపు దశలో ఉన్న ప్రత్తిపైరుకు గులాబిరంగు పురుగు ఆశించే అవకాశం ఉన్నందున లింగాకర్షక బుట్టలు ఎకరాకు 5నుండి10పెట్టవల్సిందిగా తెలిపారు. వీటితోపాటుగా వేపకషాయం, వేపనూనె పిచికారి చేయాలన్నారు. క్షేత్రస్ధాయిలో వేపగింజల కషాయం తయారి విధానం జెడ్‌బిఎన్ఎఫ్ రైతు ద్వారా డెమో ఇవ్వటం జరిగింది. మార్కెట్ యార్డు నుండి విచ్చేసిన ప్రసాద్ రైతు బందం మరియు ప్రత్తి మద్దతు ధరల గురించి వివరించారు. తదుపరి సొలస పశువైద్యుడు రోసర్ బెన్నీ పశువులకు వేయవల్సిన టీకాల గురించి, కిసాన్ క్రెడిట్ కార్డులగురించి వివరించారు. కార్యక్రమంలో సొలస, లింగారావుపాలెం రైతులు, అర్ఎస్‌కె స్టాఫ్, అయా గ్రామాల విఅర్‌వోలు పాల్గొన్నారు.

# అవమానాల నుంచి పుట్టిన గళమే జాషువా

**గుంటూరు విద్య,అక్టోబర్ 1,ప్రభాతవార్త :** అవమానాల నుంచి పుట్టిన గళమే జాషువా అని స ్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ అన్నారు.సిటీ కార్యాలయంలో జాషువా జయంతి కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఏసుబాబు మాదిగ మాట్లాడుతూ ఎన్నో అవమానాలను అవహేళలను దిగమింగుకొని తన గళాన్ని కవితల రూపంలో ప్రపంచానికి చాటిచెప్పిన వ్యక్తి గుర్రం జాషువా అని పేర్కొన్నారు.జాషువా సమాధిని కూడా గౌరవించట్లేదన్నారు.ఆయన ఒక సామాజిక ఉద ్యమకారుడని,బడుగు బలహీనవర్గాలకు ఊతమిచ్చారని,అలాంటి వ్యక్తికి ఆయన సమాధికి గౌరవం లభించటంలేదని ఆవేదన వ్యక్తంచేశారు.రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి జాషువా సమాధిని స్మారక స్థూపంగా వేదికగా మార్చాలని ఏసుబాబు మాదిగ కోరారు.పార్టీ సిటీ అధ్యక్షుడు సుబ్బయ్య,ఉమ్మడి గుంటూరు జిల్లా పార్టీ ఇన్‌చార్జీ మక్కెన ప్రభాకర్,అబ్రహాం,షేక్‌సుభాని,పాల్గొన్నారు.

# ఏఎంరెడ్డి విద్యాసంస్థల్లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**నరసరావుపేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త :** ఏఎంరెడ్డి విద్యాసంస్థలలో మంగళవారం గాంధీజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏఎంరెడ్డి స్మారక విద్యాసంస్థల్లో జరిగిన వేడుకలలో ముఖ్యఅతిథిగా కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసాలు, పాటల పోటీలను నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి సెక్రటరీ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. ప్రపంచ దేశాలలో భారతదేశానికి మహాత్మాగాంధీ ఎంతో పేరు తెచ్చారన్నారు. దేశంలో ఉన్న ప్రజలకు స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు గాంధీ మహాత్ముడు అహింసా అనే ఆయుధంతో స్వాతంత్ర్యాన్ని సంపాదించి పెట్టారన్నారు. ఆధునిక సమాజాన్ని తయారు చేసేందుకు గాంధీజీ చూపిన మార్గం అద్భుతమైందన్నారు. మహాత్మాగాంధీ వంటి నేతలు ఇండియాలో జన్మించడం ప్రతి భారతీయునికి గర్వకారణం అన్నారు. అనంతరం విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులను కళాశాల సెక్రటరీ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి అభినందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ భార్గవభూషణ్‌రావు, మల్లికార్జునరావు, కృష్ణారెడ్డి, డాక్టర్ లక్ష్మిసురేఖ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కొండవీడు ఇ.యన్.టి.హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**నరసరావుపేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త :** కొండవీడు ఇ.యన్.టి.హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బుధవారం ఏర్పాటు చేస్తున్నట్లు హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం తెలియజేశారు. అక్టోబర్ 2వతేదీ బుధవారం గాంధీజయంతిని పురస్కరించుకొని ఉచిత మెగా వైద్య శిబిరం జరుగుతుందన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచితంగా ఓపి చూడటం జరుగుతుందన్నారు. చెవి, ముక్కు, గొంతు వ్యాధులకు సంబంధించి పరీక్షలు చేస్తార న్నారు. రక్త పరీక్షలతో పాటు ఇతర పరీక్షలలోనూ రాయితీ ఉంటుందన్నారు. అదే విధంగా చెవిటి మిషన్‌లకు సంబంధించి



వైద్య శిబిరంలో పాల్గొన్నవారికి 30 శాతం రాయితీ ఇస్తామన్నారు. తలతిరుగుడు పరీక్షకు సంబంధించి 20 శాతం రాయితీ ఉంటుందన్నారు. వైద్య శిబిరంలో మందులను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. లాటరీ పద్ధతిలో తెల్లకార్డు ఉన్నా లేకున్నా ఉచితంగా 10 మందికి ఆపరేషన్‌లను ఉచితంగా చేస్తామన్నారు. అదే విధంగా గత 24 సంవత్సరాల నుండి ఉచిత వైద్య శిబిరాలను జాతీయ పర్వదినాలలో నిర్వహిస్తున్నట్లు డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీవర్షిణి, సిఈవో మస్తాన్‌రెడ్డి, మేనేజర్ మహేష్, అశోక్, ఫార్మసిస్ట్ స్వామి, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వృద్ధాప్యాన్ని జయించవచ్చు

**గుంటూరు కల్చరల్,అక్టోబర్ 1,ప్రభాతవార్త :** వృదా ్ధప్యంలో శారీరకంగా,మానసికంగా కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ వృద్ధాప్యం గురించి అవగాహన ఉన్నట్లయితే ఆబాధలను,వ్యధలను అధిగమించవచ్చని వృద్ధాప్యాన్ని జయించవచ్చని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన వరల్డ్‌సీనియర్ సిటిజన్స్ డే వేడుకల్లో ప్రముఖ మధుమేహ వ్యాది నిపుణులు డాక్టర్ వి.వి.రామ్‌కుమార్ అన్నారు.అవగాహన సంస్థ కార్యాలయంలో ఉత్సాహపూరిత వాతావరణంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం జరిగింది.కార్యక్రమానికి ఆరోగ్య విషయాల విశ్లేషకులు వి.వి.రావ్ అధ్యక్షత వహించారు.కార్యక్రమంలో డాక్టర్ వి.వి.రామ్‌కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి చెందిన ఆధునిక వైద్య విజ్ఞానం ఫలితాలను అందిపుచ్చుకుని జీవనశైలిని చక్కగా తీర్చిదిద్దుకున్నట్లయితే వృదా ్ధప్యం కూడా ఆయుధంగా ఆనందంగా ఉండవచ్చన్నారు.దర్శకులు,సినీరంగ విశ్లేషకులు కె.జయకుమార్,విద్యావేత్త ఆర్.రాము మాట్లాడుతూ పౌష్టికాహారం శారీరక వ్యాయామం,తగిన విటమిన్లు,ఖనిజ లవణాలు తీసుకోవడం,మానసిక ఒత ్తిడిని అధిగమించడం,ధూమపానం మధ్యపానానికి దూరంగా ఉంటే వృద్ధాప్యంలో కూడా ఆనందంగా ఉండవచ్చన్నారు.కార్యక్రమంలో మెజీషియన్ ఆర్.ఎల్.ప్రసాద్, విశ్లేషకులు పాములరెడ్డి,ఆర్.వి.సింగరయ్య తదితరులు వృద్ధుల సమస్యలపై మాట్లాడారు.

# ఈశ్వర్ విద్యార్థులకు విదేశీ విద్యపై అవగాహన

**నరసరావుపేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు విదేశీ విద్యపై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో లియో గ్లోబల్ ఓవర్‌సిస్ సహకారంతో ఫైనల్‌ఇయర్ విద్యార్థులకు ఈ కార్యక్రమం జరిగిందని కళాశాల కార్యదర్శి షేక్.కరీమ్, డైరెక్టర్ షరీఫ్‌లు తెలియజేశారు. ఫైనల్‌ఇయర్ విద్యార్థులు ఆశయాలకు అనుగుణంగా ఉన్నతస్థానాలకు చేరుకునేందుకు లండన్, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీ, ఐర్‌ల్యాండ్, యూరప్, దుబాయ్ తదితర దేశాలలో విదేశీ విద్య అభ్యసించేందుకు ఉన్నత అవకాశాలను తెలియజేశారు. వీసా, అడ్మిషన్ల ప్రక్రియ, అక్కడ ఉన్న ఆదాయవనరుల వివరాలను విద్యార్థులకు తెలిపారు. టోఫెల్, జిఆర్ఇ, జిమ్యాట్ తదితర ప్రవేశ పరీక్షల ద్వారా విదేశాలలో అడ్మిషన్లు పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కె.ప్రసన్నలక్ష్మి, అభయ్, ఎం.హరికృష్ణ, దీప్తి, శ్రీనివాస్, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నాగమల్లేశ్వరరావు, డైరెక్టర్ షేక్.నజీమా తదితరులు పాల్గొన్నారు.

# నేడు అవగాహనలో గాంధీ జయంతి

**గుంటూరు కల్చరల్,అక్టోబర్ 1,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి అక్టో ్బర్ 2న ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించబడుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ఇప్పటికీ గాంధీయిజం ప్రాదాన్యత కలిగి ఉందా అన్న అంశంపై జరిగే కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు,విశాలాం ధ్ర మాజీ జనరల్ మేనేజర్ గూడవల్లి నాగేశ్వరరావులు ప్రధానవక్తలుగా పాల్గొ ్గంటారన్నారు.గాంధీ జయంతి,మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి సందర్భంగా జరిగే కార్యక్రమంలో దేశభక్తి గీతాలాపన ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఆసక్తిగలవారందరూ హాజరు కావాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

MN 7 PAGE-GNTv:MN 7 PAGE-GNTv 01/01/01 8:54 AM Page 1



# తెల్లవారకముందే ఇంటింటికి పింఛన్లు : ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త : తెల్లవారకముందే ఇంటింటికి పెన్షన్‌లను అందిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మంగళవారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని పట్టణంలోని పలు వార్డుల్లో, నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అధికారులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే అరవింద్‌బాబు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం లబ్దిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం పేద ప్రజలను, పెన్షన్‌దారులను ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేశారన్నారు. మీడియాలో ఉత్తుత్తి ప్రచారాలను చేసి ఆర్భాటం చేశారన్నారు. క్షేత్రస్థాయిలో నిజమైన పేదలకు సంక్షేమ పథకాలు అందలేదన్నారు. ఎన్నికల్లో ప్రజలు తమ ఆగ్రహాన్ని ఓట్ల రూపంలో చూపించారన్నారు. హామీ ఇచ్చిన మేరకు అన్ని పథకాలను ప్రజలకు ఇచ్చేందుకు ప్రభుత్వం త్రికరణశుద్ధిగా పని



చేస్తుందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురౌతున్నప్పటికీ 1వతేదీనే లబ్దిదారులకు పెన్షన్ అందించాలనే ధ్యేయంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు అన్నిశాఖల అధికారులు తెల్లవారకముందే తలుపులు కొట్టి పింఛన్ అందజేయడం జరిగిందన్నారు. ఎక్కడా అవినీతికి స్థానం లేకుండా నేరుగా లబ్దిదారుల చెంతకు వెళ్ళడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం పెన్షన్ల పంపిణీలో ఎంతో నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. పంపిణీలో లబ్దిదారుల నుండి డబ్బులు వసూలు చేసేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌లతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త పెన్షన్లను మంజూరు చేసేందుకు సిఎం నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వాసిరెడ్డి రవి, ఆయా వార్డుల ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.

## పట్టణంలో పలు ప్రాంతాలలో పర్యటించిన మునిసిపల్ చైర్మన్,కమీషనర్

**చిలకలూరిపేట,అక్టోబర్1,ప్రభాతవార్త:** మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు పట్టణంలో పలు ప్రాంతాలలో, మటన్ మార్కెట్‌లను మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబులు పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మటన్‌మార్కెట్, చేపలమార్కెట్ వ్యాపారస్థులతో మాట్లాడుతూ విక్రయించదలచిన మాంసాహారాలను తప్పనిసరిగా ఈగలు వాలకుండా కవర్లలో ఉంచి వినియోగదారులకు విక్రయించాలని ఆదేశించారు. త్వరలో నూతన చేపల మార్కెట్ నిర్మాణం కోసం శాసనసభ్యులు తమను పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోవాలని సూచించినట్లు ఈ



సందర్భంగా వారు తెలిపారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని మానుకొండవారిపాలెంలో శిధిలావస్థకు చేరిన మంచినీటి వాటర్ ట్యాంక్‌ను చైర్మన్, కమీషనర్ పరిశీలించారు. అదేవిధంగా ఆ గ్రామంలో ఉన్న రైతుభరోసా కేంద్రం గదులను కూడా వారు పరిశీలించారు. పట్టణంలో వీధికుక్కలు బెడదపై చర్యలలో భాగంగా కుక్కలు సంతాన వృద్ది చెందకుండా వాటికి ఆపరేషన్లు చేయించి 2రోజులు అబ్జర్వేషన్ కోసం మానుకొండవారిపాలెం గ్రామంలో ఉన్న ఆర్‌బిసి కేంద్రాన్ని పరిశీలించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, ఎఈ శ్రీనివాస్, పారిశుధ్య అధికారి రమణరావు, గ్రామ టిడిపి నాయకులు వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవోను కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట, అక్టోబర్ 1 (ప్రభాతవార్త) :** నరసరావుపేట నూతన ఆర్డీవో మధులతను మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. నరసరావుపేట రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్‌గా డిప్యూటీ కలెక్టర్ కె.మధులత రావడం సంతోషమని ఆనందం తెలియజేశారు. నరసరావుపేట డివిజన్‌కు ఉమ్మడి గుంటూరు జిల్లాతో పాటు రాష్ట్రంలోనూ ప్రత్యేక స్థానం ఉందన్నారు. పల్నాడు జిల్లాలో రెవిన్యూశాఖకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలన్నారు. ఏళ్ళ తరబడి భూ



సమస్యలతో పాటు ఇతర సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఆర్డీవోగా నిష్పక్షపాతంగా ఉండాలన్నారు. చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటివారైనా క్షమించవద్దన్నారు. సిఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అధికారులు తీసుకునే చట్టపరమైన, న్యాయమైన చర్యలకు పూర్తి అండగా ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. తొలుత ఆర్డీవోను ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు సత్కరించారు.

## వేంకటేశ్వరస్వామి ఆలయంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పూజలు

**నరసరావుపేట, అక్టోబర్ 1 (ప్రభాతవార్త) :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కోటప్పకొండరోడ్డులోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానీ, పట్టణ అధ్యక్షులు జి.వి.ఎస్.ప్రసాద్, నాయకులు ఎం.రామారావు, అధికార ప్రతినిధి షేక్.ఆదూర్, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, అళ్ళ శ్రీనివాసరావు, ఏడుకొండలు, అప్పల సాంబశివరావు, వనపర్తి విష్ణు, చిన్న వెంకటేశ్వరరావు, నాగార్జున కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానీ మాట్లాడుతూ తిరుమల తిరుపతి వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన అపవిత్రతను రూపుమాపేందుకు ఈ కార్యక్రమాన్ని



చేపట్టామన్నారు. డిప్యూటీ సిఎం, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు ప్రాయశ్చిత్త దీక్షను నిర్వహించడం జరిగిందన్నారు. వైకాపా పాలనలో దేవుళ్ళను సైతం అపవిత్రం చేశారన్నారు. దేవాలయాలలో అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలను వైకాపా దెబ్బతీసిందని సయ్యద్ జిలానీ విమర్శించారు.

## సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్ సైన్స్‌లో వార్షికోత్సవ వేడుకలు

**నరసరావుపేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త :** సిద్దార్ధ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్ సైన్సెస్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు, స్నాతకోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఫార్మసీ రంగంలో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని విద్యాసంస్థకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఫార్మసీ రంగానికి ఎంతో డిమాండ్ ఉందన్నారు. ఎప్పటికీ ఫార్మసీరంగం తిరుగులేనిదని తెలిపారు. ఫార్మసీ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు రాష్ట్రంలోనూ, భారతదేశంలోనూ, విదేశాలలో సైతం ఉపాధి అవకాశాలు ఎదురు వస్తాయన్నారు. సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మా సూటికల్ సైన్సెస్ కళాశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నట్లు తెలియజేశారు. స్నాతకోత్సవం సందర్భంగా బిఫార్మసీ, ఫార్మా-డి కోర్సు పూర్తి చేసినవారికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు డిగ్రీ పట్టాలను అందజేశారు. అదే విధంగా 2023-2024 ఏడాదికి బిఫార్మసీ, ఫార్మా-డి కోర్సులలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు, వివిధ ఆటల పోటీలలో



విజేతలైన వారికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మన్నె దివ్య, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చెన్నుపాటి సత్యనారాయణ, డైరెక్టర్ చెన్నుపాటి పవన్, న్యాయవాది చెన్నుపాటి నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎస్ కేశవ ప్రసాదరావు, టిడిపి సీనియర్ నాయకులు వాసిరెడ్డి రవి పాల్గొన్నారు.

## రాష్ట్ర బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు పసుమర్రు హైస్కూల్ విద్యార్థుల ఎంపిక

**చిలకలూరిపేట, రూరల్, అక్టోబర్1, ప్రభాతవార్త:** సత్తెనపల్లి మండలం గుడిపూడి హైస్కూల్‌లో



సెప్టెంబర్ 30వతేదిన జరిగిన ఎస్‌జిఎఫ్ఐ అండర్ 19 విభాగంలో మండలంలోని పసుమర్రు హైస్కూల్‌కు చెందిన విద్యార్దులు బాల్ బ్యాడ్మింటన్ జిల్లాస్థాయి పోటీలలో పాల్గొని విశేష ప్రతిభను కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో బాలుర విభాగంలో షేక్ రషీద్, బాలికల విభాగంలో షేక్ షుమ, షేక్ రేష్మాలు ఎంపికయ్యారు. వీరు త్వరలో పశ్చిమ గోదావరిజిల్లా వేదగిరిలోజరిగే రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో గుంటూరు జిల్లా జట్టు తరుపున ఆడనున్నారు. కాగా వీరిని పాఠశాలలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఖాదర్ మస్తాన్, ప్రధానోపాధ్యాయులు వై హనుమంతురావు, మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ కె సుదర్శనం, వైస్ చైర్మన్ గౌసియా, గద్దె హరిబాబు, గ్రామస్థులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో ఈతరం హైస్కూల్ విద్యార్థులకు ప్రధమ బహుమతి

**నాదెండ్ల, అక్టోబర్1, ప్రభాతవార్త:** జెవివి ఆధ్వర్యంలో మండలపరిధిలో ఉన్న 16 పాఠశాలలోని విద్యార్దులకు చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో మండలంలోని సాతులూరు గ్రామంలో ఉన్న ఈతరం హైస్కూల్‌కు చెందిన విద్యార్దులు షేక్ సుహానా, సిహెచ్ లోహిత, భువనలు ప్రధమ బహుమతులు గెలుచుకున్నారు. కాగా మంగళవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక



సమావేశంలో పాఠశాల డైరక్టర్ బండారుపల్లి సత్యనారాయణ, బాబు, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

## వృద్ధుల అనుభవాలు నేటి తరానికి ఆదర్శం : సబ్ కలెక్టర్ సంజనా సింహ

**తెనాలి, అక్టోబరు 1 (ప్రభాతవార్త) :** వృద్ధులను బాధ్యతా ఆదరిస్తూ వారి అనుభవాలను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని సబ్ కలెక్టర్ సంజనా సింహ శతాధిక వత్సరాల వృద్ధుడు రావులపల్లి రాజారావును సత్కరించారు. స్థానిక కవిరాజా పార్కులో గల సీనియర్ సిటిజన్స్ సమావేశపు హాల్లో మంగళవారం సీనియర్ సిటిజన్స్ నిర్వహించిన ప్రపంచ వృద్ధుల దినోత్సవ కార్యక్రమానికి సంస్థ అధ్యక్షులు మువ్వా సత్యనారాయణ అధ్యక్షత వహించగా, సబ్ కలెక్టర్ సంజన సింహా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కుటుంబ విలువలు సేవధ్యంలో వృద్ధుల పాత్ర కీలకమన్నారు. వారి పట్ల ప్రేమాభిమానాలతో వ్యవహరించాలన్నారు. తమ కుటుంబంలో తాత, నానమ్మల సాంగత్యంలో నేర్చుకున్న విషయాలే ఈ రోజున తనను ఈ స్థాయిలో నిలబెట్టాయని అన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న మండలి తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు సమాజానికి ఆదర్శమని అన్నారు. తమ శాఖపరంగా సీనియర్ సిటిజన్స్ సమస్యలకు తగు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం 104సంవత్సరాల రావులపల్లి రామారావును సబ్ కలెక్టర్ సంజన సింహా చేతుల మీదుగా సత్కరించారు. 20మంది వృద్ధులను సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఇదే క్రమంలో సీనియర్ సిటిజన్స్ సంస్థ ద్వారా సిఎం సహాయ నిధికి రూ.50వేలు చెక్కును, సంస్థ సభ్యులు సబ్ కలెక్టర్ సంజన సింహాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ కార్యవర్గం సభ్యులు, సంస్థ వ్యవస్థాపకులు రాజేంద్రప్రసాద్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్‌లు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

### -మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్


**తెనాలి, అక్టోబరు 1 (ప్రభాతవార్త) :** ల్యాబ్ టెక్నీషియన్‌లు రక్తపూతల నమూనా సేకరణలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించే విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మలేరియా విభాగం సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ సూచించారు. స్థానిక కొత్తపేటలోని మలేరియా విభాగం కార్యాలయంలో ల్యాబ్



టెక్నీషియన్‌లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమాకాంత్ టెక్నీషియన్‌లకు తమ విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి అందెబాల చంద్రమౌళి, సూపర్‌వైజర్ బండారు మల్లేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్స్ షేక్ నవీద్, రషీద్, ల్యాబ్ టెక్నిషియన్ కమలాకర్ గుప్త, ధనలక్ష్మీ, శివకృష్ణ, రాఘవరెడ్డి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల అనుభవం యువతకు ఆదర్శం : యోగి రమణయ్య


**తెనాలి, అక్టోబరు 1 (ప్రభాతవార్త) :** వృద్ధుల జీవితకాలపు అనుభవాలు యువతకు ఆదర్శమని శ్రీ వెంకటేశ్వర యోగా సేవా కేంద్రం తెనాలి శాఖ కన్వీనర్ ఎమ్.రమణయ్య అన్నారు. ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక నాజరుపేటలోని మన ఇల్లు వృద్ధాశ్రమంలో యోగా సభ్యుల ఆధ్వర్యంలో వృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆశ్రమం వృద్ధులను ఘనంగా సత్కరించి వారి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఇంట్లో వృద్ధులు భారమనే విధానం కాకుండా వృద్ధులు ఇంటికి భాగ్యం అనే భావ నేటితరం పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో చుక్కా భాను, తన్నీరు శివశంకర్ తదితర ఆశ్రమం వృద్ధులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ఎంహెచ్ స్కూల్‌లో స్వచ్ఛత హీ సేవా

**తెనాలి, అక్టోబరు 1 (ప్రభాతవార్త) :** మహాత్మగాంధీ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛత సేవ కార్యక్రమాలను పట్టణంలోని ఎన్ఎస్ఎస్ఎంహెచ్ స్కూల్ నందు గత పది రోజుల నుండి స్వచ్ఛత సేవా కార్యక్రమాలను స్కూల్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు ప్రసూనదేవి ఆధ్వర్యంలో చిత్రలేఖన ఉపాధ్యాయులు బెల్లంకొండ వెంకట్ ఘనంగా నిర్వహించారు. స్వచ్ఛత కార్యక్రమాలపై విద్యార్దులకు




అవగాహన కల్పిస్తూ గాంధీ జయంతిని పురస్కరించుకుని విద్యార్దులతో స్వచ్ఛత సేవ కళాకృతిని నిర్వహించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, విద్యార్థినీ, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లిపరలో 3నుండి దసరా ఉత్సవాలు

**కొల్లిపర, అక్టోబరు 1 ప్రభాతవార్త:** దసరా ఉత్సవాలు గురువారం నుండి కన్నుల పండువగా ప్రారంభం కాబోతున్నాయి..ఇప్పటికే విద్యుత్ ధీపాలతో మండలంలోని శివాలయాలు అన్ని





సుందరంగా తీర్చి దిద్దారు.మండల కేంద్రం కొల్లిపరలో శ్రీగంగా పార్వతీ సమేత శ్రీముక్త్వేశ్వరస్వామి స్వామి ఆలయంలో తొలిరోజు 3 వ తేదీన శ్రీబాలత్రిపుర సుందరిదేవిగా,4 వ తేదీ గాయత్రీదేవి 5 న శ్రీఅన్నపూర్ణాదేవిగా,6 న శ్రీలలితా త్రిపుర సుందరిదేవిగా,7 న శ్రీమహా చండీదేవి,8 వ తేదీన శ్రీమహాలక్ష్మిదేవి,9 తేదీన శ్రీసరస్వతీదేవిగా,10 వ తేదీన శ్రీదుర్గాదేవిగా,11 వ తేదీన శ్రీమహిషామర్ధనీదేవిగా 12 వ తేదీన శ్రీరాజరాజేశ్వరీదేవిగా అలంకరించి పూజలు నిర్వహించను న్నట్లు ఆలయ అర్చకులు కొల్లిపర పిచ్చయ్యశర్మ,నిరంజన్ కుమార్ శర్మ తెలిపారు.ఈ ఉత్సవాలలో నిత్యం అమ్మవారికి సామూహిక కుంకుమార్చన,సప్తశతి పారాయణం వంటి పూజలు జరుగుతా యన్నారు.ఉత్సవాలకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి అవుతు శ్రీనివాసరెడ్డి తెలిపారు.దసరా ఉత్సవాలు పురస్కరించుకుని మండలంలోని వివిధ గ్రామాలలోని శివాలయాలు కూడా ఇప్పటికే విద్యుత్ కాంతులతో దగదగ మెరుస్తున్నాయి.

## పట్టణంలో పింఛన్లు పంపిణీ చేసిన చైర్మన్ షేక్ రఫాని, కమీషనర్ శ్రీహరిబాబు

**చిలకలూరిపేట, అక్టోబర్1, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతిష్టాత్మకంగా ప్రతినెల 1వతేదినే ఎన్టీఆర్ భరోసా పించన్లు పంపిణీ కార్యక్రమాన్ని చేస్తున్న సంగతి విదితమే. కాగా దానిలో బాగంగా



స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని 13వ వార్డులో వృద్దులకు, వికలాంగులకు, డయాలసిస్ రోగులకు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ శ్రీహరిబాబు, రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ కరిముల్లా, టిడిపి నాయకులు మురకొండ మల్లిబాబు, ముల్లా కరిముల్లా, 13వ వార్డు టిడిపి నాయకులు పాల్గొని పించన్లు పంపిణీచేశారు.

## ఒయాసిస్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో నిత్యావసర వస్తువులు పంపిణీ

**చిలకలూరిపేట, అక్టోబర్1, ప్రభాతవార్త:** ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వృద్దుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రశాంతి వృద్ధాశ్రమంలోని వృద్దులకు రూ10వేలు విలువచేసే నిత్యావసర సరుకులు, బియ్యం, కందిపప్పు, కూరగాయలు, పండ్లు, మందులను ఒయాసిస్ అధ్యక్షురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలోకూడా ఈ



ఆశ్రమానికి నిత్యావసర సరుకులు, దుస్తులు, దుప్పట్లు పంపిణీతోపాటు వైద్య శిబిరం కూడా నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు వివరించారు. అందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని అవసరమైనప్పుడు ఒయాసిస్ తరుపున సేవలు అందిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒయాసిస్ కార్యదర్శి కరణం విజయలక్ష్మీ, సుమలత, అమీనా తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఒంటరి మహిళలకు నిత్యావసర వస్తువులు పంపిణీ

**చిలకలూరిపేట, అక్టోబర్1, ప్రభాతవార్త:** చిలకలూరి పేట ఇన్నర్‌వీల్‌క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధుల



దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అసిస్ట్ ఆవరణలో ఒంటరి మహిళలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయిలు విలువచేసే నిత్యావసర వస్తువులు, స్వీట్ ప్యాకెట్స్, పండ్లు మొత్తం 110మందికి పంపిణీచేశారు. ఈ కార్యక్రమాన్ని అసిస్ట్ సహకారంతో అందచేసినట్లు క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్ట్ డైరక్టర్ జాష్టి రంగారావు, అసోసియేట్ డైరక్టర్ జాష్టి విష్ణుప్రియ, ఇన్నర్‌వీల్ ఉపాధ్యక్షురాలుజాష్టి ప్రమీల, ఇన్నర్‌వీల్ డైరక్టర్లు తియ్యగూర రమాదేవి, మారెళ్ల ఇందిర, దండా రమాదేవి, అసిస్ట్ ప్రతినిధులు భారతీ, దుర్గా, రేవతి, అమృన్ తదితరులు పాల్గొన్నారు.

## చైతన్యలిటిల్స్ విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో మొదటి మూడు బహుమతులు

**చిలకలూరిపేట, టౌన్, అక్టోబర్1, ప్రభాతవార్త:** జెవివి నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో చిలకలూరిపేట మండల పరిధిలో పట్టణంలోని చైతన్యలిటిల్స్‌కు చెందిన విద్యార్దులు లోకేష్, చైత్ర, వినయ్‌లు పాల్గొని ప్రధమ, ద్వితియ,తృతియ బహుమతుల ను గెలుచుకొన్నారు. కాగా ఈ విద్యార్దులకు



మంగళవారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక సమావేశంలోడైరక్టర్ ఈదర వెంకట గిరీష్‌బాబు, ప్రిన్సిపల్ డివి లక్ష్మీ, ఎఓ రామకృష్ణ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందనలు తెలియచేశారు.

## విద్యార్థులకు అవగాహన సదస్సు

**చిలకలూరిపేట, అక్టోబర్1, ప్రభాతవార్త:** చిలకలూరిపేట రోటరిక్లబ్, స్టెప్ సంయుక్త ఆధ్వర్యంలో డిగ్రీ చదువుతున్న విద్యార్ధిని,



విద్యార్దులకు పబ్లిక్ స్పీకింగ్‌పై వర్క్‌షాప్‌ను మంగళవారం రోటరీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు పాల్గొని విద్యార్దులకు పబ్లిక్ స్పీకర్‌గా రాణించాలంటే పాటించవలసిన అనేక సూత్రాలను వివరించారు. వ్యక్తిత్వ వికాసం గురించి సోషల్‌మీడియా వ్యసనాల గురించి జాగ్రత్త వహించాలని విద్యార్దులకు ఉద్బోదించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని సిఆర్ కళాశాల, రోహిణి డిగ్రీ కళాశాల, డిఆర్ఎన్ కళాశాలలకు చెందిన120 మంది విద్యార్దులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరి డైరక్టర్లు గల్లా సాంబశివరావు, మానం శ్రీనివాసరావు, స్టెప్ అడపారవి కన్వీనర్లుగా వ్యవహరించారు. అదేవిధంగా క్లబ్ డైరక్టర్లు ఆలేటి ప్రసాద్, తోటకూర వెంకటనారాయణ, కాపు వెంకట్రావు, తొట్టెంపూడి వెంకటేశ్వరరావు, ఈదర వెంకటగిరీష్‌బాబు, చిలుకూరి శ్రీనివాసరావు, హరిదాసులు శ్రీనివాసరావు, డాక్టర్ పివి సుబ్బారావు, క్లబ్ కార్యదర్శి ఉప్పుటూరి ప్రసాద్‌లు పాల్గొన్నారు. అనంతరం ముఖ్య వక్తగా పాల్గొన్న డాక్టర్ ప్రత్యూష సుబ్బారావును విద్యార్దులు, రోటరి సభ్యులు సత్కరించారు.

## గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లలకు పౌష్టికాహారం పంపిణీ

**చిలకలూరిపేట, అక్టోబర్1, ప్రభాతవార్త:** శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో పట్టణంలోని రూత్‌డైక్‌మెన్ కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లలకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించి అనంతరం వారికి వాటిని పంపిణీచేశారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల సిడిపిఓ శాంతకుమారి, సూపర్‌వైజర్ హనుమాయమ్మ,



టిడిపి నాయకులు బెజ్జం రవి,బషీర్,అంగన్‌వాడీ కార్యకర్త నిర్మల,అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# 'గేమ్ చేంజర్' నుంచి రా మచ్చా మచ్చా.. సాంగ్

ఎట్టకేలకు అభిమానుల నిరీక్షణకు బ్రేక్ పడింది. మెగా ఫ్యాన్స్‌తో పాటు, సినీ లవర్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న చిత్రం గేమ్ చేంజర్ నుంచి సెకండ్ సాంగ్ రా మచ్చా మచ్చా.. సాంగ్ రిలీజైంది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం గేమ్ చేంజర్. అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తోన్న ఈ సినిమాలో కియారా అద్వాని హీరోయిన్. 2024 క్రిస్మస్ సందర్భంగా సినిమాను తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో విడుదల చేస్తున్నారు. రామ్ చరణ్ ఇంట్రడక్షన్ సాంగ్‌గా తెరకెక్కిన ఈ పాటను శంకర్ తనదైన మార్క్ చూపిస్తూ గ్రాండియర్‌గా తెరకెక్కించారు. రామ్ చరణ్ ఎనర్జిటిక్, స్టైలిష్ లుక్‌లో అలరించారు. ఇక గ్రేస్‌తో ఆయన వేసిన హుక్ స్టెప్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉంది. ఈ పాటలో ఏకంగా 1000కిపైగా జానపద కళాకారులు ఈ పాటలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌తో కలిసి డాన్స్ చేయడం విశేషం. ఆంధ్రప్రదేశ్‌లో సంస్కృతులను బేస్ చేసుకుని పాటను శంకర్ వినూత్నంగా తెరకెక్కించారు.



ఎపిలో గుసాడి, కొమ్ము కోయ, తప్పెట గుళ్ల వంటి జానపద నృత్యాలతో పాటు వెస్ట్ బెంగాల్‌కు చెందిన చౌ, ఒరిస్సాకు చెందిను గుమ్రా, రానప్ప, పైకా, దురువ వంటి వాటితో పాటు కర్ణాటకకు చెందిన హలారి. ఒక్కలిగ, గొరవర, కుణిత వంటి నృత్య రీతులను కూడా భాగం చేశారు శంకర్. గణేష్ ఆచార్య మాస్టర్ కొరియోగ్రఫీలో మ్యూజిక్ సెన్సేషన్ తమన్ సంగీత సారథ్యంలో పాటు రూపుదిద్దుకుంది. రామ్ చరణ్, కియారా అద్వానీ, గేమ్ ఛేంజర్‌లో అలరించడానికి రెడీఅయ్యారు. ఈ క్యూట్ పెయిర్ సందడిని సిల్వర్‌స్క్రీన్‌పై చూడాలనేఉత్సాహం అందరిలోనూ కనిపిస్తోంది. ఇయర్ ఎండింగ్‌లో క్రిస్మస్ సెలబ్రేషన్స్‌టు న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ గేమ్‌ఛేంజర్ రెడీఅంటోంది.

# 'కన్నప్ప' ఫస్ట్ లుక్ విడుదల

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి ప్రతీ వారం ఒక అప్‌డేట్ వస్తూనే ఉందన్న విషయం విదితమే. ఈక్రమంలోనే ఇప్పటి వరకు కన్నప్ప నుంచి రకరకాల పాత్రలు, వాటిని పోషించిన ఆర్టిస్టుల పోస్టర్లతో సందడి చేశారు. ఇక ఇప్పుడు ఈ చిత్రంలో నటించిన బ్రహ్మానందం, సప్తగిరి క్యారెక్టర్లను రివీల్‌చేశారు. బ్రహ్మానందం ఈ చిత్రంలో పిలక పాత్రను, సప్తగిరి గిలక పాత్రను పోషించారు. చేపకు ఈత, పులికి వేట, కోకిలకి పాట..నేర్పిన గుగ్గురువులు.. అడవికే పాఠాలు చెప్పడానికి వస్తే.. అంటూ ఈ గురువులిద్దరు పాత్రలను అందరికీ పరిచయం చేశారు. చూస్తుంటే వీరిద్దరి కామెడీ కన్నప్ప చిత్రానికి స్పెషల్ అట్రాక్షన్ కానున్నట్టుగా కనిపిస్తోంది. ఇప్పటి వరకు శరత్ కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్ రిషి, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా, అక్షయ్ కుమార్, తిన్నడు ఉపయోగించే గుర్రం టిక్కి, మారెమ్మ పాత్రకు సంబంధించిన నటి ఐశ్వర్య లుక్‌ను రిలీజ్ చేసిన విషయం విదితమే. అవా ఎంటర్‌టైన్‌మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. డిసెంబర్‌లో ఈ సినిమా పాన్ ఇండియా వైడ్‌గా విడుదల కానుంది.






మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హైలీ యాంటిసిపేటెడ్ పీరియడ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మట్కా షూటింగ్ చివరి దశలో ఉంది. ప్రస్తుతం టీమ్ వరుణ్ తేజ్, ఫైటర్స్‌తో కూడిన చాలా కీలకమైన, ఇంటెన్స్ యాక్షన్ ఎపిసోడ్‌ను చిత్రీకరిస్తోంది. కరుణ కుమార్ దర్శకత్వంలో వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లపై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్న మట్కా వరుణ్ తేజ్‌కి మోస్ట్ హై బడ్జెట్ మూవీ. ప్రొడక్షన్ చివరి దశలో ఉండడంతో పాటు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా శరవేగంగా జరుగడంతో మట్కా మేకర్స్ సినిమా రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. ఈ చిత్రం కార్తీక పూర్ణిమకు ముందుగా నవంబర్ 14న థియేటర్లలోకి రానుంది. సినిమాకి

# 'మట్కా' సెకండ్ లుక్ విడుదల



లాంగ్ వీకెండ్ అడ్వాంటేజ్ ఉంటుంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌తో అదరగొట్టిన మేకర్స్ సెకండ్ లుక్ రిలీజ్ చేశారు. వరుణ్ తేజ్ పోస్టర్‌లో రెట్రో అవతార్, సూట్‌లో సిగరెట్ కాలుస్తూ మెట్లపై నడుస్తున్న పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కరుణ కుమార్ పవర్ పుల్ స్క్రిప్ట్‌ను రాసారు. 1958, 1982 వరకు 24 సంవత్సరాల పాటు సాగే పీరియడ్ బ్యాక్‌డ్రాప్‌ని ఎంచుకున్నారు. వరుణ్ తేజ్‌ని నాలుగు డిఫరెంట్ అవతార్స్‌లో అద్భుతంగా చూపిస్తున్నారు. ఇప్పటికే ఫస్ట్ లుక్, వర్కింగ్ స్టిల్స్‌లో వరుణ్ తేజ్ వైవిధ్యమైన లుక్స్ అదరగొట్టాయి. వరుణ్ తేజ్ సరసన మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి జివిప్రకాష్ కుమార్ సంగీతం అందించగా, ఎ కిషోర్ కుమార్ సినిమాటోగ్రఫీ అందించారు. ఈ చిత్రానికి కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్.

# 'జీబ్రా' టీజర్ లాంచ్ ఈవెంట్

ట్యాలెంటెడ్ హీరో సత్య దేవ్, కన్నడ స్టార్ డాలీ ధనుంజయ మోస్ట్ ఎవైటెడ్ మల్టీ-స్టారర్ జీబ్రా. ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్లపై ఎస్ఎన్ రెడ్డి, ఎస్ పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్నారు. ఇటీవలే రిలీజ్ చేసిన మోషన్ పోస్టర్ మంచి రెస్పాన్స్ వచ్చింది. నేచురల్ స్టార్ నాని ఈ సినిమా టీజర్‌ను లాంచ్ చేశారు. టీజర్ జీబ్రా ప్రపంచంలోకి ఒక గ్లింప్స్ అందిస్తుంది. టీజర్‌లో బ్లాక్ హార్స్‌గా సత్య దేవ్ ఒక ఎంఎన్‌సిలో పనిచేసే వ్యక్తిగా పరిచమయ్యారు. వైట్ హార్స్‌గా ధనంజయ ఫెరోషియస్ క్యారెక్టర్‌లో కనిపించారు. సునీల్‌ని బ్యాడ్ గాయ్‌గా చూపించారు. సత్యరాజ్ వెరీ మ్యాడ్ మ్యాన్. వైఫై పాస్‌వర్డ్ చివరి ఎపిసోడ్ నవ్వులని పంచింది. టీజర్ డబ్బు, కార్లు, ఓడలు, విమానాలు, ఆవుతో సహా అనేక రకాల ఎలిమెంట్స్‌ని ప్రజెంట్ చేసింది. ఇవన్నీ కథనానికి కీలకంగా ఉంటాయి. ఈశ్వర్ కార్తీక్ కథను వినోదాత్మకంగా ఉంచుతూ డార్క్ బ్యాక్ డ్రాప్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేశారు. సత్యదేవ్,



ధనంజయ తమ విభిన్న పాత్రలలో అద్భుతమైన నటనను ప్రదర్శించారు. ప్రియా భవానీ శంకర్, సత్య అక్కల, జెన్నిఫర్ పిసినాటోతో పాటు మిగతా నటీనటులు టీజర్‌లో అలరించారు. రవి బస్రూర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ నెగెటివ్‌ని ఎంగేజింగ్‌గా ఉంచింది. సినిమాటోగ్రాఫర్ సత్య పొన్మార్ అందించిన విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. ప్రొడక్షన్ వాల్యూస్ అత్యున్నత స్థాయిలో ఉన్నాయి. ఎస్ శ్రీలక్ష్మి రెడ్డి సహ నిర్మాత. మీరాఖ్ డైలాగ్స్ రాస్తుండగా, అనిల్ క్రిష్ ఎడిటర్. మేకర్స్ ముందుగా అనౌన్స్ చేసినట్లుగా, జీబ్రా అక్టోబర్ 31న దీపావళి సందర్భంగా అన్ని దక్షిణ భారతీయ భాషలు, హిందీలో థియేటర్లలోకి వస్తుంది. టీజర్ లాంచ్ ఈవెంట్‌కు చీఫ్ గెస్ట్‌గా వచ్చిన రాక్ స్టార్ మనోజ్ మంచు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఎస్.ఎన్.రెడ్డి నాకు మంచి శ్రేయోభిలాషి. అలాంటి మంచి వ్యక్తికి మంచి జరగాలనే కోరుకుంటాం. ఈ సినిమా కోసం భారీగా ఖర్చు చేసి, అందరూ ఎంతలా కష్టపడ్డారో నాకు తెలుసు. నా ఫేవరెట్ తమ్ముడు సత్యదేవ్ అన్నారు. హీరో సత్యదేవ్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. డైరెక్టర్ ఈశ్వర్ కార్తీక్ ఈ కథని జంగిల్, రాబిట్, లయన్ ఇలా క్యారెక్టర్స్‌తో చెప్పడం మొదలుపెట్టాడు. జంగిల్ బుక్ తీస్తున్నాడమో నా వాయిస్ కోసం వచ్చాడని అనుకున్నా. తర్వాత అసలు కథ చెప్పాడు. స్టోరీ అదిరిపోయింది. ఇంత అద్భుతమైన స్క్రిప్ట్ ఇచ్చిన ఈశ్వర్‌కి థాంక్ యూ.చాలా హ్యూజ్ కాస్టింగ్ ఉన్న సినిమా ఇది అన్నారు. హీరో డాలీ ధనంజయ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. సత్యదేవ్ ఈ కథ వినమని కాల్ చేశారు. ఈశ్వర్ మైసూర్ వచ్చి ఈ కథ చెప్పారు. చాలా నచ్చింది. వెరీ ఇంటెల్జెంట్ అండ్ సింపుల్ రైటింగ్. ఆడియన్స్ చాలా మంచి సినిమా చూడబోతున్నారు అన్నారు. యాక్టర్ సత్య రాజ్ మాట్లాడుతూ, మోహన్ బాబు నాకు మంచి స్నేహితులు. మనోజ్ ఈ వేడుకకు రావడం ఆనందంగా ఉంది.

# 'కమిటీ కుర్రోళ్లు' 50డేస్ సెలబ్రేషన్స్

నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్‌పై రూపొందిన చిత్రం కమిటీ కుర్రోళ్లు. సీనియర్ నటీనటులతో పాటు 11 మంది హీరోలు, నలుగురు హీరోయిన్స్‌ను తెలుగు సినిమాకు పరిచయంచేస్తూ మేకర్స్ చేసిన ఈ ప్రయత్నానికి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. ఆడియెన్స్, విమర్శకులతో పాటు సినీ సెలబ్రిటీ నుంచి అభినందనలు అందుకుని బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా కమిటీ కుర్రోళ్లు సినిమా 50డేస్ సెలబ్రేషన్స్ జరిగాయి. ఈ కార్యక్రమంలో నిర్మాతల్లో ఒకరైన ఫణి అడపాక మాట్లాడుతూ, కమిటీ కుర్రోళ్లు సినిమాకు వర్క్ చేసిన టీమ్ సభ్యులందరికీ ఈ సినిమా ప్రారంభమైన విజయం, ఇంకా గొప్ప విజయాలతో కొనసాగాలని కోరుకుంటున్నాను. మా డైరెక్టర్ యదు వంశీ తొలి సినిమాతో చాలా మంచి సక్సెస్‌ను సొంతం చేసుకున్నారు అన్నారు. చిత్ర దర్శకుడు యదు వంశీ మాట్లా డుతూ, ఈరోజుల్లో 50 రోజులు సినిమా పూర్తి చేసుకోవడం అనేది అరుదుగా జరుగుతుంటుంది. మా తొలి సినిమాకే ఇలా జరుగుతుందని అనుకోలేదు. మంచి సినిమా చేస్తుందనే నమ్మకంతో అడుగు లేశాం. మా సినిమాలో వర్క్ చేసిన నటీనటులు, సాంకేతిక నిపుణులకు అభినందనలు అన్నారు. చిత్ర సమర్పకురాలు నిహారిక కొణిదెల మాట్లాడుతూ, కమిటీ కుర్రోళ్లు సక్సెస్‌లో భాగమైన అందరికీ థాంక్స్. ఈ క్షణాలను ఎప్పటికీ మరచిపోలేం. ఓ మంచి సినిమాను తీస్తున్నామని అనుకున్నాం. కానీ 50 డేస్ సక్సెస్‌ఫుల్ రన్ ఉంటుందని అనుకోలేదు. మంచి సినిమాను ఆడియెన్స్ చాలా పెద్ద సక్సెస్ చేశారు. మా సినిమాలో భాగమైన నటీనటులు, టెక్నీషియన్స్‌కు థాంక్స్. భవిష్యత్తులో మంచి కలిసి ఇంకా మరిన్ని సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. దిల్‌రాజు మాట్లాడుతూ, నాగబాబు ప్రొడ్యూస్ చేసిన రుద్ర వీణ చిత్రానికి ప్రేక్షకుడిని, గుడుంబా శంకర్ చిత్రానికి డిస్ట్రిబ్యూటర్‌ని. ఇప్పుడుఆయన కుమార్తె నిహారిక నిర్మించిన సినిమాకు ఆహ్వానం అందుకుని రావడం ఆనందంగా ఉంది అన్నారు. నాగబాబు మాట్లాడుతూ, కమిటీ కుర్రోళ్లు సక్సెస్‌లో భాగమైన టీమ్ అందరికీ అభినందనలు. ముందు ఈ



కథను ఏదైతే నెరేట్ చేశాడో దానికన్నా సినిమా ఇంకా చక్కగా తెరపై ప్రజెంట్ చేశాడు. సినిమాటోగ్రఫీ అద్భుతంగాఉంది. ఎడిటింగ్, మ్యూజిక్, విజయ్ ఫైట్స్ అన్నీ బావున్నాయి. సినిమాను చూశాను. డైరెక్టర్ యదు వంశీ సినిమాను అద్భుతంగా తెరకెక్కించాడు అన్నారు. కమిటీ కుర్రోళ్లు చిత్రంలో నటించిన నటీనటులు, సాంకేతిక నిపుణులందరికీ 50 డేస్ మెమొంటోని బహూకరించారు.

# 'శ్వాగ్' ఇంటిల్లిపాది చూడదగ్గ సినిమా

కింగ్ ఆఫ్ కంటెంట్ శ్రీవిష్ణు, ట్యాలెంటెడ్ డైరెక్టర్ హసిత్ గోలి అప్ కమింగ్ హిలేరియస్ ఎంటర్‌టైనర్ శ్వాగ్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై నిర్మాత టిజి విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో మీరా జాస్మిన్, దక్ష నాగర్కర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. శ్వాగ్ అక్టోబర్ 4న థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో శ్రీవిష్ణు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**శ్వాగ్ సినిమా గురించి, ఇందులో మీ రాజ్యం గురించి చెప్పండి?**

శ్వాగ్ అంటే శ్వాగనిక వంశానికి సుస్వాగతం. అంత పెద్ద టైటిల్‌ని పలకడానికి ఇబ్బందిగా ఉంటుందని షార్ట్‌గా శ్వాగ్ అని టైటిల్ పెట్టాం.

**రాజ రాజ చోర తర్వాత మీరు, హసిత్ గోలి, పీపుల్ మీడియా కలిసి సినిమా చేయాలన్నప్పుడు ఎలాంటి డిస్కర్షన్ జరిగింది?**

రాజ రాజ చేస్తున్నప్పుడు సెకండ్ సినిమా చేద్దామని ఫిక్స్అయ్యాం. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కూడా మీరు ఎప్పుడు ఫ్రీ అయితే అప్పుడు ప్రాజెక్ట్ చేసుకోమని చెప్పారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ మమ్మల్ని నమ్మి రాజ రాజ చోర సినిమా ఇచ్చింది.

**శ్వాగ్ టైటిల్‌లో డాగ్స్ కనిపిస్తాయి.. దాని గురించి చెప్పండి?**



హీరో శ్రీవిష్ణు

శ్వాగనిక వంశ రాజులు సింహాసనాలపై కూర్చున్నప్పుడు పక్కన డాగ్స్‌ని పెట్టుకుంటూరు. డాగ్స్‌ని గుంపులు వేసుకొని వస్తుంటూరు. అదొక సింబాలిక్‌గా టైటిట్‌లో పెట్టాం.

**ఇందులో మీకు కష్టమైన క్యారెక్టర్ ఏదీ?** సింగ క్యారెక్టర్ కొంచెం ఈజీ అనిపించింది. మిగతా మూడు కష్టమైనవే. వాటి గెటప్, బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డిక్షన్ దేనికవే ప్రత్యేకం.

**శ్వాగ్‌లో నాలుగు తరాలని చూపించారు కదా? స్క్రీన్‌ప్లే ఎలా ఉంటుంది?**

ఒక కుటుంబం కథ చెప్పినప్పుడు స్క్రీన్‌ప్లే అందరికీ అర్థమయ్యేలా ఉండాలి. ఎలాంటి కన్ఫ్యూజన్ ఉండకూడదు. శ్వాగ్‌లో స్క్రీన్‌ప్లే అందరికీ అర్థమయ్యేలా చాలా ఎంగేజింగ్‌గా ఉంటుంది. సింపుల్‌గా ఉంటూనే చాలా కొత్తగా ఉంటుంది.

# 'ఏ హేట్ మ్యారేజ్' ప్రారంభం

కంటెంట్ ఈజ్ కింగ్‌గా నమ్ముతూ సినిమాలు తీస్తున్నారు నేటి యువ దర్శకులు. వినూత్నమైన కాన్సెప్ట్‌లతో, వైవిధ్యమైన సినిమాలు తీస్తూ అందరి చేత శభాష్ అనిపించుకుంటున్నారు. ఇప్పుడు ఈ కోవలోనే యువ దర్శకుడు పరమేష్ రేణుకుంట్ల ఓ విభిన్నమైన కాన్సెప్ట్‌తో ఓ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఐ హేట్ మ్యారేజ్ పేరుతో పరమేష్ రేణుకుంట్ల దర్శకత్వంలో ఆర్య సినిమా పతాకంపై ఎం.దయానంద్ నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రారంభోత్సవం హైదరాబాద్‌లో జరిగింది. సుగి విజయ్, జుప్సీ భద్ర హీరో హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం ముహూర్తపు



సన్నివేశానికి నిర్మాత శ్రీనివాస్ రాజు క్లాప్‌నివ్వగా, ప్రముఖ దర్శకుడు సుకుమార్ అన్నయ్య, రచయిత, నిర్మాత విజయ్‌కుమార్ కెమెరా స్విచ్ఛాన్ చేశారు. చిత్ర సంగీత దర్శకుడు వరికుప్పల యాదగిరి ముహూర్తపు సన్నివేశానికి గౌరవ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, నేటి యువతరంతో పాటు కుటుంబ ప్రేక్షకులు నచ్చే భావోద్వేగాలతో ఈ సినిమాను రూపొందిస్తున్నాం. యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా రూపొందనున్న ఈ చిత్రంలో అన్ని వర్గాల వారికి కావాల్సిన అంశాలు ఉన్నాయి. ముఖ్యంగా ఈ చిత్రంలో ఎంటర్‌టైన్‌మెంట్ అందరిని కడుపుబ్బ నవ్విస్తుంది అన్నారు. నిర్మాత మాట్లాడుతూ ఏకధాటిగా డిసెంబర్ వరకు జరిగే షెడ్యూల్‌తో చిత్రీకరణ పూర్తవుతుంది. రొటిన్‌కు భిన్నంగా ఓ కొత్త కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని ప్రేక్షకులకు అందించబోతున్నాం అని అన్నారు. సుగి విజయ్, జుప్సీ భద్ర, పృథ్వీ, ఆశ్రిత, లోహిత్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: విజయ్ .సి. కుమార్, సంగీతం: వరికుప్పల యాదగిరి,అడిషనల్ డైలాగ్స్: శ్రీనివాస్ తేజ, నిర్మాత: ఎం. దయానంద్, కథ-స్క్రీన్‌ప్లే-మాటలు-దర్శకత్వం: పరమేష్ రేణుకుంట్ల.

# 'రామ్ నగర్ బన్నీ' ప్రీ రిలీజ్ ఈవెంట్

ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్ హీరోగా నటిస్తున్న సినిమా రామ్‌నగర్ బన్నీ. విస్మయశ్రీ, రిచా జోషి, అంబికా వాణి, రితూ మంత్ర హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని దివిజ ప్రభాకర్ సమర్పణలో మలయజ ప్రభాకర్. ప్రభాకర్ పొడకండ నిర్మిస్తున్నారు. శ్రీనివాస్ మహత్ దర్శకత్వం వహిస్తున్నారు. అక్టోబర్ 4వ తేదీన రామ్ నగర్ బన్నీ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫైట్ మాస్టర్ రాము మాట్లాడుతూ, రామ్ నగర్ బన్నీ సినిమాలో చంద్రహాస్ మంచి యాక్షన్ సీక్వెన్సులు చేశాడు. అతనిలో నేర్చుకోవాలనే తపన ఉంది. ఏదైనా స్టంట్ సరిగ్గా రాకుంటే నా వెంటపడి మరీ పర్ఫెక్ట్‌గా వచ్చేవరకు ట్రై చేసేవాడు. చంద్రహాస్ హీరోగా గొప్ప పేరు తెచ్చుకుంటాడు అన్నారు. లిరిక్ రైటర్‌సాగర్ మాట్లాడుతూ, ఓ రియాల్టీషో సందర్భంగా ప్రభాకర్‌ని కలిశాను. అప్పుడు చాలాసేపు మాట్లాడుకున్నాం. ఆ పరిచయంతో ఒకరోజు రామ్ నగర్ బన్నీ సినిమాకు పాట రాయమని అడిగారు. ఈ మూవీకి వర్క్ చేయడం మంచి ఎక్స్‌పిరియన్స్ ఇచ్చింది. సినిమా పెద్ద హిట్ అయి, చంద్రహాస్‌కు మంచి పేరు తేవాలి అన్నారు. లిరిక్ రైటర్ సాగర్ మాట్లాడుతూ, ముద్దుబిడ్డ సీరియల్ టైమ్‌లో ప్రభాకర్ చంద్రహాస్‌ను, దివిజను భుజాలపై ఎత్తుకుని వచ్చేవారు. ఈ రోజు చంద్రహాస్ హీరోగా ఎదగడం సంతోషంగా ఉంది అన్నారు. డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ రామ్ నగర్ బన్నీ సినిమా మంచి కంటెంట్‌తో వస్తున్నట్లు టీజర్, ట్రైలర్‌తో తెలుస్తోంది. చంద్రహాస్ ప్రామిసింగ్‌గా, ఎనర్జిటిక్‌గా కనిపిస్తున్నాడు. బాగా పర్‌ఫార్మ్ చేస్తున్నాడు అన్నారు. నిర్మాత దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ, రామ్ నగర్ బన్నీ సినిమా ట్రైలర్ సాంగ్స్ బాగున్నాయి. చంద్రహాస్ ప్రామిసింగ్‌గా ఉన్నాడు. ప్రభాకర్ కంటే చంద్రహాస్ ఇంకా ఎక్కువ గుర్తింపు, పేరు తెచ్చుకోవాలి అన్నారు. నటుడు సలీమ్ ఫేకు మాట్లాడుతూ, రామ్ నగర్ బన్నీ సినిమాలో నేను గౌలిగూడ గణేష్ క్యారెక్టర్‌లో నటించాను. ఈ సినిమాలో నటిస్తున్నప్పుడు చంద్రహాస్‌ను అబ్జర్వ్ చేశాను. అతను ఫైట్స్, డ్యాన్సులతో మిమ్మల్ని ఆకట్టుకుంటాడు.






# అమెరికా అధ్యక్ష ఎన్నికలకు 'మహా మంగళ'వారం

## అనేక దశాబ్దాలుగా అచ్చివచ్చిన రోజు

## నవంబరు మొదటి సోమవారం తర్వాత రోజునే దేశవ్యాప్తంగా పోలింగ్

## ఒకే రోజున ఎన్నిక జరగడానికి వీలుగా చట్టం అమలు

**వాషిగ్టన్, అక్టోబరు 1:** దశాబ్దాల కాలంనుంచి అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు ప్రతినిధుల సభలకు జరుగుతున్న ఎన్నికలు కేవలం మంగళవారం రోజు మాత్రమే జరుగుతున్నాయి. ఇలా ఎందుకు చేయాల్సి వచ్చిందనడానికి సుదీర్ఘ కథనమే ఉంది. వాస్తవానికి ఎన్నికల తేదీలు రాష్ట్రాలవారీగా కూడా మార్పులుంటాయి. కానీ 1845లో ఒక చట్టాన్ని ఆమోదించి అమెరికా పాలకులు అమలుకు తెచ్చారు. ఒకే రోజు దేశం మొత్తం ఎన్నిక జరిగే విధంగా చట్టాన్ని అమలుకుతెచ్చారు. మొదటగా ఈ చట్టాన్ని అధ్యక్ష ఎన్నికల్లో అమలుచేసారు. ఆ తర్వాత ఇదే చట్టాన్ని ప్రతినిధుల సభ ఎన్నికలకు కూడా అమలుచేసారు. ఇక అప్పటినుంచి అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు నవంబరు మాసం మొదటి సోమవారం తర్వాత వచ్చే మంగళవారం రోజున మాత్రమే జరుగుతున్నాయి. ఇందుకు సుదీర్ఘ చరిత్ర కూడా లేకపోలేదు. 1845 నాటికి అమెరికా పూర్తిగా వ్యవసాయాధారిత దేశంగా కొనసాగుతోంది. రైతులు ఎక్కువ మంది వ్యవసాయ కార్మికులను పనుల్లోకి చేర్చుకునేవారు. ఎక్కువశాతం వ్యవసాయ పనులు ఉండటంతో నాట్లు వేయడం, కలుపుతీయడం, కోత, నూర్పిడి వంటి వాటితో బిజీగా ఉంటారు. పంటల సంరక్షణ తర్వాత నవంబరునెల మొత్తం వ్యవసాయ పనులు పూర్తి అయిపోతాయి. పైగా వాతావరణం కూడా అందుకు అనువుగా ఉంటుంది. అందువల్లనే నవంబరు మొదటి సోమవారం తర్వాత వచ్చే మంగళవారం రోజులననే అధ్యక్ష ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. మరికొన్ని తేదీల్లో నిర్వహించాలని కూడా చూసారు. ఆదివారం అయితే అందరికీ సెలవు ఉంటుందని పోలింగ్ సంపూర్ణంగా ఉంటుందని భావించారు. అయితే ఆదివారం రోజున క్రైస్తవ భక్తులు ప్రార్థనలకు వెళుతుంటారు అందువల్ల ఓటింగ్‌శాతం అతి తక్కువగా ఉంటుందని ఆరోజును వదిలేసారు. ఇక పోగా బుధవారం అయితే అమెరికాలోని ఎక్కువ ప్రాంతాల్లో మార్కెట్ రోజుగా భావిస్తారు. రైతులంతా తమ వనయవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తెచ్చి విక్రయించుకుంటుంటారు. వీటికితోడు మార్కెట్‌లకు పోవడానికి ఒకరోజు సమయం కూడా అదనంగా పడుతుంది. గ్రామీణప్రాంతాల్లో అయితే సమీప పోలింగ్ కేంద్రం కొన్ని మైళ్ల దూరంలో కూడా ఏర్పాటవుతుంది. ఆటోమొబైల్ రంగం వృద్ధిచెందడానికి ముందున్న రోజుల్లో ఈ సుదూర పోలింగ్‌కేంద్రాలకు వెళ్లడం కూడా కష్టంగానే మారుతుండేది. అందువల్లప్రజలు ఆదివారం లేదా బుధవారాలను ప్రయాణరోజులుగా వినియోగించుకోని పక్షంలో ఎన్నికలరోజు సోమవారం లేదా గురువారాల్లో నిర్వహించకపోవడమే మంచిదన్న ఏకాభిప్రాయాన్ని సాధించారు. ఈ పరిస్థితులన్నింటి దృష్ట్యా మంగళవారం అయితేనే అధ్యక్ష ఎన్నికలకు శ్రేయస్కరమని భావించి అధ్యక్ష ఎన్నికలను అప్పటినుంచి క్రమం తప్పకుండా నవంబరులో వచ్చే మొదటిసోమవారం తర్వాతరోజు అంటే మంగళవారం రోజున నిర్వహించడం అమలులోకి తెచ్చారు. నవంబరు ఒకటో తేదీన నిర్వహించవచ్చన్న భావనను పరిగణనలోనికి తీసుకున్నా అమెరికాలో అత్యధిక శాతం క్రైస్తవులు నవంబరు ఒకటవ తేదీని ఆల్‌సెయింట్స్‌డేగా భావిస్తారు. అలాగే వ్యాపారులు కూడా గత నెల వాణిజ్య చిట్టాపద్దులు లెక్కచూసుకోడానికి ప్రతినెలా ఒకటవ తేదీనే ఎంపికచేసుకుంటారు. అదువల్ల ఒకటవ తేదీ నిర్వహించడం కూడా సరికాదని ఆనాటి అమెరికా పాలకులు నిర్ణయించారు. మంగళవారం రోజు నిర్వహించడానికి కూడా కొందరు కొన్ని అడ్డంకులను ప్రస్తావించారు. ఇపుడు రోజులు మారాయని, రెండుశాతం కంటే తక్కువమంది అమెరికన్లు వ్యవసాయ రంగంలో ఉన్నారని, ఎక్కువమంది ఉద్యోగులు, కార్మికులు ఏడాది పొడవునా మంగళవారంరోజు కూడా పని చేస్తారని దీనివల్ల మంగళవారం పోలింగ్ నిర్వహణకు అడ్డంకులుతప్పవని వాదనలు వచ్చాయి. కొంతమంది అయితే వారాంతానికి ఎన్నికలు నిర్వహించుకోవడం మంచిదని సూచిస్తే మరికొందరు మంగళవారాన్ని మాత్రమే ఎన్నికల రోజుగా నిర్ణయించాలని సమర్థించారు. అంతేకాకుండా మంగళవారాన్ని అమెరికా మొత్తం ప్రభుత్వ సెలవుగా ప్రకటించాలని కూడా సూచించారు. అయితే ఈప్రతిపాదన కార్యరూపంలోకి రాకపోయినా ఇపుడు ఇమెయిల్ ద్వారాను, ముందుగా ఓటు హక్కు వినియోగించుకునే అవకా శాలు పెరగడంవల్ల ఎన్నికల రోజునే ఓటింగ్ వేయాలన్న ఆలోచనకు తక్కువ ప్రాధాన్యతలు వస్తూ ఉన్నాయి. మొత్తంగాచూస్తే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అత్యధిక శాతం నవంబరు మొదటిసోమవారం తర్వాతరోజున అంటే మంగళవారం రోజుననే ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత ప్రతినిధుల సబకు ఓటింగ్‌కు కూడా ఈ మంగళవారం చట్టాన్ని అమలుచేసారన్నది కొందరు రాజకీయ పరిశీలకుల అధ్యయనంలో తేలింది.



## కొత్త ఎయిర్ చీఫ్ మార్షల్ బాద్యతల స్వీకరణ

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** భారత వాయుసేన అధిపతిగా ఎపిసింగ్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకూ ఉన్న ఎయిర్‌చీఫ్ మార్షల్ విఆర్‌చౌదరి నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. చౌదరి మూడేళ్లకాలం తర్వాత ఆ పదవి నుంచి వైదొలిగారు. ఎయిర్‌చీఫ్ మార్షల్ ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్ అర్హతలున్న వ్యక్తి అయి ఉండాలి. టెస్ట్‌పైలట్‌గా అనుభవజ్ఞుడుగాను, ఐదువేల గంటలపాటు ఫ్లయింగ్ అనుభవం ఉండి ఉండాలి. ఫిక్స్‌డ్, రోటరి వింగ్ విమానాలను నడిపిన వ్యక్తి అయి ఉండాలి. ఆఫస్ మిగ్27 స్క్వాడ్రన్‌ను టెస్ట్‌పైలట్‌గా కొనసాగించారు. మిగ్ 20 మాస్కోశిక్షణ టీమ్‌కు నేతృత్వం వహించారు. 40 ఏళ్లపాటు ఆయనకు వాయుసేనలో సుదీర్ఘ అనుభవం ఉంది. నేషనల్ ఫ్లైట్ టెస్ట్ సెంటర్‌కు ప్రాజెక్టు డైరెక్టర్‌గా కూడా పనిచేసారు. అలాగే తేలికపాటి యుద్ధవిమానాలు తేజాస్‌ను ప్రవేశపెట్టేముందు సమగ్ర పరీక్షలు కూడా నిర్వహించారు. కొత్త విమానాలు వస్తే వాటి నిర్వహణ సామర్థ్యం కూడా పరిగణనలోనికి తీసుకుంటారు. కొత్త ఎయిర్‌మార్షల్ చీఫ్‌కు వీటన్నింటిపైనా అనుభవం ఉంది. అంతేకాకుండా సుదీర్ఘ పాలనానుభవంతోనే ఎయిర్‌చీఫ్ మార్షల్‌గా ఎపి సింగ్ ఎంపికయినట్లు తెలుస్తోంది,.

# 'కాంకర్ ది గలిలీ' దాడులకు హెజ్బుల్లా వ్యూహం

## అక్టోబరు 7 తరహా ఘటనలు జరగనీయం : ఇజ్రాయెల్

**జెరూసలేం, అక్టోబరు 1:** అక్టోబరు 7 తరహా దాడులకు వీలుగా హెజ్‌బొల్లా సన్నాహాలు చేసుకొంటోందని ఇజ్రాయెల్ ఆరోపించింది. ఐడిఎఫ్ ప్రతినిధి డానియల్ హగారీ మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలిపారు. దక్షిణ లెబనాన్‌లో గ్రామాల్లోని ఇళ్లను రక్షణ చేసుకొని దాడులు చేయడానికి సిద్ధమైందన్నారు. 'ఇజ్రాయెల్ సరిహద్దుల్లోని లెబనాన్ గ్రామాలను దాడులకు అనుగుణంగా సైనిక స్థావరాలుగా హెజ్‌బొల్లా మార్చేసింది. ఇక్కడి పథకానికి 'కాంకర్ ద గలిలీ' అని పేరు పెట్టింది. మా సరిహద్దుల్లో మరోసారి అక్టోబరు 7 తరహా ఘటనలు జరగనీయం' అని హగారీ పేర్కొన్నారు.

2006లో ఐక్యరాజ్యసమితి తీర్మానం 1701 ప్రకారం లిటాని నది దక్షిణ భాగంలో హెజ్‌బొల్లా సైనిక మోహరింపులపై నిషేధం ఉందని హగారీ గుర్తు చేశారు. ఈ ప్రాంతం లెబనాన్ దక్షిణ సరిహద్దుకు 30 కిమీ దూరంలో ఉందన్నారు. ఈ తీర్మానం చేసి 18 యేళ్లు దాటినా హెజ్‌బొల్లా దక్షిణ లెబనాన్‌లో ఆయుధాలతో తిరుగుతోందని విమర్శించారు. లెబనాన్ ప్రభుత్వం, ప్రపంచ ఇప్పటి వరకు హెజ్‌బొల్లాను మా సరిహద్దుల నుంచి దూరంగా పంపలేకపోయామని చెప్పారు. తమ కోసం ఆ పని తామే చేయక తప్పని పరిస్థితి నెలకొందన్నారు. సోమవారం లెబనాన్ ప్రధాన మంత్రి నజీబ్ మికాతి మాట్లాడుతూ తాము 1701 తీర్మానాన్ని పూర్తిగా అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. లెబనాన్ సైన్యాన్ని మాత్రమే లిటాని నది దక్షిణ భాగంలో మోహరిస్తామన్నారు.

### లెబనాన్‌లో అడుగుపెట్టిన 'డివిజన్ 98'

ఇజ్రాయెల్ సైన్యంలో అత్యంత శక్తివంతమైన దళాల్లో ఒకటైన 'డివిజన్ 98' పారా ట్రూపర్ కమాండోలు సోమవారం రాత్రి దక్షిణ లెబనాన్‌లోకి అడుగుపెట్టారు.

దీనిని బ్రిగేడియర్ జనరల్ గయ్‌లెవి నాయకత్వం వహిస్తున్నారు. ఈ డివిజన్ హమాస్ గుండెకాయ వంటి 'ఖాన్ యూనిస్'ను ఆధీనంలోకి తెచ్చుకోవడంలో పనిచేసింది. డిసెంబరు 2023 నుంచి మార్చి 2024 వరకు అక్కడి పోరులో పాల్గొంది.

# మీరిప్పుడు డిజిటల్ అరెస్ట్ అయ్యారు!

## రూ.7 కోట్లు చెల్లించండి

## వర్ధమాన్ అధిపతికి సైబర్ టోపీ



**ముంబయి, అక్టోబరు 1:** సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్ డివైచంద్రచూడ్‌గా ఫోజులిచ్చి వర్చువల్ కోర్టు హాల్‌ను ప్రతిబింబిచే విధంగా మాట్లాడి బోగస్ డాక్యుమెంట్లు చూపించి సాక్షాత్తూ వర్ధమాన్ గ్రూప్ యజమానినే బురిడీ కొట్టించిన సైబర్ మోసం వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటనలో వర్ధమాన్‌గ్రూప్ అధిపతి ఎస్పీ ఓస్వాల్ ఏడుకోట్ల రూపాయలు మేరకు మోసపోయినట్లు ఆయనే స్వయంగా ఫిర్యాదు చేసాడు. ఆగస్టు 28, 29 తేదీల్లో ఓస్వాల్ గ్రూప్ అధిపతిని డిజిటల్ అరెస్ట్ పేరిట బెదిరింపులకు గురిచేసి ఏడు కోట్లరూపాయలను అనేక ఖాతాలకు బదిలీచేయించుకున్నారు. పోలీసులు ఎట్టకేలకు గుర్తించి ఆ ఖాతాలన్నింటినీ స్తంభింపచేసి సుమారు ఐదుకోట్ల రూపాయల వరకూ రికవరీ చేయగలిగారు. 82యేళ్ల పారిశ్రామికవేత్త మాట్లాడుతూ సైబర్ ఒసగాళ్లు ఎంతగా తనను బెదిరించి సొమ్ములు ఎలా లాగేసుకున్నారో వివరించారు. మీపై మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో ఉందంటూ బెదిరింపులు ప్రారంభించినట్లు తెలిపారు. మొదట గతనెల 28వ తేదీ తనకు ఫోన్‌కాల్ వచ్చిందని మీరు 9నంబరు బటన్ ప్రెస్‌చేయకపోతే మీ ఫోన్ డిస్కనెక్ట్ అవుతుందని బెదిరించారు. తర్వాత 9 ప్రెస్‌చేస్తే ఆవిలవైపు వ్యకినత సిబిఐ కొలాబా ఆఫీసునుంచి మాట్లాడుతున్నట్లు చెప్పాడు. తనపేరిట కెనరాబ్యాంకు ఖాతా ఉందని చెప్పాడని అయితే ఆ ఖాతా తనది కాదని చెప్పినా మీపేరుమీదనే ఉందని ఈ ఖాతాపై కొన్ని ఆర్థిక అవకతవకలు జరిగాయని బెదిరించాడన్నారు. ఆ తర్వాత ఒక విడియోకాల్ కనెక్ట్‌చేసారని, .జెట్ ఎయిర్‌వేస్ ఛైర్మన్ నరేష్ గోయల్‌కేసుతో మీ బ్యాంకు ఖాతా లింక్ అయి ఉందని, మనీలాండరింగ్‌కేసు దర్యాపు_చేస్తున్నట్లు తెలిపారన్నారు. తనకు నరేష్ గోయల్ తెలియదని, ఆ ఖాతా తనది కాదని చెప్పినా వారు వినిపించుకోలేదని, మీ ఆధార్ వివరాలతో ఖాతా ప్రారంభించారన్నారు. తాను జెట్‌ఎయిర్‌వేస్‌లో ప్రయాణం చేసానని, గుర్తింపుకోసం చూపించి ఉండవచ్చని చెప్పానని ఓస్వాల్ చెప్పారు. తనను డిజిటల్ కస్టడీలో ఉంచినట్లు చెప్పారన్నారు. పూర్తిగా సహకరిస్తే ఈకేసునుంచి రక్షిస్తామని చెప్పారని, ఆదిశగా సహకరించాలని కోరారు. విడియోకాల్‌లో రాహుల్‌గుప్తా అనే వ్యక్తి తాను ప్రధాన విచారణ అధికారిగా చెప్పుకున్నాడని, నిఘాకు సంబంధించిన 70 రూల్స్ చెప్పాడని అంతేకాకుండా ప్రాధాన్యతా క్రమంలో దర్యాప్తు వెంటనే పూర్తిచేయాలని కోరుతూ లేఖ ఇవ్వాలని కోరారన్నారు.

తన బాల్యం, విద్య, బిజినెస్ వివరాలు అన్నీ తెలుసుకు న్నారని, తన ఆస్తుల వివరాలు కూడా అడిగా రని, మా మేనేజర్‌ను అడిగి చెపుతానన్నారు. జాతీయ రహస్యాల చట్టంపరిధిలో కేసు ఉందని, ఎవ్వరికీ రివీల్ చేయవద్దంటూ బెదిరిం చారని, ఎవరికి చెప్పినా వెంటనే జైలుకుపోతా రన్నారు. సివిల్‌డ్రెస్‌లు వేసుకుని మెడలో ఐడి కార్డులు వేసుకున్నారని, వెనుకవైపు జాతీయ పతాకం కనిపించిందన్నారు. ఒక కోర్టురూమ్‌ను చూపించి చీఫ్‌జస్టిస్ డివైచంద్రచూడ్ ఈకేసు విచారణ చేస్తారని ఆదేశాలు జారీచేసారన్నారు. వాట్సాప్‌లో ఈ ఉత్తర్వులు పంపించారని, ఆ తర్వాత ఏడు కోట్లు వేరువేరు ఖాతాలకు డిపాజిట్ చేయాలని కోరారు. ఒక బోగస్ వారంట్‌ను కూడా ఓస్వాల్‌కు జారీ చేసారు. ఈడీ మోనోగ్రామ్, ఈడీ స్టాంపులు, ముంబయి పోలీస్ గుర్తులతో నీరాయ్‌కుమార్ సంతకంతో వచ్చిందని, ఇడి అసిస్టెంట్ డైరెక్టర్‌గా చెప్పుకున్నారని వివరించారు. మొత్తంగా దర్యాప్తు చేసిన ఆర్థికనేరాలు సైబర్ విభాగం మొత్తంగా 5.25కోట్లు రాబట్టగలిగారు. ఈ నేరంలో అంతర్‌రాష్ట్ర ముఠా ఉందని, ఇద్దరు నిందితులు అతను చౌదరి, ఆనంద్‌కుమార్‌లు అస్సాంలోని గువాహాతినుంచి అదుపులోకి తీసుకున్నామని, వీరిద్దరు చిరువ్యాపారులన్నారు.

ఆనంద్‌కుమార్ విచారణలో తనకు సొమ్ములు అవసరమని, ఒక గ్యాంగ్ సభ్యులు తన ఖాతాను వినియోగించుకుంటామని, గేమింగ్ బహుమతుల నిధులు వేస్తామని, ఇం దుకు సంబంధించి వాటా వస్తుందని చెప్పారన్నారు. వెంటనే తన ఖాతాకు 9 కోట్ల 20లక్షలు వచ్చాయని, రెండుకోట్లు ఇస్తామ న్నారని ఆశచూపించినట్లు నిందితుల్లో ఒకరు చెప్పారు. మాస్టర్‌మైండ్ బ్యాంకు ఉద్యోగి రుమి కలితా కోసం గాలింపు చేపట్టారు. నిమ్మి భట్టా చార్య, అలోక్‌రంగి, గులామ్ ముర్తజా, జకీర్‌ల కోసం కూడా వేట ప్రారంభించారు. డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ మోసం పారిశ్రామికవేత్తకు భారీ మొత్తం టోపీ వేయడం ఇదే మొదటిసారి అని ముంబయి సైబర్ పోలీసులు వివరించారు.



## సోనమ్ వాంగ్‌చుక్‌ను కలిసేందుకు వెళ్లిన ఢిల్లీ సిఎం అతిశీ

### అడ్డుకున్న పోలీసులు

**న్యూఢిల్లీ, అక్టోబరు1:** పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్, ఆయన మద్దతుదారులను పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే నిర్బంధంలో ఉన్న ఆయనను కలిసేందుకు వెళ్లిన ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీని పోలీసులు అడ్డుకున్నారు. ఈ మేరకు ఆప్ వర్గాలు వెల్లడించాయి. వాంగ్‌చుక్ ప్రారంభించిన యాత్ర లద్దాఖ్ నుంచి ఢిల్లీకి చేరుకునే క్రమంలో పోలీసులు చర్యలు తీసుకున్నారు. సింగు సరిహద్దులో ఢిల్లీ పోలీసులు వాంగ్‌చుక్‌తో సహా 120 మంది మద్దతుదారులను అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయాన్ని వాంగ్‌చుక్ స్వయంగా ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆయనను కలిసేందుకు సిఎం అతిశీ బవానా పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా ఆమెను పోలీసులు అడ్డుకున్నారు. కాగా సోనమ్ వాంగ్‌చుక్, ఇతర మద్దతుదారులు తమ డిమాండ్‌లను నెరవేర్చాలని గత నెల 1న లేహ్‌లో పాదయాత్ర ప్రారంభించారు. హిమాచల్‌ప్రదేశ్‌కు వారి పాదయాత్ర చేరుకున్నాక వాంగ్‌చుక్ తమ పాదయాత్ర ఉద్దేశాన్ని వెల్లడించారు. అయిదేళ్లక్రితం కేంద్రం తమకిచ్చిన వాగ్దానాన్ని గుర్తుచేసేందుకు ఈ పాదయాత్ర చేపట్టామన్నారు. ఇక వారి డిమాండ్‌లలో ప్రధానమైంది లద్దాఖ్‌ను రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్‌లో చేర్చడం. ఇది స్థానిక జనాభా, వారి భూమి, సాంస్కృతిక గుర్తింపును రక్షించేందుకు చట్టాన్ని రూపొందించేకు చట్టాన్ని రూపొందించే అధికారాన్ని ఇస్తుంది. వాంగ్‌చుక్‌ను అదుపులోకి తీసుకోవడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అభ్యంతరం వ్యక్తం చేశారు. పర్యావరణ, రాజ్యాంగ హక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతున్న సోనమ్ వాంగ్‌చుక్‌తో పాటు వందలమంది లద్దాఖీలను నిర్బంధించడం ఆమోదయోగ్యం కాదన్నారు. ఈ క్రమంలోనే ఆయనను కలిసేందుకు వెళ్లిన అతిశీని అడ్డుకున్నారు.



## లెబనాన్ సరిహద్దుల్లో 600 మంది భారత జవాన్లు..

### పరిశీలిస్తామన్న కేంద్రం

**బీరుట్, అక్టోబరు 1:** ఇజ్రాయెల్, హెచ్‌బొల్లా మధ్య యుద్ధం తీవ్రతరమవుతోంది. ఈ క్రమంలో ఇజ్రాయెల్, లెబనాన్ సరిహద్దుల్లో 600 మంది భారతీయ సైనికులను మోహరించినట్లు సెంటర్ ఫర్‌జాయింట్ వార్‌ఫేర్ స్టడీస్ మాజీ డైరెక్టర్ జనరల్ మేనేజర్ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణలో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణలో భాగంగా ఇజ్రాయెల్, లెబనాన్ సరిహద్దుల్లో 120 కిలోమీటర్ల బ్లూలైన్ వెంబడి 600 మంది భారతీయ సైనికులను మోహరించారు. మన సైనికుల భద్రత చాలా ముఖ్యమైనది. ఆ ప్రాంతం నుంచి మన సైన్యాన్ని వెనక్కి తీసుకోవడంపై భారత్ ఏకపక్షంగా నిర్ణయం తీసుకోలేదు. కానీ వారి శ్రేయస్సును తెలుసుకునేందుకు వారితో నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉంటుంది. పశ్చిమాసియాలో భారత్ వ్యూహాత్మక ప్రయోజనాలు బహుముఖంగా ఉన్నాయి. ఇజ్రాయెల్‌తో మన సంబంధం ప్రత్యేకించి రక్షణ రంగంలో ముఖ్యమైనది. అయితే ఈ వివాదంలో ఇరాన్ భారత్‌కు సంబంధించిన విషయాలను క్లిష్టతరం చేస్తుంది. మా కనెక్టివిటీ ప్రాజెక్టులు ముఖ్యంగా చబహార్ పోర్టుకు ఇరాన్ కీలకం అని ఆయన పేర్కొన్నారు. ఇక, ఈ యుద్ధం కారణంగా చమురు సరఫరాకు అంతరాయం కలిగిస్తే అది నేరుగా భారత్ ఆర్థికవృద్ధిని ప్రభావితం చేస్తుందని అశోక్‌కుమార్ అభిప్రాయపడ్డారు. పరిస్థితి మరింత క్షీణిస్తే గల్ఫ్‌లో పనిచేస్తున్న 9 మిలియన్ల మంది భారతీయుల శ్రేయస్సు ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. అదే విధంగా భారత్‌దేశీయ ఉత్పత్తులను రష్యా ఇతర వనరుల నుంచి దిగుమతులను పెంచడంతో సంభావ్య అంతరాలను తగ్గిస్తుందన్నారు. వివాదం ఎదురయ్యే ఏవైనా సవాళ్లను ఎదుర్కోవడానికి భారత్ దౌత్యపరంగా నిమగ్నమై ఉండాలన్నారు.

# సర్పంచ్ కుర్చీకి రూ.2 కోట్లు.. వేలం పాటతో ఎన్నిక!

**చండీగఢ్, అక్టోబరు1:** పంజాబ్‌లో మరికొన్ని రోజుల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే కొన్ని స్థానాలు ఏకగ్రీవమైనట్లు ప్రకటనలు వచ్చాయి. అయితే ఈ పోలింగ్ ప్రక్రియతో సంబంధం లేకుండా ఓ గ్రామంలో సర్పంచిని వేలం పాటలో ఎన్నుకోవటం గమనార్హం. ఇందులోఈ పదవి ఏకంగా రూ.2కోట్లు పలకడం తీవ్ర చర్చనీయాంశమైంది. గురుదాస్‌పుర్‌లోని హర్దోవల్ కలన్ గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఊరి సర్పంచి పదవి కోసం వేలం పాట నిర్వహించారు. రూ.50 లక్షలతో వేలం మొదలవగా స్థానిక బిజెపి నేత ఆత్మాసింగ్ ఏకంగా రూ.2 కోట్లు పాడారు. గ్రామానికి ఎవరు ఎక్కువ నిధులు ఇస్తారో వారినే సర్పంచిగా ఎన్నుకుంటారని సదరు నేత చెబుతున్నారు. వేలం పాటకు గడువు ముగిసింది. ఇప్పటివరకు ఆత్మాసింగ్ మాత్రమే అత్యధిక బిడ్డింగ్ వేయడంతో ఆయననే సర్పంచ్‌గా ఏకగ్రీవం చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ వేలం పాట ఎన్నికపై రాజకీయంగా తీవ్ర దుమారం మొదలైంది. ఇది బహిరంగ అవినీతి. ఇలాంటి ఎన్నిక అధికారికం కాదు. దీనిపై దర్యాప్తు చేసి బాధ్యులను జైలుకు పంపాలి అని కాంగ్రెస్ నేత ఒకరు డిమాండ్ చేశారు. ఇది వివాదాస్పదం కావడంతో దీనిపై దర్యాప్తుకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మరోవైపు సర్పంచి ఎన్నికకు ఆత్మాసింగ్ నామినేషన్ దాఖలు చేయడం గమనార్హం.

అయితే పంచాయతీ ఎన్నికల్లో సర్పంచి పదవికి ఇలా వేలంపాట నిర్వహించడం ఇదే తొలిసారికాదట. ఇటీవల బఠిండాలోని గెహ్రి బత్తార్ గ్రామంలోనూ ఇలాగే వేలం ప్రక్రియ నిర్వహించగా అత్యధికంగా రూ.60 లక్షలు పలికినట్లు వార్తలు వచ్చాయి. అయితే విజేతపై అక్కడ ఇంకా నిర్ణయం తీసుకోలేదని సమాచారం. పంజాబ్ వ్యాప్తంగా 13,237 సర్పంచి స్థానాలకు అక్టోబర్ 15న ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్లను సమర్పించేందుకు అక్టోబర్ 4వ తేదీ తుది గడువు. పోలింగ్ ముగిసిన తర్వాతే ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడించనున్నారు.

# ఆ భూములు వెనక్కి ఇచ్చేస్తున్నా

## సిద్దరామయ్య భార్య వెల్లడి



**బెంగళూరు, అక్టోబరు 1:** ముడా కుంభకోణం వ్యవహారం కర్ణాటక సిఎం సిద్ధరామయ్యను ముప్పుతిప్పలు పెడుతున్న వేళ ఆయన సతీమణి పార్వతి సంచలన నిర్ణయం తీసుకున్నారు. తమ భూములను తిరిగి ముడా సంస్థకు ఇచ్చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయంపై ముఖ్యమంత్రి స్పందించారు. రాజకీయ విద్వేషాలు, కుట్రలకు తన భార్య బాధితురాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనా ఆమె నిర్ణయాన్ని గౌరవిస్తున్నట్లు తెలిపారు. ముడా స్థలాల కేటాయింపులో భాగంగా మాకు వచ్చిన భూములను నా భార్య పార్వతి తిరిగి ఇచ్చేసింది. దీనిపై ప్రతిపక్షాలు తప్పుడు ఫిర్యాదులు సృష్టించి నా కుటుంబాన్ని వివాదంలోకి లాగారు. ఈ విషయం రాష్ట్ర ప్రజలకు కూడా తెలుసు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడాలన్నదే నా సిద్ధాంతం. కానీ నాపై జరుగుతున్న ఈ రాజకీయ కుట్రలు చూసి నా భార్య ఆవేదన చెందింది. అందుకే భూములను తిరిగి ఇవ్వాలని నిర్ణయించుకుంది. ఇది నాకు ఆశ్చర్యం కలిగించినప్పటికీ ఆమె నిర్ణయాన్ని నేను గౌరవిస్తున్నా. నాలుగు దశాబ్దాల నా రాజకీయాల్లో ఎలాంటి జోక్యం చేసుకోకుండా కుటుంబ బాధ్యతలకే పరిమితమైన నా భార్య ఇప్పుడు ఇలాంటి విద్వేష రాజకీయాలకు గురై మానసిక క్షోభను అనుభవిస్తోంది అని సిద్ధరామయ్య సుదీర్ఘ పోస్టు చేశారు. ముడా వివాదానికి సంబంధించి సిద్ధరామయ్యపై ఇడి కేసు నమోదు చేసిన వేళ ఆయన భార్య సోమవారం ఓ లేఖ విడుదల చేశారు. అవినీతి మరకలేని తన భర్త రాజకీయ జీవితానికి ముప్పు తెస్తున్న ముడాకు చెందిన 14 ప్లాట్లు తిరిగి అదే సంస్థకు ఇచ్చేసున్నట్లు ఆమె ప్రకటించారు. మా అన్నయ్య పసుపు కుంకుమల కింద ఇచ్చిన ఈ ప్లాట్లు ఇంత రాద్ధాంతం చేస్తాయని ఊహించలేదు. నా భర్త గౌరవం, ఘనతకు మించి ఈ ఆదస్తులు పెద్దవి కావు. ఇన్నేళ్లు ఆయన అధికారం నుంచి ఏమీ ఆశించని మాకు ఈ ఆస్తులు తృణప్రాయం. అందుకే ఈ స్థలాలను తిరిగి ముడాకు అప్పగిస్తున్నా. ఈ విషయంలో నా భర్త అభిప్రాయం ఏమిటో తెలియదు. నా కుటుంబ సభ్యులతోనూ చర్చించకుండానే నాకు నేనుగా తీసుకున్న నిర్ణయమిది. ఈ ఆరోపణలు వినిపిం చిన రోజే ఈ నిర్ణయం తీసుకున్నా. అవసర మయితే దర్యాప్తుకు సహకరిస్తా. రాజకీయ రంగానికి దూరంగా ఉండే నాలాంటి ఆడవాళ్లను వివాదాల్లోకి లాగొద్దు అని ఆమె ఆ లేఖలో పేర్కొన్నారు. మరోవైపు, ఈ పరిణామాలపై ముడా కమిషనర్ స్పందించారు. ముడా ఆస్తు లను ఎవరైనా వెనక్కి ఇచ్చేస్తే మేం తీసుకుంటాం. దీనిపై మేం చర్చలు జరుపుతున్నాం అనివెల్లడించారు.

# న్యాయం కంటే స్వేచ్ఛనే ఎంచుకున్నా: వికీలీక్స్ అసాంజె




**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** అమెరికా సైనిక రహస్యాలను బహిర్గతం చేశాడన్న ఆరోపణలపై జైల్లో ఉన్న వికీలీక్స్ వ్యవస్థాపకుడు జూలియన్ అసాంజె ఈ ఏడాది జూన్‌లో విడుదలైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తొలిసారి మాట్లాడిన ఆయన తన స్వేచ్ఛను రక్షించేందుకు న్యాయ, చట్టపరమైన ప్రయత్నాలు సరిపోలేదని, అందుకే అమెరికా గూఢచర్య ఆరోపణలపై తన నేరాన్ని అంగీకరించారన్నారు. ఐరోపా పార్లమెంట్ చట్టసభ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించిన ఆయన పలు కారణాలతో తాను జైలు నుంచి విడుదల కాలేదని, జర్నలిజం నేరాన్ని అంగీకరించినందునే తనకు స్వేచ్ఛ లభించిందన్నారు. నేను చివరకు అవాస్తవిక న్యాయం కంటే స్వేచ్ఛను ఎంచుకున్నా. జర్నలిజం, విశ్వసనీయ వర్గాల నుంచి సమాచార సేకరణ, వాటిని బహిర్గతం చేశానని అంగీకరించినందునే జైలు జీవితం నుంచి విముక్తి లభించింది. జర్నలిజం నేరం కాదు. స్వేచ్ఛాయుత, సమాచార సమాజానికి మూలస్తంభం. ముఖ్య అంశం ఏమిటంటే తమ విధులను నిర్వర్తిస్తున్నందుకు జర్నలిస్టులను విచారించవద్దు అని ఐరోపా కౌన్సిల్‌లోని న్యాయ, మానవహక్కుల వ్యవహారాల కమిటీ ముందు జూలియన్ అసాంజె చెప్పారు. స్వేచ్ఛా దీపం ఆరిపోకుండా, సత్యాన్వేషణ కొనసాగేలా, కొందరి ప్రయోజనం కోసం ఎందరో గొంతుకలను అణచివేయకుండా చూసేందుకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

2006లో వికీలీక్స్‌ను స్థాపించిన ఆస్ట్రేలియాకు చెందిన అసాంజె దాని ద్వారా అమెరికాకు సంబంధించిన అనేక సైనిక రహస్యాలను బయటపెట్టారు. ఇరాక్, అప్ఘన్‌లో అమెరికా సైన్యం దారుణాలు, మానవహక్కుల ఉల్లంఘనకు సంబంధించి కీలక సమాచారాన్ని బయటపెట్టడం సంచలనం రేపింది. దీంతో అమెరికా నుంచి ప్రాణభయం ఉందన్న కారణంతో లండన్‌లోని ఈక్వెడార్ రాయబార కార్యాలయంలో అసాంజె కొన్నేళ్లు ఆశ్రయం పొందారు. ఈక్వెడార్ ఆశ్రయాన్ని విరమించుకున్న తర్వాత బ్రిటన్ పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం లండన్ జైల్లో ఉన్న ఆయన అమెరికాతో ఒప్పందంలో భాగంగా తన నేరాన్ని అంగీకరించడంతో ఏడాది జూన్‌లో విడుదలయ్యారు.

2-10Pg6exHMNWJQE.qxd:2-10Pg6exHMNWJQE.qxd 01/01/01 9:50 AM Page 1





# ఇష్టారాజ్యంగా బదలీలు చేస్తే మేము చూస్తూ ఊరుకోవాలా?

## ఆనం అరుణమ్మ ఫైర్

### వాడి వేడిగా జడ్పి ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మీడియా సమావేశం

**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 1, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా జడ్పి ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ నూతన జిల్లా పరిషత్ కార్యాలయంలోని ఛైర్ పర్సన్ చాంబర్‌లో పత్రిక విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పి ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ ఆగస్టు 17వ తేది నా బదిల కోసం రాష్ట్ర ప్రభుత్వం జిఓ విడుదల చేసిందని అందుకు సంబందించి నెల్లూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన బదిలీలలో గత సిఈవో కన్నమ నాయుడు, గత డిప్యూటీ సిఈవో బి. చిరంజీవి బదిలీలలో భాగంగా ఎంపిడివోల బదిలీలను తమ దృష్టిలో ఉంచి నోట్ ఫైల్ పై అప్రూవల్ తీసుకోవడం జరిగిందని తెలిపారు. పరిపాలన అధికారులు సీనియర్ నాయకులు, జూనియర్ సహాయకులు మిగతా సిబ్బంది యొక్క నోట్ ఫైల్ తమ వద్దకు అప్రూవల్‌కు పెట్టలేదని ఆ విషయం అడగగా ఫైల్ పంపిస్తామని చెప్పి పంపకుండా పరిపాలన అధికారులు సీనియర్ నాయకులు బదిలీలు సిఈవో, డిప్యూటీ సిఈవో కొత్తగా నియమింపబడి వారిని కూడా వారి వ్యక్తిగత అవసరాలను బదిలీల జీవో తర్వాత పదోన్నతి పొందిన ఉద్యోగస్తులను కూడా ఆ బదిలీలో చేర్చడం జరిగిందని ఛైర్ పర్సన్ తెలియజేశారు. ఈ విషయం అడిగినందుకు గాను బదిలీల నోట్ ఫైల్ అధ్యక్షులుకి పెట్టకుండా వారే బదిలీలు చేసి అధ్యక్షులు సంతకం లేకుండా నోట్ ఫైల్‌ను బదిలీల ఉత్తర్వులు ఇచ్చేందుకు ఆదేశించారు. ప్రతి ఒక్క నోట్ ఫైల్ పై జడ్పీ ఛైర్ పర్సన్ సంతకం తప్పనిసరిగా ఉండాలని లేకుంటే ఆ నోట్ ఫైల్ చెల్లుబాటు కాదని అరుణమ్మ తెలిపారు. పంచాయితీ రాజ్ వ్యవస్థ గౌరవాన్ని భంగం కలిగించిన వారి చర్యలను ఖండిస్తూ వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్‌ని, పంచాయితీరాజ్ కమిషనర్, పంచాయితీరాజ్ శాఖ వారి దృష్టికి లేఖలు ద్వారా తెలియజేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎవరైతే అధికారులు ఈ అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన బదిలీలను రద్దు చేయవల్సిందిగా కోరారు. యధావిధిగా జడ్పి ఛైర్ పర్సన్‌కి, రాజ్యాంగ బద్ధంగా సంప్రదించిన అధికారులను యధావిధిగా కొనసాగించాలని జడ్పి ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ ఈ సమావేశంలో తెలియజేశారు. ఈ సమావేశంలో మర్రిపాడు జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, కొండాపురం జడ్పిటిసి వెంకట్రావు, ఆత్మకూరు జడ్పిటిసి ప్రసన్న, గూడూరు జడ్పిటిసి యామిని, పెళ్లకూరు జడ్పిటిసి ప్రిస్కిల్లా, తదితరులు పాల్గొన్నారు.

# కల్తీనెయ్యి ఘటనలో 'సిట్' విచారణకు బ్రేక్!

### - అందరి దృష్టి సుప్రీంకోర్టు రేపటి తీర్పుపైనే

**తిరుమల,అక్టోబర్ 01ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు... ఏడు కొండల వేంకటేశ్వర స్వామి లడ్డూప్రసాదం తయారీలో వాడిన నెయ్యి కల్తీ అయ్యిందనే వివాదం రేగడంతో విచారణకు రాష్ట్రప్రభుత్వం నియమించిన "ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)' 'బ్రేక్ పడింది. భక్తుల మనోభావాలతో ముడిపడిన ఈ కల్తీనెయ్యికేసులో ఆధారాలు లేవనే నెపంతో సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యలతో దర్యాప్తు వేగవంతం చేసిన సిట్ అధికారాలకు తాత్కాలికంగా నిలుపుదలచేస్తూ స్వయంగా రాష్ట్ర డిజిపి సిహెచ్.ద్వారకతిరుమలరావు మంగళవారం మధ్యాహ్నం తిరుమలలో కీలక ప్రకటన చేశారు. మూడురోజులు సిట్ విచారణనుండి తప్పుకుందన్నారు. ఆ తరువాత 3వతేదీ గురువారం సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చే తీర్పు ఆధారంగా కల్తీనెయ్యి ఘటనపై సిట్ బృందంలోని అధికారులు దర్యాప్తు చేయాలా? స్వయంప్రతిపత్తసంస్థ(సిబిఐగానీ, సిట్టింగ్ జడ్జితో)తో విచారణ చేయిస్తారా అనేది తెలుస్తుందని అన్నారు. డిజిపి స్వయం ప్రకటనతో కల్తీనెయ్యి బాగోతంపై విచారణ ఆగిపోయినట్లేనని టిటిడి వర్గాల్లో అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యలపై వైసిపి నాయకులు సానుకూలంగా స్పందించి ,కల్తీనెయ్యి బాగోతంలో జంతువుల కొవ్వులు కలపడం, ఇతరత్రా ఆహారపదార్థాల నూనె కలిపారనే ఆరోపణలు తప్పని వ్యాఖ్యలు చేస్తున్నారు. అయితే సుప్రీంకోర్టు వ్యాఖ్యలకు అనుగుణంగా టిటిడిలో కల్తీనెయ్యి కేసు విచారణను స్టాప్ చేశామని కొన్నిగంటల్లోనే మంగళవారం మధ్యాహ్నం డిజిపి కీలక ప్రకటన ఇప్పుడు టిటిడి ,శ్రీవారిభక్తుల్లో పలు రకాల అనుమానాలకు చర్చకు దారితీసింది. సుప్రీంకోర్టులో గురువారం విచారణ చేపట్టి వెలువడించనున్న తీర్పు ఇప్పుడు కీలకంగా మారింది. తిరుమల వేంకటేశ్వరస్వామి లడ్డూవిషయంలో రాజకీయాలు చేయొద్దంటూ సుప్రీంకోర్టు రాష్ట్రప్రభుత్వానికి సూచించడం మరింత ప్రత్యేకతగా మారింది. ఇప్పుడు కల్తీనెయ్యిఘటనపై గత మూడురోజులుగా సిట్ బృందంలోని గుంటూరు ఐజి సర్వశ్రేష్టిత్రిపాఠి, విశాఖపట్నం డిఐజి గోపీనాథజెట్టీ, కడప జిల్లా ఎస్పీ వి,హర్షవర్ధనరాజు,తిరుపతి అడిషనల్ ఎస్పీ వెంకట్రావు, ముగ్గురు డిఎస్పీలు, నలుగురు సిఐలు తిరుపతి,తిరుమలలో టిటిడికి సంబంధించి నెయ్యి కొనుగోళ్లకు టెండర్లు పిలవడం, టెండర్లలో పాల్గొన్న పాలడైరీ యజమానులు, కాంట్రాక్టర్లు, పాలడైరీల సామర్థ్యం, నెయ్యిట్యాంకర్లు సరఫరా, టిటిడి మార్కెటింగ్ గిడ్డంగులు తనిఖీ తదితర అంశాలపై దృష్టి సారించారు. వీటిపై సంబంధిత విభాగం అధికారులు, ఉద్యోగులను విచారణ చేసి కీలకమైన సమాచారం కూడా రాబట్టారు. ఇదే సమయంలో పోటులో పనిచేసే వైష్ణవ బ్రాహ్మణులు ,తమిళనాడులోని దిండిగల్ ఏఆర్ డైరీ పరిస్థితులపై అధ్యయనం చేశారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టును పలువురు ఆశ్రయించడంతో విచారణ చేసి కల్తీనెయ్యి ఘటనపై ధర్మాసనం చేసిన వ్యాఖ్యలతో సిట్ దర్యాప్తు కొనసాగిస్తే తలెత్తే పరిణామాలపై ఊహించిన ప్రభుత్వం వెంటనే తాత్కాలికంగా విచారణకు బ్రేక్ వేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలు, రాష్ట్రప్రభుత్వం న్యాయవాదులు చేసిన సూచనలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు డిజిపి తెలిపారు. గురువారం చేపట్టే విచారణతో ఇచ్చే తీర్పుపై సిట్ దర్యాప్తు ఆధారపడి ఉంటుందని ఆయన తేల్చేశారు. మరోవైపు రాష్ట్రప్రభుత్వం కూడా ఎంతో పవిత్రమైన లడ్డూల తయారీలో జంతువుల కొవ్వునూనె కలిపి కల్తీనెయ్యి వినియోగించారని దీనిపై సిబిఐ దర్యాప్తుకు అభ్యంతరాలు లేవని సూచాయప్రాయంగా అభిప్రాయాన్ని స్పష్టం చేసిన సమయంలో సిట్ దర్యాప్తు నిలుపుదల మాత్రం కొంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఇదే విష యంపై సుప్రీంకోర్టు వ్యాఖ్య లతో..."కింకర్తవ్యం ఏమిటీ! ?కల్తీనెయ్యి వివాదం విచారణ లో "సిట్"కు ప్రత్యామ్నాయం వస్తుందా?? అనే ప్రత్యేక కథనం "వార్త"మంగళవారం ప్రచు రించింది. ఇదే నిజం చేస్తూ డిజిపి ద్వారక తిరుమల రావు కీలక ప్రకటన స్పష్టత నిచ్చింది. ఇప్పుడు తిరుమలలో దేవుని లడ్డూల తయారీలో నాణ్యతతో నెయ్యి వినియోగి స్తుండటంతో 3.50లక్షల లడ్డూలు రుచిగా, నాణ్యతగా ఉన్నాయని లక్షలాదిమంది శ్రీవారి భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంలో కల్తీనెయ్యి కారణంగానే లడ్డూల నాణ్యత లేదని, రుచి తగ్గిందనే భక్తులు ఆరోపణలు,ఫిర్యాదులు కోకొల్లలుగా చేసిన విషయం విదితమే. కల్తీనెయ్యి ఘటనపై సుప్రీంకోర్టు ధర్మాసనం కేసు పూర్వా పరాలు పరిశీలించి, విచారణ అనంతరం వెలు వడించనున్న తీర్పుదేశంలోని శ్రీవారి భక్తుల్లోనేగాక తిరుమలతిరుపతి దేవస్థానం ఉద్యోగుల్లో కూడా ఉత్కంఠగా మారింది.




# తిరుమల సమాచారం

## బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా
## కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుమల,అక్టోబర్ 01ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో సాలకట్ల బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు మహాయజ్ఞంలా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆలయం అంతటా సుగంధపరిమళ ద్రవ్యంతో శుద్ధి చేశారు. ఉదయం 6గంటల నుండి 11గంటల వరకు సాగిన ఈ మహాయజ్ఞంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు దంపతులు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ గౌతమి, సివిఎస్ఒ శ్రీధర్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, పేష్కార్ రామకృష్ణ, విఎస్ఒలు ఎస్వీవి రామ్‌కుమార్, సురేంద్ర,ఉద్యోగులు పాల్గొని ఆలయంలోపల బంగారువాకిలి నుండి ఉప ఆలయాలు, మహద్వారం వరకు నీటితో శుభ్రంగా కడిగారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పరిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా సంప్రోక్షణ చేశారు. ఉదయం 10గంటలకు సర్వదర్శనం భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈసందర్భంగా ఆలయంలో జరగాల్సిన అష్టదళపాదపద్మారాధన సేవ రద్దయ్యింది.

# పొన్నేరీ భూముల్లో తాటి చెట్లు తొలగించాలి

### ఆలయ ఆస్తుల పరిరక్షణే లక్ష్యం, భూములను పరిశీలించిన ఇఒ

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన భూములకు పొన్నేరి భూములు కోట్లు రూపాయలు విలువ చేస్తాయని అభిప్రాయపడ్డారు. వాటిని కాపాడటానికి మంగళవారం తిరుపతి ఆర్‌జెసి శ్రీకాళహస్తీశ్వరాలయ కార్యనిర్వహాణాధికారి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్, ఇఇ మురళీధర్‌రెడ్డి,ఎఇఒ సతీష్‌మాలిక్‌లు పొన్నేంరి భూములను పరిశీలించారు. అక్కడ రెవెన్యూ అధికారి,గ్రామ సర్పంచ్‌లతో కలసి పరిశీలించారు. ఆలయ ఆస్తుల పరిరక్షనే లక్ష్యంగా పని చేస్తామన్నారు. పొన్నేరి భూములు విలువైనవని వాటిని కాపాడటానికి ఎంతో భారంగా మారిందని అభిప్రాయపడ్డారు. అక్కడ ఉన్న తాటిచెట్లు ఫలసాయాన్ని ఇవ్వటం లేదని,ఆలయానికి ఎలాంటి ఆదాయాలుండటం లేదన్నారు.



పొన్నేరి భూములను పరిశీలిస్తున్న ఇఓ చంద్రశేఖర్ ఆజాద్,పక్కన ఇఇ మురళీధర్ రెడ్డి

**పొన్నేరి భూముల పరిరక్షణకు చర్యలు : ఇఓ** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన పొన్నేరి భూముల పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ వివరించారు. ఈ భూములకు సంబంధించి తాను స్వతహాగా పరిశించినట్లు తెలిపారు. ఇక్కడ భూముల విలువ కోట్లలో ఉంది. అయితే ఇక్కడ భూముల పక్కన పోర్టులు ఉండటంతో భూముల విలువ పెంచటానికి మధ్యలో 60అడుగుల రోడ్డుకు గతంలో అనుమతించినట్లు రికార్డులున్నాయని తెలిపారు. దీంతో భూముల విలువ అంచనా కట్టలేకున్నామన్నారు. కాగా తమ భూముల్లో 'తాటి చెట్లు' తొలగించాల్సి ఉందన్నారు. అవి తొలగిస్తే భూముల ద్వారా కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందన్నారు.

# పుణ్యక్షేత్రంలో ముస్తాబౌతున్న వాసవి అమ్మవారి ఆలయాలు

## రూ.30లక్షలతో మెట్లదారి పైకప్పు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో నవరాత్రి మహోత్సవాలకు ముస్తాబౌతుంది. ఈ ఏడాది శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి గెలిచిన తరువాత వచ్చే మొదటి బ్రహ్మోత్సవాలు కాబట్టి భారీ ఎత్తున నిర్వహించాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. దాంతో అధికారులు పరుగులు తీస్తున్నారు. కనకదుర్గమ్మ ఆలయానికి వెళ్ళు మెట్లు దారిపై భక్తుల సౌకర్యార్థం ఎండలైనా వానలైనా ఇబ్బంది లేకుండా రూఫ్ వేస్తున్నారు. దాంతో ప్రత్యేక ఆకర్షణగా ఉంది. ఆలయానికి అనుబంధంగా ఉన్న అమ్మవారి ఆలయాలైన ముత్యాలమ్మగుడి, బంగారమ్మ గుడి, ఆలయంలోని మూలవిరాట్టు ముందు బొమ్మల కొలువును ప్రత్యేకాకర్షణలతో తీర్చి దిద్దాలని ఆదేశించారు. ఈ ఏర్పాట్లలో ఆలయ సిబ్బంది తలమునకలై ఉన్నారు.

**వాసవి అమ్మవారి ఆలయాలు ముస్తాబు:** శ్రీకాళహస్తిలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయాలు దసరా ఉత్సవాలకు ముస్తాబౌతున్నాయి. పట్టణంలోని బహాదూరుపేట, కొత్తపేట, బజారువీధుల్లో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవార్ల ఆలయాలు ఉన్నాయి. ఇక్కడ నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించుటకు ఏర్పాట్లు పూర్తి చేసారు. ఇప్పటికే ఈ ఆలయం వద్ద పెద్ద పెద్ద చలువ పందిళ్లు విద్యుత్ దీపాలతో ముస్తాబు చేసారు. ఉత్సవాల్లో ఏ రోజు ఏ రోజు ఏ అలంకారం చేయాలో ఖరారు చేసారు. ఈ ఆలయాల్లో పాలకమండలితో పాటు వాసవి మహిళా సంఘం వాసవి యువజన సంఘం సంయుక్తంగా కార్యక్రమాలను విజయవంతం చేయటానికి ప్రణాళికలు రూపొందించారు.

**కనకాచలంపై ప్రత్యేక ఏర్పాట్లు:** దసరా ఉత్సవాలు శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న కనకాచలంపై వేలాది మంది మహిళా భక్తులు పాల్గొంటారు. ఇక్కడ ప్రత్యేక ఏర్పాట్లును మంగళవారం ఆలయ ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ ఇఇ మురళీధర్‌రెడ్డితోనూ దేవస్థానం అధికారులతో కలసి పరిశీలించారు. ఎండా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మెట్లకు రూ.30లక్షలతో రూఫింగ్ చేయిస్తున్నారు. ఈ పనులు దాదాపూ పూర్తి కావచ్చింది. అలాగే కొండపై వెలసిన అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ దీపాల కాంతితో ముస్తాబు చేసారు. కూలింగ్ పేయింటింగ్ వేయించారు. కొండపైనే కాకుండా మార్గమధ్యలో మండపం వద్ద కూడా మంచినీరు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కొండపైకి వచ్చే భక్తులు దర్శనానికి ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మంచినీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని దేవస్థానం సిబ్బందికి ఆదేశించారు. అంతేకాక పొంగళ్ళు పెట్టుకునే భక్తులకు అభిషేకాల్లో పాల్గొనే వారికి సాధారణ దర్శనం చేసుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక క్యూలు ఏర్పాటు చేయాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆదేశాల అమలుకు అధికారులు పరుగులు తీస్తున్నారు.



దుర్గమ్మకొండపైకి వెళ్ళె మెట్లపై రూఫ్ ఏర్పాటు చేస్తున్న దృశ్యం

# సిట్ కొనసాగుతుందా? సిబిఐ వస్తుందా!

**తిరుమల,అక్టోబర్ 01ప్రభాతవార్తప్రతినిధి:** కోట్లాదిమంది హిందు భక్తులు పవిత్రంగా,విశ్వాసంతో మొక్కి పూజించే తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో సమానంగా భావించే లడ్డూప్రసాదాల తయారీలో జంతువుల కొవ్వునూనెతో కల్తీనెయ్యి వాడారనే విషయం శ్రీవారి భక్తులను కలవరపెట్టింది. ఈ సంచలన అంశంతో కేవలం ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల్లోనేగాక టిటిడి ఉద్యోగుల్లో కూడా అలజడి రేకెత్తించింది. అదే సమయంలో రాష్ట్రప్రభుత్వం కూడా కొన్ని ఆధారాలతో లడ్డూలకు కల్తీనెయ్యి వాడారని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారి మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. రెండువారాలుగా కల్తీనెయ్యిఘటన దేశవ్యాప్తంగా అన్ని రాజకీయపార్టీలను ,శ్రీవారిభక్తులను ఊపేస్తోంది. దీనిపై నిజానిజాలు తేల్చేందుకు ప్రభుత్వం టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి నుండి కల్తీనెయ్యి ఎలా జరిగింది, ఎప్పుడు, ఏ సంస్థ టెండర్‌దారుడు సరఫరా చేసిన నెయ్యిలో జంతువుల కొవ్వునూనె, ఇతరత్రా పదార్థాల నూనె కలిపారనే వివరాలు సేకరించింది. ఈ కల్తీనెయ్యి పరీక్షలను గుజరాత్‌లోని ఎన్‌డిడిబి ల్యాబరేటరీ(పరిశోధనశాల)నుండి సేకరించారు. ఈ ఫలితాల్లో నెయ్యికల్తీ అయిన మాట వాస్తవమేనని, అయితే కొన్ని రకాల ఆహారపదార్థాల నూనెలు కలిపారనేది టిటిడి అధికారులు వెల్లడించారు. ఇప్పుడు ఆ పరీక్షా ఫలితాల నివేదికలతో బాటు కల్తీనెయ్యితో తయారుచేసిన లడ్డూలను కూడా గుజరాత్‌లోని ల్యాబ్‌లోనే పరీక్షించి రిపోర్టులు తెప్పించుకున్నారనేది విశ్వసనీయ సమాచారం. ఈ అంశంపై టిటిడి వర్గాల్లో కూడా బలమైన విషయం చర్చజరుగుతోంది. కల్తీనెయ్యి లడ్డూలను కూడా గతంలోనే టిటిడి అధికారులు పరీక్షలకు పంపారనేది ఇప్పుడు గుప్పుమంటున్న విషయం. ఈ నివేదికలు ఆధారంగానే కల్తీనెయ్యి బాగోతం వెలుగు చూసిందనేది ఇప్పుడు టిటిడి వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనం తరువాత అంతే పవిత్రంగా భావించే తిరుమల లడ్డూప్రసాదం తయారీలో గత ప్రభుత్వంలోని టిటిడి అధికారులు ,పోటులో కార్మికులు జంతువుల కొవ్వునూనె వాడారనే ఆరోపణలపై ఏర్పాటైన సిట్ తమస్థాయిలో గత మూడురోజులుగా విచారణ వేగవంతంచేసింది. సిట్ బృందంలోని ఐజి సర్వశ్రేష్టత్రిపాఠి, డిఐజి గోపీనాథజెట్టీ, ఎస్పీ హర్షవర్ధనరాజుతోబాటు మరో ఆరుమంది సభ్యులు కల్తీనెయ్యి బాగోతంపై అన్ని కోణాల్లో విచారణ చేసి కీలక ఆధారాలు సేకరించారని తెలుస్తోంది. తిరుమల లడ్డూప్రసాదం తయారీలో మంచిశెనగపప్పు, జీడిపప్పు, చక్కెర, ఎండుద్రాక్ష, యాలకులు, కలకండ, పచ్చకర్పూరం తదితర మిశ్రమాలను వినియోగిస్తారు. లడ్డూధర 50రూపాయలు పెంచినా నాణ్యత లేదనేది గత ఐదేళ్ళలో భక్తుల అపరిమిత ఆరోపణలు. 175గ్రాముల బరువున్న లడ్డూలు గతంలోనే రోజుకు 3.50లక్షల వరకు తయారుచేశారు. 2021వ సంవత్సరం మార్చివరకు టిటిడికి లడ్డూల కోసం కర్నాటక మిల్క్‌ఫెరేడషన్‌కు చెందిన కెఎంఎఫ్ నందిని బ్రాండ్ నెయ్యి సరఫరా చేసింది. 2021 మార్చిలో జరిగిన టెండర్లలో నందిని ఎల్ 3గా నిలిచింది. అయినా ఎల్ 1, ఎల్ 2 కేటగిరిలో టిటిడికి అవసరమైన నెయ్యిలో కెఎంఎఫ్ 20శాతం సరఫరా చేసిందని టిటిడి వెల్లడి. ఆపై ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రీమియర్ ఎల్ 1,ఎల్ 2 ఆల్ఫా కంపెనీలు నెయ్యి సరఫరా చేసే టెండర్ దక్కించుకున్నాయి. తిరుమలలో లడ్డూ తయారీకి ప్రతిరోజూ 500లీటర్ల వరకు నెయ్యిని వినియోగిస్తుంది. ఇ ప్రొక్యూర్‌మెంట్ ద్వారా నెయ్యి సరఫరా చేసుకునే టిటిడి నెయ్యినాణ్యత పరీక్ష ల్యాబ్ తిరుమలలోనే ఉంది.

తిరుమల లడ్డూలను నాణ్యతగా, రుచిగా తయారుచేయడంలో పోటువిభాగం కీలకం. అందిన ముడిసరుకులతో నాణ్యతగా, రుచిగా తయారుచేసేది వైష్ణవబ్రాహ్మణులే. పోటుపై తొలిరోజునుండే సిట్ బృందం దృష్టి సారించింది. లడ్డూ తయారీలో బూందీ కీలకం, ఇందుకు వినియోగించే నెయ్యి. శనగపిండి, యాలకులు, జీడిపప్పు, ఎండుద్రాక్ష, కుంకుమపువ్వు ఇలా వాటిని ఎక్కడ నుండి సరఫరా చేస్తున్నారన్నారు.



# రేపు తాడిపత్రికి జెసి ప్రభాకర్‌రెడ్డి రాక

### - దసరా తర్వాత వెళ్తానంటున్న కేతిరెడ్డి పెద్దారెడ్డి - వేడెక్కనున్న తాడిపత్రి రాజకీయం

**అనంతపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా తాడిపత్రిలో మళ్లీ రాజకీయం వేడెక్కే పరిస్థితులు కనిపిస్తున్నాయి. మాజీ ఎమ్మెలే , తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి ఈ నెల మూడో తేదిన తాడిపత్రికి వస్తున్నారు. రెండు నెలల తర్వాత జెసి ప్రభాకర్‌రెడ్డి జిల్లాకు వస్తుండడంతో జిల్లా సరిహద్దు ప్రాంతమన గుత్తి సమీపంలోని బాటలో శుక్లమ గుడి వద్ద భారీ స్వాగతానికి ఆయన మద్దతు దారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జేసి ప్రభాకర్‌రెడ్డికి కొన్నేళ్ల క్రింద బైపాస్ సర్జరీ చేయించుకున్నారు. రెండు నెలల కింద మళ్లీ గుండె సమస్యలు రావడంతో స్టంట్‌లు వేయించుకున్నట్లు తెలిసింది. కొంత కాలం విశ్రాంతి తీసుకోవాలని వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌లోనే గత రెండు నెలల నుంచి విశ్రాంతి తీసుకుంటున్నారు. అప్పుడప్పుడు వీడియో సందేశాల ద్వారా తాడిపత్రి ప్రాంతం గురించి, రాజకీయాలు గురించి జేసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చారు.




వేదికపై ముఖ్య అతిథి బిఐఎస్ బి సుబ్రహ్మణ్యం రెడ్డి, బిఐఎస్ అధికారులు

# తిరుపతిలో ప్రపంచ ప్రమాణాల దినోత్సవం

**విజయవాడ, అక్టోబర్ 1, ప్రభాత'వార్త' :** బిఐఎస్ విజయవాడ బ్రాంచ్ ఆఫీస్ మంగళవారం తిరుపతిలోని ఏకాంత్‌బ్లిస్‌లో ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని వైభవంగానిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన మా షేర్డ్ విజన్ ఫర్ ఏ బెటర్ సస్టైనబుల్ డెవలెప్‌మెంట్ గోల్ 9 ఇండస్ట్రీ, ఇన్నోవేషన్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అనే అంశంపై సాంకేతిక సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిడిఆర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ చైర్మన్ బి సుబ్రహ్మణ్యరెడ్డి పాల్గొని బిఐఎస్ ప్రాధాన్యతను ప్రస్తుతించారు. ఇతర ముఖ్య అతిథులుగా తిరుపతి కార్మిక శాఖ డిప్యూటి కమీషనర్ ఓంకారరావు, చిత్తూరు జిల్లా ఫ్యాక్టరీల డిప్యూటి ఛీఫ్ ఇన్స్‌పెక్టర్ రామకృష్ణారెడ్డి. వక్తలుగా తిరుపతి ఐఐటి ఇంటర్నేషనల్ ఆఫీసర్ ఎస్‌బి హర్షవర్ధన్‌రెడ్డి, ఐఎస్‌బి మాస్టర్ టీచర్ డా వేంకట హర్షవర్ధన్ పాల్గొని ప్రసంగించారు. బిఐఎస్ సైంటిస్ , డిప్యూటి డైరెక్టర్ వివేక్‌వర్ధన్‌రెడ్డి ప్రసంగిస్తూ స్థిరమైన లక్ష్యాల సాధనకు ప్రమాణాల ఏర్పాటు ఎలా ఉపయోగపడుతుందో వివరించారు. కార్మిక ఆరోగ్యం, భద్రతలపై భారతీయ ప్రమాణాలను ఆయన వివరించారు. బిఐఎస్ యాప్ ద్వారా ఈ ప్రమాణాలను అందరూ తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో సైంటిస్ట్ డి/జాయింట్ డైరెక్టర్ రమాకాంత్‌సాగర్, స్టాండర్డ్ ప్రమోషన్ ఆఫీసర్ కృష్ణవీర్ వర్మ, పలువురు బిఐఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన మద్యం పాలసీకి నోటిఫికేషన్ జారీ

### - దరఖాస్తుల స్వీకరణ

**ఒంగోలు, ప్రభాతవార్త** :ఏపీ నూతన మద్యం పాలసీ నోటీఫికేషన్ జారీ చేసింది ప్రభుత్వం. వైఎస్ జగన్ సర్కార్ తీసుకొచ్చిన ప్రభుత్వ మద్యం పాలసీ విధానానికి స్వస్తీ చెప్పాలని ప్రభుత్వం నిర్ణయానికి వచ్చింది. ప్రభుత్వ మద్యం షాపులు మూత పడి ఈనెల 12వ తేదీ నుండి ప్రైవేటు మద్యం షాపులు అందుబాటులోకి రానున్నాయి. దసరా పండుగకు ముందే మద్యం షాపులు అందుబాటులోకి వస్తాయని ఇప్పటికే ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రకటించారు. సోమవారం అర్ధరాత్రి కొత్త మద్యం షాపులకు నోటీఫికేషన్ జారీ కావడంతో మంగళవారం నుండి 9వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. 11న 3396 షాపులకు లాటరీ తీస్తారు. దరఖాస్తు రుసుం రూ.2లక్షలుగా నిర్ణయించింది ఎక్సైజ్ శాఖ. లైసెన్స్ ఫీజులు రూ.50 నుంచి రూ.55 లక్షలు కొత్త పాలసీ నోటీఫికేషన్ విడుదల చేసింది. రెండేళ్ల కాళపరిమితితో నూతన మద్యం పాలసీకి ఎక్సైజ్ శాఖ నోటీఫికేషన్ విడుదల చేశారు. మంగళవారం ఉదయం 11గంటల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. దరఖాస్తును ఆన్‌లైన్, ఆఫ్ లైన్ రెండు విధానాల్లో చేసుకునే వెసులుబాటు ఉంది. కాగా జిల్లాలో మద్యం వ్యాపారంపై కొంత మంది కూటమి నాయకులు అధిక ఆసక్తి చూపిస్తున్నారు. కొత్త పాలసీ ప్రకారం మద్యం దుకాణాలను ప్రైవేటు వ్యాపారులకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో బినామి పేర్లలో వాటిని దక్కించుకుని మద్యం వ్యాపారాన్ని తమ గుప్పెట్లో పెట్టుకోవాలన్నది వారి ఆలోచనగా తెలుస్తోంది. దీనికి సహకరించాలంటూ ఎక్సైజ్ శాఖలో కొంత మంది అధికారులకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపినట్లు ప్రచారం సాగుతుంది. అంతే కాదు ఇటీవల బదిలీల్లో సిఫార్సులు లేఖలు ఇచ్చిన సందర్భంలోనే ఈ ప్రతిపాదనను వారు ముందుంచారని చెప్తున్నారు. మద్యం విక్రయాలపై రాష్ట్ర ప్రభుత్వం కొత్త పాలసీని అమలు చేసేందుకు నోటీఫికేషన్ కూడా విడుదల చేసింది. ప్రైవేటు వ్యాపారులకు అప్పగించేలా కొత్త పాలసీని రూపొందించింది. దీని ప్రకారం జిల్లాకు 195 దుకాణాలు కేటాయించనున్నారు. అందుల్లో 14 దుకాణాలు కల్లుగీత కార్మికులకు, మిగిలిన వాటికి లాటరీల ద్వారా దుకాణం పొందవచ్చు. దుకాణం కోసం దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తు ఫీజు కింద రూ.2లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. దుకాణం దక్కని పక్షంలో ఆ మొత్తం తిరిగి ఇవ్వరని కూడా స్పష్టం చేసింది. లైసెన్స్ ఫీజును ఏడాదిలో ఒకే సారి కాకుండా దశల వారీగా చెల్లించే వెసులుబాటును కల్పించడంతో దుకాణాలకు పోటీ ఎక్కువ అవుతుందని అధికారులు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా జిల్లాలో మద్యం దుకాణాలు దక్కించుకునేందుకు కూటమి పార్టీలో చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇటీవల ఎక్సైజ్ శాఖలో బదిలీలు జరిగిన సందర్భంలో అస్వదీయులైన అధికారులను కీలక పోస్టుల్లో నియమించేలా సిఫార్సు లేఖలు అందజేశారు. ఒక జిల్లా స్థాయి అధికారికి పలు ఆరోపణలు ఉన్నప్పటికి ఎక్కువ మంది ప్రజాప్రతినిధులు ఆ వ్యక్తినే జిల్లా అధికారిగా తీసుకుని రావడానికి సిఫార్సు లేఖలు ఇవ్వడానికి విశేషం.

అదే సమయంలో దుకాణాలు తమకు వచ్చేలా సహకరించాలని కొందరు షరతు విధించినట్లు ప్రచారం జరుగుతుంది. బినామీలతో దుకాణాలకు దరఖాస్తు చేయిస్తామని కీలకమైన ప్రాంతాల్లో షాపులు దక్కేలా సహకరించాలని వారిని కోరినట్లు చెప్తున్నారు.

# స్వచ్ఛతా హి సేవతో పరిసరాల పరిశుభ్రత

**గుంటూరు నగరపాలకసంస్థ,అక్టోబర్ 1,ప్రభాతవార్త :** స్మార్ట్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ డి.కొండలరావు ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని వెంగళరావు నగర్‌లోని నగరపాలక సంస్థ బాలికల ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు పి.రమేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్మార్ట్ అధినేత డాక్టర్ కొండలరావు మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాల ద్వారా పరిసరాల పరిశుభ్రత మరింతగా మెరుగుపడుతుందన్నారు.మహాత్మాగాంధీ రాజకీయ స్వతంత్రమునే కాక స్వచ్ఛమైన భారతదేశం మరియు అభివృద్ధిని కూడా ఆకాంక్షించారు.గాంధీజీ సిద్ధాంతాన్ని స్ఫూర్తిగా తీసుకొని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌ను సాధించి తద్వారా స్వచ్ఛభారతను సాధించుటకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని కోరారు.ఇలా చేయడం వల్లనే పరిసరాల పరిశుభ్రత బాగుపడటమే కాకుండా మంచి ఆరోగ్యంతో ఉంటామని చెప్పారు.విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రధానోపాధ్యాయులు పి.రమేష్ మాట్లాడుతూ స్మార్ట్ ఫౌండేషన్ చేస్తున్న సేవలకు వెలకట్టలేమన్నారు.వాసవి క్లబ్ చైర్మన్ కొంజేటి నగేష్,విద్య కమిటీ వైస్ చైర్మన్ జంగం యోహోషువా,ఎస్‌కెఎస్‌ఎంసి చైర్మన్ పవన్‌కుమార్,టీచర్స్ పాల్గొన్నారు.

# వర్సిటీ క్రీడా క్యాలెండర్ విడుదల

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబర్ 1,ప్రభాతవార్త :** వర్సిటీ క్రీడా బోర్డు సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ప్రకారం రూపొందించిన 2024-25 వార్షిక క్రీడా క్యాలెండరును మంగళవారం ఉపకులపతి ఆచార్య గంగాధరరావు విడుదల చేశారు.వర్సిటీ పరిధిలో ఉన్న కళాశాలల్లో ఈ క్రీడా పోటీలను నిర్వహించుకునే వీలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.వర్సిటీ పరిధిలోని అనుబంధ కళాశాలలకు కేటాయించిన ఆయా క్రీడలను షెడ్యూల్డ్ ప్రకారం నిర్వహించాలన్నారు.విద్యార్థుల్లో క్రీడాసక్తి పెంచేందుకు ఇలాంటి క్రీడా పోటీలను అన్ని కళాశాలల్లో నిర్వహించుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా రెక్టార్ ఆచార్య కె.రత్నషీలా మణి,రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం,వ్యాయామ విద్యాశాఖ డైరెక్టర్ ఆచార్య పిపిఎస్ పాల్‌కుమార్,వ్యాయామ విద్య కళాశాల యోగ విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ డి.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వరిపంటపై చీడపీడల ఉధృతికై సాధారణ జాగ్రతలు తీసుకోవాలి

**ఎ కొండూరు, అక్టోబరు 1, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కొండూరు గ్రామంలో ఎపి స్టేట్ వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు జిల్లా వనరుల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ టి.మాధవీలత, తిరువూరు ఎపిఎ జి.కెనడి మండల ఉద్యన అధికారి బి.నరేంద్ర, మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్ టిప్పు సుల్తాన్‌ల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది. కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించారు. టి.మాధవిలత మాట్లాడుతూ వరిపంటలో ఈ అక్టోబర్ మాసం అత్యంత కీలకమైందని ఈ మాసంలో చీడపీడల ఉధృతి ఎక్కువగా ఉంటుందని అన్నారు. రైతులు వరిపంట చిరుపొట్ట దశలో ఉన్న వరిపొలాలకు ఆఖరి దఫా ఎరువులను 30 నుండి 35 కేజీల యూరియా, 15కేజీల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ బురద పదునులో వేయాలని ముఖ్యంగా చిరుపొట్ట దశలో కాండం తొలిచే పురుగు యొక్క



రెక్కల పురుగులు లేదా గుడ్ల సముదాయాలు గమనించిన వరిపైర్లలో తప్పనిసరిగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50శాతం, ఎస్‌పి 2 గ్రాములు లేదా కోరాజెన్ 18.5శాతం ఎస్‌సీ 0.3 మిల్లీమీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. అలాగే అగ్గి తెగులు, మెడవిరుపు,లక్షణాలు గమనించినట్లయితే ట్రై సైక్లజోల్, మ్యాంకోజెబ్ 2.5 లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని అలాగే ఆర్గానిక్ సర్టిఫికేషన్ గురించి వివరించారు. ఎడిఎ కెనడీ మాట్లాడుతూ పత్తిలో పూతకాయ దశలో మళ్లికే 10, 15 రోజుల వ్యవధిలో 2,3 సార్లు పిచికారి చేయాలని ఎదుగుదల దిగుబడికి దోహదపడుతుందని, బోరాన్, మెగ్నీషియం సల్ఫేట్ యూరియా కలిపి పిచికారి చేయాలని కోరారు. సర్పంచ్ టి.సురేష్, ఆర్‌ఎస్‌కె సిబ్బంది, రాజేష్ రైతులు పాల్గొన్నారు.

# నాడు మహాత్ముని స్పర్శతో పులకించిన రెంటచింతల

**రెంటచింతల, అక్టోబరు 1 ప్రభాతవార్త:** సత్యాగ్రహమే ఆయుధంగా.. అహింసావాదంతో ఎంతటి కఠిన లక్ష్యాన్నైనా ఛేధించవచ్చని నిరూపించి.. అహింసా మార్గంలో పోరాడి.. వలసవాదుల చెర నుంచి అఖండ భారతావనికి.. స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు అందించి.. ప్రపంచానికి నూతన పోరాట ఒరవడిని నేర్పిన జాతిపిత మహాత్మాగాంధీ రెంటచింతలకు రావడం మరుపురాని మధురానుభూతిగా మిగిలిపోయింది. 1929 ఏప్రిల్ 21 పల్నాడు ప్రజలకు శుభదినం. మహాత్ముడి పాదస్మర్శతో పల్నాడు పులకించిన రోజది. 93 యేళ్ల క్రితం తమ గ్రామంలో గాంధీజీ నడిచిన రోజును నేటికీ రెంటచింతల వాసులు అపురూపంగా చెప్పుకుంటారు. విదేశీ వస్త్ర బహిష్కరణ, ఖద్దరు ప్రచార ఉద్యమంలో భాగంగా జాతిపిత మహాత్మాగాంధీ పల్నాడు విద్య కేంద్రం రెంటచింతలను సందర్శించారు. నాళం మట్టపల్లి, గుర్రం మల్లయ్య నాయకత్వంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు గాంధీజీని కలిసి పల్నాడులో పర్యటించాలని పలుమార్లు విజ్ఞప్తి చేశారు. ఖద్దరు ఉద్యమంపై ప్రచారం చేస్తేనే రెంటచింతల వస్తానని షరతు విధించారు. దీనికి స్పందించిన పల్నాడు నేతలు రెంటచింతల ఊరి బయట ఎర్రబాలెంలో ఆరెకరాల స్థలంలో తాటాకుల పందిరి వేశారు. ఖద్దరు వడకడానికి 500 రాట్నాలు సిద్ధం చేశారు.

**రహదారిపై వస్త్రాల దహనం:** 1929 ఏప్రిల్ 21న గాంధీజీ రొంపిచర్ల నుంచి రైల్లో రెంటచింతలకు వచ్చారు. విదేశీ వస్త్రాలను రహదారిపై గుట్టలుగా పోసి కార్యకర్తలు తగులబెట్టారు. వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన సేవాదళ్ కార్యకర్తలు ప్రజలనుద్దేశించి గాంధీజీ ప్రసంగించారు. దేశభక్తులు కొండా వెంకటప్పయ్య, యేచూరి వెంకటయ్య, పెరుమాళ్ల శాయన్న, ప్రముఖ చిత్రకారుడు గుర్రం మల్లయ్య ప్రసంగించారు. స్వాతంత్ర్య సమరయోధుడు



బాలగంగాధర్ తిలక్ ఏర్పాటు చేసిన స్వరాజ్య నిధికి స్థానిక కాంగ్రెస్ నేత నాళం మట్టపల్లి రూ. 1,116 విరాళంగా అందించారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బాపూజీ ఖద్దరు ప్రచార ప్రాంగణంలోనే గడపడం విశేషం. ఆయన ఏ గ్రామంలోనూ ఇంత ఎక్కువ సమయం గడపలేని పల్నాటి ప్రజలు గర్వంగా చెప్పుకుంటారు. ఈ సందర్భంగా గ్రామంలో లాలాలజపతిరాయ్ ప్రాథమిక పాఠశాలకు గాంధీ శంకుస్థాపన చేశారు. మహాత్ముడు సందర్శించిన ఖద్దరు ప్రాంగణంలోనే 1962లో వైఆర్‌ఎస్ ఉన్నత పాఠశాల ఏర్పాటు చేశారు. మహాత్ముడి పర్యటనకు తీపి గుర్తుగా ఆయన విగ్రహాన్ని పాఠశాల ఆవరణలో 1964లో ఆనాటి కాంగ్రెస్ నేత కాసు బ్రహ్మానందరెడ్డి ఆవిష్కరించారు.

**మహాత్మా మన్నించు:** 1929 ఏప్రిల్ 21న రెంటచింతలకు వచ్చిన భారీ బహిరంగ సభలో ప్రసంగించి దేశ భక్తులను ఉత్తేజపరిచారు. కానీ ఏం లాభం..? ఏ గ్రామంలోనైతే జాతిపిత ప్రసంగించారో ఎక్కడైతే జనం నీరాజనాలందుకు న్నారో ఆ గ్రామంలోనే ముళ్ల చెట్ల మధ్య గాంధీ విగ్రహం రంగులు వెలిసిపోయి దీనావస్థలో దర్శనమిస్తోంది. వివరాల్లోకి వెళ్తే.. రెంటచింతల మార్కెట్ యార్డు ఎదురుగా భవనం ముందు 2006 నుంచి గాంధీ విగ్రహం కంప చెట్ల మధ్యనే ఉంటుంది. ఈ విగ్రహాన్ని రిటైర్డ్ ఎంఈవో గొంటు వెంకటేశ్వరరెడ్డ ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఏ నాయకుడైన గాంధీ మెడలో దండేసి దండం పెడితే ఒట్టు..2000 ఫిబ్రవరి 12న అప్పటి సాంకేతిక విద్యాశాఖామాత్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావులు ఈ భవనం ఎదుట గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అప్పటి నుంచి ఆలనా పాలనా కరువైంది. జిల్లాలోనే భారీ మెజార్టీతో (33318) ఎమ్మెల్యేగా గెలిచిన జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఈ వ్యవహారంపై దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు. మహాత్ముని 155 జయంతి ఉత్సవాల సందర్భంగానైనా చెట్లను తొలగిస్తే మహాత్మునికి విముక్తి లభించినట్లే..

# మంగళగిరిలో స్కిల్ సెన్సస్ ఆరంభం

మంగళగిరి,అక్టోబర్ 1,ప్రభాతవార్త : దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న స్కిల్ సెన్సెస్ పైలట్ ప్రాజెక్టుకు ఎంపికైన మంగళగిరి నియోజకవర్గం నుంచి గణన ఆరంభమైంది.పైలట్ ప్రాజెక్టుగా మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంతోపాటు తుళ్ళూరు మండలంలో స్కిల్ సెన్సస్ చేపట్టారు. మంగళగిరి నియోజకవర్గంలో 1,35,914 గృహాలు,తుళ్ళూరు మండలంలో 25,507 గృహాలు కలిపి మొత్తం 1,61,421 కుటుంబాల నుంచి 675మంది ఎన్యూమ రేటర్లు స్కిల్ సెన్సెస్ చేపట్టారు.గ్రామ సచివాలయాలు,స్కిల్ డెవలప్‌మెంట్‌శాఖ, సీడాప్,న్యాక్ విభాగాల సిబ్బంది స్కిల్ సెన్సెస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని స్కిల్ డెవలప్‌మెంట్ హెడ్‌క్వార్టర్ నుంచి పర్యవేక్షిస్తున్నారు.పైలట్ ప్రాజెక్టులో ఏమైనా లోపాలు గమనిస్తే



సరిదిద్ది రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెన్సెస్ ప్రక్రియను ప్రారంభిస్తారు.స్కిల్ సెన్సెస్ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం,ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో ఐదేళ్ళలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఈ దిశగా ఒక్కో అడుగు ముందుకేస్తుంది.పరి శ్రమలతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల అనుసంధాన ప్రక్రియ,ఐటిఐ కాలేజీల్లో ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా,శిక్షణ,నియోజకవర్గాల వారీగా ప్రతినెలాల జాబ్‌మేళా నిర్వహణ చేపట్టి ఉద్యోగాలు కల్పించనున్నారు.ఎంతమంది నిరుద్యోగులున్నారు,వారి నైపుణ్యాలు ఏంటి?వారు ఏ వయస్సువారు ఏప్రాంతంలో ఉద్యోగం ఉపాధి కోరుకుంటున్నారో అనే అంశాలు స్కిల్ సెన్సెస్ ద్వారా సేకరించి..వీరందరికి మెరుగైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే బృహత్తర కార్యక్రమం తొలి అడుగు తన మంగళగిరి నియోజకవర్గాన్ని ఎంపిక చేసుకున్నారు మంత్రి నారా లోకేష్,స్కిల్ సెన్సెస్ ఆరంభం కావడంతో నిరుద్యోగుల్లో ఉపాధి ఆశలు చిగురిస్తున్నాయి.

# రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి :ఏవో సంధ్యారాణి

**గురజాల, అక్టోబరు 1 ప్రభాతవార్త:** రైతులు పంట సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని ఏవో సంధ్యారాణి అన్నారు. మంగళవారం మండలంలోని గంగవరం, పులిపాడు గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. పంట పొలాలను పరిశీలించి అనంతరం నిర్వహించిన గ్రామసభలో పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. ప్రతి వారంలో మంగళ, బుధ వారాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. రైతుల కోసం



ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించడంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వీఏఏ అనిల్, దినేష్‌కుమార్, శ్యాంబాబు, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

# బాషా కుటుంబాన్ని పరామర్శించిన నిఖిల్

**గురజాల, అక్టోబరు 1 ప్రభాతవార్త:** మండలంలోని పల్లెగుంత గ్రామానికి చెందిన షేక్ బాషా ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తనయుడు నిఖిల్ మంగళవారం గ్రామానికి చేరుకొని బాషా చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు.



# స్టైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**గురజాల, అక్టోబరు 1 ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీపాతపాటేశ్వరి అమ్మవారి దేవాలయంలో మంగళవారం స్టైల్ ఫౌండేషన్ ఆధ్వర్యాన అన్నదానం నిర్వహించారు. పితృదేవతల జ్ఞాపకార్థం పట్టణానికి చెందిన శ్రీనివాసరావు, గాయత్రి వారి పెద్దలు కృష్ణయ్య, లక్ష్మమ్మ, కోటేశ్వరరావు,



విదేశాల్లో ఉంటున్న యేచూరి వినోద్ వారి తండ్రి జ్ఞాపకార్థం సుబ్రహ్మణ్య సహాయం నిమిత్త నిరుపేదలకు అన్నదానం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన బడిదెల శ్రీనివాసరావు మాట్లాడుతూ స్టైల్ ఫౌండేషన్ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గుండా కాశి విశ్వనాథం, ఈవో శ్రీనివాసరావు, యేచూరి ప్రదీప్, ఫౌండేసన్ ఉపాధ్యక్షుడు బండి రవి, సభ్యులు కనకం హనుమంతురావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అంటురోగాలు, అసౌకర్యాలకు నిలయంగా కావూరు ఆరోగ్య ఉపకేంద్రం

-చిన్నపాటి సమస్యను పట్టించుకోని పాలకులు
-అవస్థలు పడుతున్న ప్రజలు ,రోగులు

**చెరుకుపల్లి, అక్టోబరు 1, ప్రభాతవార్త:** పసిపిల్లలకు టీకాలు వేయించాలన్నా, గర్భిణీలు చెకప్ చేయించుకోవాలన్నా, రోగులు మందులు తీసుకోవాలన్నా స్థానిక ఆరోగ్య ఉపకేంద్రమే ప్రధాన సౌకర్యం. కానీ ఉపకేంద్రానికి వెళ్ళటానికి 4 గజాల బాట లేక రోగులు, బాలింతలు, తీవ్ర అవస్థలు పడతున్నారు. మండలంలోని కావూరు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం దుస్థితి. ఆరోగ్య ఉప కేంద్రం ఎదురుగా సిసిరోడ్ ఉన్నప్పటికీ సిమెంట్ రోడ్ నుంచి ఉపకేంద్రానికి నాలుగు గజాల బాటలేక గ్రామంలోని రోగులు ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొద్దిపాటి వర్షం పడినా ఆరోగ్య ఉపకేంద్రం ఎదురుగా వర్షపు నీరు నిలబడి దుర్వాసన వెదజల్లటమేకాకుండా దోమలు, క్రిమికీటకాలు విస్తృతంగా వ్యాపిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. రోగాలు వస్తే నయం చేయించుకోవటానికి ఆరోగ్య ఉపకేంద్రానికి వెళ్ళాల్సి ఉండగా ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలో ఉన్న మురుగునీటి, క్రిమికీటకాల కారణంగా వ్యాధులు వ్యాపించే పరిస్థితి నెలకొనటం గమనార్హం. పంచాయితీ రోడ్‌కు ఆరోగ్య ఉపకేంద్రానికి నాలుగు గజాల బాట మెరుగుపరచమని పాలకులకు పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవటంలేదని రోగులు , వైద్య సిబ్బందిసైతం పాలకుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. సిబ్బంది సైతం ఆరోగ్య ఉపకేంద్రానికి వెళ్ళలేక అవస్థలు పడుతున్నారంటే చిన్నపాటి సమస్యను పంచాయితీ పాలకులు ఏ మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారనే దానికి ఇదొక నిలువెత్తు నిదర్శనం. ప్రభుత్వం పారిశుద్ధ్యానికి కనీస సౌకర్యాలకు తక్షణమే నిధులు కేటాయించి పనులు పూర్తి చేయమని ఆదేశిస్తున్నప్పటికీ నిర్లక్ష్యం వహించటం ఏమిటని గ్రామంలోని విద్యావంతులు ప్రశ్నిస్తున్నారు. నెలనెలా ఏదో ఒక పనిచేస్తున్నామని బిల్లులు సమర్పించే పాలక మండలిలో ఈ చిన్నపాటి సమస్యను ఎందుకుపరిష్కరించలేకపోతున్నారని గ్రామస్థులు, సిబ్బంది ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే శాసనసభ్యుల దృష్టికి తీసుకువెళతామని వ్యక్తం చేస్తున్నారు.



# యుటిఎఫ్ ఎ కొండూరు మండల నూతన కౌన్సిల్ ఎన్నిక

**ఎ కొండూరు, అక్టోబరు 1, ప్రభాతవార్త :** యుటిఎఫ్ ఎ కొండూరు మండల శాఖ నూతన కౌన్సిల్ ఎన్నిక ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కంభంపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించారు. ఈ ఎన్నికకు యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సుందరయ్య ఎన్నికల అధికారిగా, ఎన్నికల పరిశీలకుడిగా జిల్లా కార్యదర్శి కె.గంగరాజు



వ్యవహరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో తిరువూరు మైలవరం రెడ్డిగూడెం మండలాల యుటిఎఫ్ నాయకులు సిఐటియు నాయకులు ఎస్ఎఫ్ఐ నాయకులు ఎం కుమార్ నాయక్ పాల్గొన్నారు. 2024-25 నూతన కౌన్సిల్ గౌరవ అధ్యక్షుడు బి.శ్రీరాములు అధ్యక్షుడు బివి దుర్గారావు, ప్రధాన కార్యదర్శి జి.ఇస్సాక్ సహాధ్యక్షురాలు బి.కృష్ణకుమారి, కోశాధికారి ఎస్ లక్ష్మీనారాయణ, ఆడిట్ కన్వీనర్ బి నాగేంద్రరావు, కార్యదర్శులు జి.రామయ్య, జి.ఇందిరా ప్రియదర్శిని, ఎస్ రామ్‌కుమార్, బివి కృష్ణారెడ్డి, జి సామ్రాజ్యం, ఎం.భాంగ్యా, వి.జెస్సీరాణి, జిల్లా కౌన్సిలర్స్ జి.ఇస్సాక్ బివి దుర్గారావు, బి.సూర్య, పి.లీల, వి.తేజస్వీని నూతన కౌన్సిల్ ఎన్నికయ్యారు. ఎన్నికైన ప్రతి ఒక్కరికి పేరుపేరున ఉద్యమ అభినందనలు శుభాకాంక్షలు తెలియచేశారు.

# సోనీబ్రావియాతో ఇంట్లోనే అత్యున్నత సినిమా అనుభవం

**విజయవాడ, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** సోనీబ్రావియాతో తమ ఇంట్లోనే వినియోగదారులు అత్యున్నత సినిమా వీక్షణానుభవాన్ని ఆస్వాదించవచ్చని సోని ఇండియా ఎండి సునీల్ అయ్యర్ ప్రకటించారు. ఎస్ఎస్ రాజమౌళి ప్రచారంతో, భారతీయుల ఇంట్లో సినిమాలను ఎలా చూస్తారో పునర్నిర్వచించడానికి ఈ భాగస్వామ్యం సినిమా ప్రేమికులు ప్రతిధ్వనించే ధ్వనితో లీనమయ్యేలా మిరిమిట్లుగొలిపే చిత్రనాణ్యతానుభవాన్ని పొందవచ్చన్నారు.

# ఏడున్నర దశాబ్ధాలలో ఎందరో మహానుబావులు

**-75 యేళ్లుగా విద్యా కుసుమాలు పూయిస్తున్న చదువుల పూదోట -అక్కడ చదువుకున్న వారెందరో ఉన్నత శిఖరాలకు**

**రెంటచింతల, అక్టోబరు 1 ప్రభాతవార్త:** ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా ఏడున్నర దశాబ్ధాల చరిత్ర ఆ పాఠశాల సొంతం. అత్యంత పురాతనమైన విద్యాలయాల్లో ఒకటిగా పేరొందింది. వేలాది మందికి విద్యాబుద్ధులు నేర్పిన సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాల 75వ వసంతంలోకి అడుగిడింది. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో అంటే 1949 నవంబరు నెలలో ఈ పాఠశాలను ఏర్పాటు చేశారు. అప్పటిలో రాజ్యాంగ పరిషత్ సభ్యులే కేంద్ర క్యాబినేట్ వ్యవహరిస్తుండడంతోపాటు ఆంధ్రా ప్రాంతం మద్రాసు పాలకుల చేతిలో ఉండేది. ఆ సమయంలో వెనుకబడిన పల్నాడు ప్రాంతంలో విద్యాలయాన్ని స్థాపించాలని ఆర్‌సీఎం పెద్దలు నిర్ణయించారు. అందులో భాగంగానే ఈ పూదోటను ఇక్కడ స్థాపించడం జరిగింది. అప్పటి నుంచి ఈ పాఠశాల ప్రభ వెలుగుతూనే ఉంది. ఈ పాఠశాలలో చదివిన వారిలో డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, టీచర్లకు కొదవే లేదు. ఆ రోజుల్లో తాము చదువుకున్న పాఠశాలను సందర్శించడంతోటే మా జీవితాలు ధన్యమయ్యాయని పలువురు పేర్కొనడం విశేషం. పాఠశాలలో చదువుకున్న విద్యార్థుల్లో ఎందరో ఉన్నత శిఖరాలు అధిరోహించారు. వారిలో ప్రముఖంగా మాజీ ఎమ్మెల్యే టీడీపీ రాష్ట్ర నేత యరపతినేని శ్రీనివాసరావు, వినుకొండకు చెందిన మక్కెన మల్లికార్జునరావు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నంబూరి శంకర్రావు, ఇటీవల మధ్య ప్రదేశ్ డీజీపీగా రిటైరైన బండి మరియకుమార్‌లు ఇక్కడ ఓనమాలు దిద్ది చదువులమ్మ చెట్టునీడన ఎదిగిన వారే. 1842లో అంటే క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో డెరెసమ్మ వారి వసతి గృహాన్ని నిర్మించిన తరువాత పాఠశాల ఏర్పాటు చేయడం జరిగింది. 26 సంవత్సరాలపాటు ఫాదర్ సర్వానందం కరస్పాండెంట్‌గా వ్యవహరించగా ప్రస్తుతం ఫాదర్ వై పీటర్‌పాపయ్య (రావిపాడు) వ్యవహరిస్తున్నా రు. పాఠశాల ఏర్పాటుకు అప్పట్లో తుమ్మా మరియ విశేష కృషి చేశారు. ఫాదర్ పీటర్ పాపయ్య సోమవారం విలేకరులతో మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల వివరాలను సేకరించి వివిధ రకాల కమిటీలను వేసి రజతోత్సవ వేడుకలను నభూతో నభవిష్యత్ అనే రీతిలో నిర్వహిస్తామన్నారు.



**75 వసంతాల వేడుకలపై సమీక్షా సమావేశం:** పల్నాట అత్యంత ప్రతిష్టాకరమైన విద్యా సంస్థలలో ఒకటైన సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాల 75 సంవత్సరాల వేడుకల నిర్వహణపై సోమవారం ప్రస్తుత, రిటైర్ హెచ్‌ఎంలు, పూర్వ విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. పలు రకాల అంశాలపై కూలంకషంగా చర్చించారు. 1949లో నిర్వహించిన ఈ పాఠశాల డైమండ్ జూబ్లీ వేడుకలను 2025 జనవరిలో నభూతో నభవిష్యత్ అనే రీతిలో జరపాలని తీర్మానించారు. పాఠశాల పూర్వ విద్యార్థులైన గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నంబూరి శంకర రావు, మక్కెన మల్లికార్జునరావులతో పాటు రిటైర్డ్ డీజీపీ బి మరియకుమార్, శాస్త్రవేత్తలు, వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థు లను ఆహ్వానించడంతోపాటు పాఠశాల బాగోగులను వారి దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో హెచ్ఎం దుర్గాప్రసాద్, రిటైర్డ్ హెచ్‌ఎంలు తుమ్మా లూర్ధురెడ్డి, కె చిన్నపురెడ్డి, బంగారు కోటయ్యాచారితోపాటు టీచర్లు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటింటికి పింఛన్లు



**తిరువూరు, అక్టోబరు 1, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం కూటమి ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఒకటవ తారీఖున లబ్దిదారులకు పెన్షన్ అందిస్తున్న తిరువూరు పట్టణ 17వ వార్డు కౌన్సిలర్ షేక్ అబ్దుల్ హుస్సేన్, బూత్ కన్వీనర్ షేక్ రసూల్, సీనియర్ నాయకులు పమ్మి వెంకటేశ్వరరావు, చిన్ని ప్రముఖ కళాకారులు పులిపాటి నరసింహారావు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎస్టీయూ విరాళం

**కారంపూడి, అక్టోబరు 1 ప్రభాతవార్త:** స్థానిక బ్రహ్మనాయుడు హైస్కూల్లో జరుగుతున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీల నిర్వహణకు ఎస్టీయూ కారంపూడి శాఖ రూ.10 వేలు విరాళాన్ని పూర్వవిద్యార్థుల సంఘ అధ్యక్షుడు షేక్ మోదీన్‌షా, పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మన్ బాలునాయక్ ఆధ్వర్యంలో ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి మద్దినేని వెంకట కోటయ్య, ఎస్టీయూ మండల కార్యవర్గ సభ్యులు సురేష్, రమణనాయక్, వీరాంజనేయులు, రాధాకృష్ణమూర్తి, చిన్నరత్తయ్యలు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ స్వర్ణరాజుకు విరాళాన్ని అందజేశారు.



# వరి పంటలో తెగుళ్ళ నివారించుకోవాలి

**-మండల వ్యవసాయాధికారి కె.వెంకట్రావు**


**కొల్లిపర,అక్టోబరు 1 ప్రభాతవార్త:** వరి పంటను నిత్యం గమనిస్తూ ఉండి తెగుళ్ళ ఉంటే వాటి నివారణకు చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి కె.వెంకట్రావు అన్నారు.మంగళవారం మండల పరిధిలోని శివలూరులో పొలం బడి కార్యక్రమం నిర్వహించి రైతులకు తగిన సూచనలు



ఇచ్చారు.ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ నత్రజని మోతాదు పెంచటం వలన తెగుళ్ళు ఉధృతి పెరుగుతుందని కావున నత్రజని వాడకం తగ్గించుకోవాలన్నారు.కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఉద్యోగులందరూ పనిచేయాలి : ఎంపిపి

**కొల్లిపర,అక్టోబరు 1 ప్రభాతవార్త:** నీతి..నిజాయతీ గల ఉద్యోగులు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఎంపిపి భీమవరపు పద్మావతి అన్నారు.మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బదిలీపై వివిధ ప్రాంతాలకు వెళ్ళిన పరిపాలనాధికారి



చంద్రమోహన్,ఈవోపిఆర్‌డి పూర్ణశంకరరావు,పంచాయతీ కార్యదర్శులను ప్రజా ప్రతినిధులు,సచివాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఉద్యోగులందరూ పనిచేయాలన్నారు.కార్యక్రమంలో తహశీల్దార్ గుమ్మడి సిద్ధార్ధ,ఎంపీడీఓ విజయలక్ష్మి,వివిధ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

2-10pg10ExAWQV.qxd:2-10pg10ExAWQV.qxd 01/01/01 10:28 AM Page 1



# టెస్టు సిరీస్ భారత్ కైవసం

## 2-0తో క్లీన్‌స్వీప్

## బంగ్లాదేశ్‌పై 7 వికెట్ల తేడాతో ఘన విజయం

**ఢిల్లీ:** బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో టెస్టులో టీమిండియా ఘన విజయం సాధించింది. 7 వికెట్ల తేడాతో పర్యాటక జట్టుపై జయభేరి మోగించింది. తద్వారా మంగళవారం జరిగిన రెండు మ్యాచ్ టెస్టు సిరీస్‌తో 2-0 తేడాతో క్లీన్‌స్వీప్ చేసింది. ఫలితంగా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో భారత్ జట్టు అగ్రస్థానాన్ని మరింత పదిలపరచుకుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2023-25 సీజనులో భాగంగా టీమిండియా స్వదేశంలో బంగ్లాదేశ్‌తో రెండు టెస్టులు ఆడింది. చెన్నై మ్యాచ్‌లో 280 పరుగులతో బంగ్లాను మొదటి టెస్టులో మట్టికరిపించి శుభారంభం అందుకున్న టీమిండియాను, ఐదు రోజుల పాటు జరగాల్సిన రెండో టెస్టుకు కాన్పూర్‌లో వరుణుడు వెంటాడాడు. వర్షం కారణంగా కాన్పూర్‌లోని గ్రీన్ పార్కు స్టేడియంతో తొలిరోజు కేవలం 35 ఓవర్లలో ఆట సాగగా, రెండు, మూడో రోజు ఒక్క బంతి కూడా పడకుండానే రెండు మ్యాచ్‌లు రద్దయ్యాయి. ఈ నేపథ్యంలో భారత్-బంగ్లా రెండో టెస్టు డ్రాగా ముగిసిపోతుందనుకునే సమయంలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఆ అంచనాలను తల్లకిందులు చేస్తూ టీమిండియా బజ్‌బాల్ క్రికెట్‌ను తలదన్నే పార్ములాతో అద్భుతం చేసింది. వర్షం లేకపోవడం, మైదానం పొడిగా ఉండటంతో




ఆట

నాలుగో రోజును పూర్తిగా సద్వినియోగం చేసుకుంది. కాగా బాంగ్లాదేశ్ సోమవారం తమ తొలి ఇన్నింగ్స్ స్కోరు 107/3ను మొదలుపెట్టగా, ఆది నుంచే భారత్ బౌలర్లు విజృంభించారు. బంగ్లాను 233 పరుగులకే ఆలౌట్ చేశారు. భారత్ యువ పేసర్ ఆకాశ్ దీప్ బాంగ్లా ఓపెనర్లను ఔట్ చేయగా, పేస్ దళ నాయకుడు జస్‌ప్రీత్ బుమ్రా 3 వికెట్లు, మహ్మద్ సిరాజ్ 2 వికెట్లు కూల్చారు. స్పిన్నర్లు రవిచంద్రన్ అశ్విన్ 2 వికెట్లు, రవీంద్ర జడేజా 1 వికెట్‌ను దక్కించుకున్నారు. ఇక ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన రోహిత్ సేన ఆకాశమే హద్దుగా బంగ్లా బౌలింగ్‌ను చితకొట్టింది. సమయం లేదు మిత్రమా అన్నట్లుగా బజ్‌బాల్ క్రికెట్‌కే వణుకు పుట్టించే వేగంతో 50, 100, 200 పరుగుల మైలురాళ్లను దాటింది. వచ్చిన ప్రతీ బ్యాటరూ దూకుడుగా ఆడుతూ ప్రత్యర్థి జట్టు బౌలర్లపై వత్తిడి పెంచి వీలనైనన్ని పరుగులు పిండుకున్నారు. ఈ క్రమంలో 34.4 ఓవర్లలోనే 9 వికెట్లు నష్టానికి టీమిండియా 285 పరుగులు ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. బంగ్లాదేశ్ మీద 52 పరుగుల ఆధిక్యత సంపాదించింది. ఈ క్రమంలో బంగ్లా నాలుగో రోజే తమ రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టి సోమవారం నాటి ఆట పూర్తయ్యే సరికి రెండు వికెట్ల నష్టానికి 26 పరుగులు చేసింది. ఇక ఆఖరి రోజు ఆలస్యానికి తావిస్తే మొదటికే మోసం వస్తుందని భావించిన టీమిండియా ఆది నుంచే వికెట్ల వేట మొదలుపెట్టింది. నైట్ వాచ్‌మన్ మొమినుల్ హక్ 2 వికెట్లు తీసి శుభారంభం అందించగా, క్రీజులో పాతుకుపోయిన ఓపెనర్ షాద్‌మన్ ఇస్లాం 50 పరుగులు చేసే టప్పటికి ఆకాశ్ దీప్ పెవిలియన్‌కు పంపాడు. ప్రమాదికారిగా మారే అవకాశం ఉన్న ముష్ఫికర్ రమీం 37 పరుగుల వద్ద బుమ్రా ఔట్ చేశాడు. మొత్తంగా బుమ్రా, అశ్విన్, జడ్డూ 3 వికెట్లు కూల్చగా, ఆకాశ్ దీప్ ఒక వికెట్ తన ఖాతాలో వేసుకున్నాడు. అంతా కలిసి రెండో ఇన్నింగ్స్‌లో బాంగ్లాదేశ్‌ను 146 పరుగులకే కుప్పకూల్చారు. దీంతో టీమిండియా తొలి న్నింగ్స్ మీద బంగ్లాదేశ్ ఆధిక్యం 94 పరుగులు కాగా, రోహిత్ సేన విజయ లక్ష్యంగా 95 పరుగులుగా మారింది. ఇక త్వరితగతిన మ్యాచ్‌ను ముగించాలని భావించిన టీమిండియా దూకుడుగానే ఛేజింగ్ మొదలుపెట్టింది. దీంతో రోహిత్ శర్మ 8 పరుగులకే ఇనస్ర్కమించగా, యశస్వి జైస్వాల్ 51 పరుగులతో మరోసారి ధనాధన్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. శుభ్‌మన్ గిల్ 6 పరుగులకే పరిమితం కాగా, కోహ్లీ 29 పరుగులతో అజేయంగా నిలిచాడు. రిషబ్ పంత్ ఫోర్ బాది విజయ లాంఛనాన్ని పూర్తి చేశాడు. దీంతో డ్రా అవుతుందని అందరూ ఊహించిన ఈ మ్యాచ్ టీమిండియా పక్కా ప్రణాళికతో గెలుపొందింది.




## మురుగప్ప గోల్డ్ కప్ హాకీ విజేతగా ఇండియన్‌నరైల్వేస్

**ఢిల్లీ:** భారత్‌లో అతి పురాతన హాకీ టోర్నమెంట్‌లలో ఒకటైన ఎంసీసీ-మురుగప్ప గోల్డ్ కప్ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇండియన్ రైల్వేస్ జట్టు టైటిల్ విజేతగా నిలిచింది. ఫైనల్లో రైల్వేస్ జట్టు 5-3 గోల్స్ తేడాతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ జట్టుపై ఘన విజయం సాధించింది. 1901లో తొలిసారి మొదలైన ఈ టోర్నీ ఇప్పటి వరూ 95 సార్లు జరిగింది. ఈ నేపథ్యంలో జరిగిన తదుపరి టోర్నమెంట్‌లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో ఇండియన్ రైల్వేస్ తరపున యువరాజ్ వాల్మీకి 18వ, 58వ నిముషంలో రెండు గోల్స్ చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోసించాడు. ముందుగా గుర్‌సామిబ్‌జిత్ సింగ్ 7వ నిముషంలో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలచి జట్టుకు శుభారంభమిచ్చాడు. రెండు నిముషాల వ్యవధిలోనే సిమ్రన్‌జ్యోత్ సింగ్ 9వ నిముషంలో ఫీల్డ్ గోల్ చేసి రైల్వేస్ ఆధిక్యాన్ని డబుల్ చేశాడు. తర్వాత కాసేపటికి యువరాజ్ చేసిన గోల్‌తో 3-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఎట్టకేలకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కు చెందిన ఆటగాడు తల్వీందర్ సింగ్ 23వ నిముషంలో చేసిన గోల్‌తో జట్టు కాతా తెరిచింది. ఆరు నిముసాల వ్యవధిలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను గుజిందర్ సింగ్ మలచడంతో రెండు క్వార్టర్లు ముగిసే సరికి ఇండియన్‌నఆయిల్ కార్పొరేషన్ 2-3తో ఇండియన్ రైల్వేస్ ఆధిక్యానికి గండికొట్టింది. అయితే మూడో క్వార్టర్ మొదలైన కాసేపటికే ముకుల్ శర్మ 35వ నిముషంలోను, చివరి క్వార్టర్‌లో యువరాజ్ చేసిన గోల్స్‌తో రైల్వేస్‌కు విజయం ఖాయమైంది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ తరపున రాజ్‌బిర్ సింగ్ 58వ నిముషంలో గోల్ చేసినా లభాం లేకపోయింది.

## వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో.. భారత్‌కు మరో 2 కాంస్యాలు

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ ఎఫ్) జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో భారత్ యువ షూటర్లు పత కాల మోత మోగిస్తున్నారు. ఈ ఛాంపియన్‌షిప్ షూటింగ్ పోటీల్లో మంగళవారం భారత్‌కు మరో రెండు కాంస్య పతకాలు దక్కాయి. ఇప్పటికే జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో భారత్ యువ షూటర్లు 2 స్వర్ణ పతకాలు, ఒక కాంస్య పతకాన్ని గెలిచింది. తాజాగా మరో 2 కాంస్య పతకాలు భారత్ ఖాతలో జమ అయ్యాయి. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత్ యువ షూటర్లు గౌతమి భానోత్, అజయ్ మాలిక్ మూడో స్థానంలో నిలవడంతో వారు కాంస్య పతకాలను సంపాదించారు.



## ఆస్ట్రేలియా అండర్ 19ను మెరుగ్గా ఆరంభించిన ఇండియా

ఢిల్లీ: ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో తొలి అనధికారిక టెస్టును ఇండియా అండర్-19 టీమ్ మెరుగ్గా ఆరంభించింది. చెన్నైలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో 13 ఏండ్ల ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ 47 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్సర్లతో 81 పరుగులు చేశాడు. దీనికి తోడు బౌలర్లు మహ్మద్ ఇనాన్ 3/48, సమర్థ్ నాగరాజ్ 3/49తో సత్తా చాటారు. టాస్ నెగ్గి బ్యాటింగ్‌కు వచ్చిన ఆస్ట్రేలియా 71.4 ఓవర్లలో 293 పరుగులు స్కోరుకే ఆలౌట్ అయింది. ఐడన్ ఒకానో 61 పరుగులు, రిలీ కింగ్‌సెల్ 53 పరుగులు, క్రిస్టియన్ హోవె 48 పరుగులతో రాణించారు. తర్వాత బ్యాటింగ్‌కు ఇండియా 14 ఓవర్లలో 103 పరుగుల స్కోరుతో తొలి రోజు ఆటను ముగించింది. సూర్యవంశీతో పాటు, విహాన్ మల్హోత్ర బ్యాటింగ్‌లో 21 పరుగులతో క్రీజులో ఉన్నాడు.

## అన్‌క్యాప్డ్ కోటాలో సీనియర్లు

### కోట్లు కురిపిస్తున్న ప్లేయర్లు




**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు సంబంధించిన మెగా వేలం త్వరలో జరగనుంది. కొత్త నిబంధనల మేరకు ఐపీఎల్ ప్రాంఛైజీలు తమ టీముల్లోని ఆరుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకునేందుకు అనుమతినిచ్చింది. ఇందులో ఒక రైట్ టు మ్యాచ్ (ఆర్‌టిఎం) కలిసి ఉంటుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో క్యాప్డ్ ప్లేయర్లు, అన్‌క్యాప్డ్ ప్లేయర్లుగా ఆడటానికి అవకాశం కల్పించింది. 2021లో రద్దు చేసిన అన్‌క్యాప్డ్ ప్లేయర్ల విధానాన్ని ఈ ఐపీఎల్ సీజను నుండి మళ్లీ అమల్లోకి తెచ్చింది. ఇలా అన్‌క్యాప్డ్ ప్లేయర్లుగా వేలంలోకి వస్తే అటువంటి ఆటగాళ్లకు కనీసం కోటి రూపాయలుగా ఉంటుంది.గతఐదేళ్లుగా ఐపీఎల్ ఆడుతూ, ఆ సమయంలో టీమిండియాకు ఆడని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కాంట్రాక్ట్‌లోని ప్లేయర్లను అన్‌క్యాప్డ్ ప్లేయర్లుగా పరిగణిస్తారు. ఈ రూల్ టీమిండియాలోని ఆటగాళ్లకు మాత్రమే వర్తిస్తుంది. ఇలా అటువంటి వారిలో లెజండరీ ఎంఎస్ ధోనితో పాటు, పలువురు ప్లేయర్లు కూడా అన్‌క్యాప్డ్ కోటాలో బరిలో దిగేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం ధోనీ చెన్నై సూపర్ కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. చెన్నైను ఐదుసార్లు ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిపాడు. చివరిసారిగా 2019లో న్యూజిలాండ్‌తో జరిగిన ప్రపంచ కప్ సెమీ ఫైనల్లో టీమిండియా తరపున ఆఖరి మ్యాచ్ ఆడాడు. తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై చెప్పడంతో భారత్ తరపున ప్రాతినిధ్యం వహించి ఐదేళ్లు దాటిపోయింది. ఈ క్రమంలో ధోనీని చెన్నై సూపర్ కింగ్స్ అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా రిటైన్ చేసుకోనుంది. అలాగే టిమిండియా పేసర్ మోహిత్ శర్మ ఐపీఎల్ సీజన్ 2023 నుండి గుజరాత్ టైటాన్స తరపున ఆడాడు. ఆ సీజనులో డెత్ ఓవర్లలో అద్భుతంగా బౌలింగ్ చేసి ప్రత్యర్థి టీమ్ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టాడు ముఖ్యంగా మోహిత్ వేసిన స్లో బంతులకు బ్యాటర్లు పెద్ద షాట్లను ఆడేందుకు ఇబ్బందిపడ్డారు. ఈ పేసర్ టిమిండియా తరపున 2015లో ఆడినా ఆ తర్వాత భారత్ జట్టు జెర్సీ ధరించ లేదు. ఇక రైట్ ఆర్మ్ పేసర్ సందీప్ శర్మ ఐపీఎల్‌లో గత కొన్నేళ్లుగా కీలకంగా రాణిస్తున్నాడు. కొత్త బంతిని స్వింగ్ చేసి ప్రత్యర్థులను బెంబేలెత్తిస్తున్నాడు. గత సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడిన సందీప్ అదరగొట్టాడు. ఈ ప్లేయర్ కూడా టీమిండియాకు ప్రాతినిధ్యం వహించి ఐదేళ్లు దాటింది. దీంతో రాజస్థాన్ రాయల్స్ సందీప్‌ను అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా తీసుకోనుంది. టీమిండియా తరపున లెగ్ స్పిన్నర్ పీయూశ్ చావ్లా గత రెండు ఐపీఎల్ సీజన్లలో ముంబాయి ఇండియన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అయితే టిమిండియా తరపున 2012లో తన చివరి మ్యాచ్ ఆడాడు. ఇతరు కూడా అన్‌క్యాప్డ్ ప్లేయర్ల కోటాలో బరిలో దిగనున్నాడు. కాగా ఆల్ రౌండర్ విజయ్ శంకర్ గుజరాత్ టైటాన్స్‌లో కీలకంగా వ్యవహరిస్తున్నాడు. 2019లో టీమిండియా తరపున చివరిసారిగా మ్యాచ్ ఆడాడు. తర్వాత అతడికి టీమిండియాలో చోటు దక్కలేదు. దాదాపు విజయ్ ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడి 5 ఏళ్లు దాటిపోయింది. దీంతో అతను గుజరాత్ అన్‌క్యాప్డ్ ప్లేయర్ల కేటగిరి కింద ఉంచుకోనుంది.

# వాణిజ్యం

## ఐటి నియామకాలు రెట్టింపు!

**ముంబై, అక్టోబర్ 1:** ఐటి రంగంలో తాజా నియామకాలు జోరందుకొనే అవకాశం ఉంది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 100శాతం పెరిగే అవకాశం ఉందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎంట్రీ లెవల్‌లోనే 1,50,000 మందికిపైగా ఫ్రెషర్లను నియ మించుకొనే అవకాశం ఉందని ఒక కథనంలో వెల్లడైంది. దీంతో పాటు పలు ఆసక్తికర విషయాలను వెల్లడించింది. ముఖ్యంగా బ్యాంకింగ్, ఫైనాన్స్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ రంగాల్లో ఐటి నిపుణులకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ఐటీలో నియామకాలు రెట్టింపు అయ్యే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 2000 తర్వాత అంత తక్కువగా ఫ్రెషర్ల నియామకాలు 2023-24 ఆర్థిక సంవత్సరంలోనే జరిగాయని కథనం పేర్కొంది. అయితే 2024-25లో మాత్రం ఈ నియామకాలు జోరందుకున్నాయని, మరీ ముఖ్యంగా ఈ యేడాది మూడో త్రైమాసికం నుంచి నియామకాలు అధికంగా ఉండే అవకాశం ఉందన నివేదిక చెబుతోంది. దేశీయంగా ఐటి నియామకాలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్ త్రైమాసికంలోనే పెరిగాయి. చాలా త్రైమాసి



కాల తర్వాత వృద్ధి నమోదైంది. అంతర్జాతీయ ఐటి దిగ్గజ సంస్థ యాక్సెంచర్ జూన్ - ఆగస్టు త్రైమాసికాల్లో ఇదే అత్యధికం అని తెలిపింది. ఐటి సంస్థ ఇన్ఫోసిస్ రెండేళ్లుగా ప్లేస్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్న వెయ్యి మందికి పైగా అభ్యర్థులను ఆన్‌బోర్డింగ్ మెయిల్స్ పంపింది. యేడాది విరామం తర్వాత క్యాంపస్ నియామకాలను తిరిగి ప్రారంభిస్తున్నట్లు ఇన్ఫోసిస్, విప్రో సంస్థలు వెల్లడించింది.


## పెట్రోల్‌పై రూ.15, డీజిల్‌పై రూ.12 లాభం!

**న్యూఢిల్లీ, అక్టోబర్ 1:** అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు తగ్గడంతో భారతీయ చమురు మార్కెటింగ్ కంపెనీలు భారీగా లాభాలు పొందుతున్నాయి. కానీ చమురు వినియోగదారులకు మాత్రం ఆ మేరకు వెసులుబాటు ఇవ్వడం లేదు. ఇప్పటికే ఆహార ధరలు, ఇతర నిత్యావసరాల ధరలు పెరగడంతో ప్రజలు ఇబ్బందులుపడుతున్నారు. క్రూడాయిల్ ధరలు తగ్గిన మేరకు పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వంటి ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు పెట్రోల్‌పై లీటరుకు దాదాపు రూ.15, డీజిల్‌పై రూ.12చొప్పున లాభాలను ఆర్జిస్తున్నాయని ఇటీవల ఇక్రా నివేదికలో తెలిపింది. ముడి చమురు ధరలు తగ్గడమే ఇందుకు కారణమని పేర్కొంది. మార్చి 15, 2024లో పెట్రోల్, డీజిల్ లీటరుపై రెండు రూపాయలు తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. అప్పటి నుంచి క్రూడాయిల్ ధరలు క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. కానీ అందుకు అనుగుణంగా చమురు ధరలు మాత్రం తగ్గించడం లేదు. దేశంలో ఇప్పటికే పెట్రోల్ లీటరుకు రూ.100, డీజిల్ రూ.90 పైనే ఉంది. ఈ ధరలు ద్రవ్యోల్బణంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతున్నాయి. రవాణా నుంచి విమానయానం వరకు, పరిశ్రమల నుంచి సరుకుల వరకు రోజువారీ అవసరాలను ప్రభావితం చేస్తున్నాయి.



## ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు

**ముంబై, అక్టోబర్ 1:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు, రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొన్నాయి. రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్లలో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచగా, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు దన్నుగా నిలిచాయి. ఉదయం సెన్సెక్స్ 84,257.17 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైనప్పటికీ, కాసేపటికే లాభాల్లోకి వచ్చింది. ఇంట్రాడేలో 84,648.40 పాయింట్ల వద్ద గరిష్టానికి తాకిన సూచీ, రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొంది. చివరికి సెన్సెక్స్ 33.49 పాయింట్ల నష్టంతో 84,266.29 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 13,95 పాయింట్ల నష్టంతో 25,796.90 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.82గా ఉంది. టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఇన్ఫోసిస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా మోటార్స్, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 70.77 డాలర్ల వద్ద ట్రేడయింది.



## ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌లో ఎఐఎక్స్ కనెక్ట్ విలీనం పూర్తి

**న్యూఢిల్లీ, అక్టోబర్ 1:** టాటా గ్రూప్‌నకు చెందిన విమానయాన సంస్థలైన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్-ఎఐఎక్స్ కనెక్ట్ విలీన ప్రక్రియ పూర్తయ్యింది. పౌర విమానయాన నియంత్రణ సంస్థ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఈ విషయాన్ని మంగళవారం వెల్లడించింది. విలీనానికి కావాల్సిన నియంత్రణపరమైన ఆమోదాన్ని తెలిపింది. అక్టోబర్ 1 నుంచి ఎఐఎక్స్ కనెక్ట్ కింద నమోదైన విమానాలన్నీ ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ పేరుతో నడవనున్నాయి. విలీనం అనంతరం కార్యకలాపాలను పరిశీలిస్తామని డిజిసిఎ తెలిపింది. ప్రస్తుతం ఎయిరిండియా, విస్తారా విలీన ప్రక్రియ జరుగుతోందని డిజిసిఎ చీఫ్ విక్రమ్ దేవ్‌దత్ తెలిపారు. ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, విస్తారా, ఎఐఎక్స్ కనెక్ట్ ఈ నాలుగూ టాటా గ్రూపునకు చెందిన విమాన సంస్థలే. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌లో ఎఐఎక్స్ కనెక్ట్‌ను, ఎయిరిండియాలో విస్తారాను విలీనం చేయాలని టాటా గ్రూప్ నిర్ణయించింది. ప్రస్తుతం ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, ఎఐఎక్స్ కనెక్ట్‌లు రోజువారీగా సుమారు 400 విమాన సర్వీసులు నడుపుతున్నాయి. విలీన సంస్థలో సుమారు 6వేల మంది ఉద్యోగులు ఉంటారు. ఇక ఎయిరిండియాలో విస్తారా విలీన ప్రక్రియ నవంబర్ నాటికి పూర్తయ్యే అవకాశం ఉంది.



## అజాక్స్ ఇంజినీరింగ్ లిమిటెడ్ ఐపిఒ!

**ముంబై, అక్టోబర్ 1:** అజాక్స్ ఇంజినీరింగ్ లిమిటెడ్ కంపెనీ ఐపిఒకు రాబోతోంది. ఐపిఒని ఫ్లోట్ చేసేందుకు మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి వద్ద ఇప్పటికే కంపెనీ డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ దాఖలు చేసింది. బెంగళూరు కేంద్రంగా వ్యాపారాన్ని కొనసాగిస్తోన్న కంపెనీ తాజా ఐపిఒ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ కింద 2.28 కోట్ల షేర్లను విక్రయిస్తునట్లు తెలిసింది. అంటే ఐపిఒ నుంచి కంపెనీకి ఎలాంటి ఆదాయం అందుకోదు. కంపెనీ తన ఐపిఒను ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో ఏకకాలంలో లిస్టింగ్ చేయనుంది. ఈ ఒఎఫ్ఎస్‌లో కేద్రా కేపిటల్‌కు చెందిన 74,36,800 ఈక్విటీ షేర్లను విక్ర యించనుందని వెల్లడైంది. ఇదే క్రమం లో ఆఫర్ ఫర్ సేల్ కింద వాటాలు విక్రయిస్తున్న వారి జాబితాను పరిశీలిస్తే, 28,60,170 ఈక్విటీ షేర్లను కృష్ణస్వామి విజయ్, కళ్యాణి విజయ్ విక్రయించనున్నారు. జాకబ్ జిటెన్ జాన్ ద్వారా 22,88,136 ఈక్విటీ షేర్లు, జాకబ్ హాన్సెన్ ఫ్యామిలీ ట్రస్ట్ 60,06,357 ఈక్విటీ షేర్లు, సుసీ జాన్ ద్వారా 14,30,085 ఈక్విటీ షేర్లను విక్రయిస్తున్నాయి. అజాక్స్ ఇంజినీరింగ్ కంపెనీ 1992లో ప్రారంభించబడింది. కంపెనీ సెల్ఫ్ లోడింగ్ కాంక్రీట్ మిక్సర్లు, కాంక్రీటు ఉత్పత్తికిబ్యాచింగ్ ప్లాంట్లు, కాంక్రీటు రవాణా కోసం ట్రాన్సిట్ మిక్సర్‌లు, బూమ్‌పంపులు, కాంక్రీట్ పంపులు పరికరాల తయారీవిక్రయంలో ఉంది. కాంక్రీట్‌ను ఉంచడానికి ఆటోమెటెడ్-చోదక బూమ్ పంపులు, కాంక్రీటు వేయడానికి స్లిప్-ఫారమ్ పేపర్‌లు, కాంక్రీటును డిపాజిట్ చేయడానికి 3డి కాంక్రీట్ ప్రింటర్లు కూడా కంపెనీ పోర్ట్‌ఫోలియోలో ఉన్నాయి. ప్రముఖ కాంక్రీట్ పరికరాల తయారీ సంస్థకు కర్ణాటకలో నాలుగు అసెంబ్లింగ్, తయారీ సౌకర్యాలు కలిగి ఉన్నాయి.




## వీటికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వండి: గడ్కరీ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 1:** కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ నాగ్‌పూర్‌లో జరిగిన ఒక బహిరంగ కార్యక్రమలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విదర్భలో పెట్టుబడులు పెట్టవలసిన అవసరాన్ని గురించి వివరించారు. ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున ప్రాజెక్టులు లేకపోవడం వల్ల రూ.500 కోట్ల నుంచి రూ.1000 కోట్ల పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్న పెట్టుబడిదారులు లేకపోవడాన్ని పేర్కొన్నారు.జెఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియాలో 35శాతం వాటాను కలిగి ఉన్న సజ్జన్ జిందాల్ ఇటీవల తన నివాసాన్ని సందర్శించినట్లు గడ్కరీ పేర్కొన్నారు. నాగ్‌పూర్‌లో ఎలక్ట్రిక్ బస్సులు, ట్రక్కుల ఉత్పత్తికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని తాను చెప్పినట్లు వెల్లడించారు. వ్యాపారాలకు ప్రభుత్వ రాయితీల సమస్యను ప్రస్తావిస్తూ, పారిశ్రామికవేత్తలు కూడాకొంత ఓపికతో ఉండాలని గడ్కరీ చెప్పారు. లడ్కీ బహిన్ యోజన కోసం ప్రభుత్వం నిధులు కేటాయించాల్సి ఉన్నందున పెట్టుబడిదారులు తమ సబ్సిడీ చెల్లింపును అందుకోవడానికి కొంత సమయం ఎదురుచూడాల్సి ఉంటుందని అన్నారు. కాబట్టి విదర్భలోని వ్యాపారులు, తమ వ్యాపారాలను స్వతంత్రంగా చేసుకోవాలని, ప్రభుత్వాల మీదే పూర్తిగా ఆధారపడకూడదని సలహా ఇచ్చారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14